

# చైతన్యరథం



సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు


**Voice of the leader**

రాష్ట్రం రావణ కాష్టంలా తయారైంది, ఆడబిడ్డలకు రక్షణ లేదు, ప్రజల ఆస్తులకు రక్షణ లేదు. గంజాయి మాఫియా విచ్చలవిడిగా చెలరేగిపోవటం వల్లే రాష్ట్రానికి ఈ దుస్థితి. గంజాయిని అరికట్టమని మేం చెబితే...టీడీపీ కార్యాలయంపై దాడి చేశారు. అంటే నేను కూడా రౌడీలకు భయపడాలా?

\- నారా చంద్రబాబునాయుడు

FIRST TELUGU MULTIMEDIA E-PAPER

# మాలల పంతం.. వైసీపీ అంతం

## మేం టీడీపీ మెడలో 'మాల'లం

- ఐక్యంగా నిలబడతాం.. చంద్రబాబును గెలిపించుకుంటాం
- ప్రతి మాలపల్లెలో టీడీపీ జెండా ఎగరేద్దాం
- ప్రతినబూనిన మాల నేతలు
- ఆత్మీయ సమావేశానికి వేలాదిగా తరలి వచ్చిన మాలలు



రాష్ట్రంలో నాలుగేళ్లుగా నరకం చూపిస్తున్న జగన్‌మోహన్‌రెడ్డిని గద్దె దించటమే తమ ఏకైక లక్ష్యమని మాలలు ముక్త కంఠంతో నినదించారు. వైసీపీ అంతమే తమ ధ్యేయమని ప్రతినబూనారు. వైసీపీ అరాచక పాలనలో జరుగుతున్న దాడులు, దౌర్జన్యాలు, జాతికి జరుగుతున్న అన్యాయాలపై చర్చించి భవిష్యత్ కార్యాచరణపై నిర్ణయం తీసుకునేందుకు మాలలు నిర్వహించుకున్న ఆత్మీయ సమావేశానికి మంగళగిరిలోని తెలుగుదేశం పార్టీ జాతీయ కార్యాలయం వేదికగా నిలిచింది. మంగళవారం జరిగిన ఈ సమావేశానికి రాష్ట్రం నలుమూలల నుండి వేలాదిగా మాలలు తరలి వచ్చారు. మాజీ మంత్రి నక్కా ఆనంద్‌బాబు నేతృత్వంలో జరిగిన ఈ సమావేశంలో పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు అచ్చెన్నాయుడు, ఇతర నేతలు మాట్లాడుతూ దళితులు మనుగడ సాగించాలంటే చంద్రబాబునాయుడిని తిరిగి ముఖ్యమంత్రిని చేసుకోవటమే ఏకైక మార్గమన్నారు. మాలల ద్రోహి జగన్‌రెడ్డిని ఓడించి ఇంటికి పంపించాలన్నారు.

- వివరాలు లోపలి పేజీల్లో..




## 'నాలుగేళ్ల నరకం' ప్రచారం ఉధృతం

జగన్ సర్కార్ వైఫల్యాలను ప్రస్తావిస్తూ పోస్టర్ల కలకలం

రాష్ట్రంలో ఓట్ల అవకతవకలపై

## నేడు ఎన్నికల సంఘానికి టీడీపీ ఫిర్యాదు

- వివరాలు 7వ పేజీలో..

# అధికారంలోకి వచ్చిన వెంటనే జీఓ 217ను రద్దుచేస్తాం!



- పులికాట్ ముఖద్వారం వద్ద పూడికతీసి ఇబ్బందులను తొలగిస్తాం
- ఫిష్ ఆంధ్రా పేరుతో ఫినిష్ ఆంధ్రాగా మార్చిన జగన్మోహన్ రెడ్డి
- మత్స్యకారులతో ముఖాముఖిలో యువనేత నారా లోకేష్

- వివరాలు 4వ పేజీలో..

| యువగళం పాదయాత్ర | ఇప్పటి వరకు నడిచిన దూరం: 1821.6 కి.మీ. | 27-6-2023 నడిచిన దూరం: 15.6 కి.మీ. |
|---|---|---|

చైతన్యరథం

# గూడూరు నియోజకవర్గంలో దుమ్మురేపిన యువగళం

వాకాడులో యువనేతకు అపూర్వస్వాగతం పలికిన ప్రజలు ◆ అడుగడుగునా సమస్యల వెల్లువ... అండగా ఉంటానన్న లోకేష్





గూడూరు: యువనేత నారా లోకేష్ యువగళం పాదయాత్ర గూడూరు అసెంబ్లీ నియోజకవర్గంలో దుమ్మురేపింది. వాకాడులో పెద్దఎత్తున జనం రోడ్లపైకి వచ్చి యువనేతకు ఘనస్వాగతం పలికారు. అడుగడునా భారీగజమాలలతో యువనేతను సత్కరించి, బాణాసంచా మోతలతో హెూరెత్తించారు. 139వరోజు యువగళం పాదయాత్ర తాడిమేడు క్యాంప్‌సైట్ నుంచి ప్రారంభమైంది. తొలుత మత్స్యకారులతో సమావేశమైన లోకేష్ వారి సాధకబాధకాలు విన్నారు. అనంతరం ప్రారంభమైన పాదయాత్రకు జనం పెద్దఎత్తున తరలివచ్చి యువగళానికి సంఘీభావం తెలిపారు. అడుగడుగునా ప్రజలు తాము ఎదుర్కొంటున్న సమస్యలను యువనేతకు వివరించారు. నిత్యావసర వస్తువుల ధరలు ఆకాశానంటుతున్నాయని, దీనికితోడు పెంచిన పన్నుల భారంతో బతుకుబండి లాగడం భారంగా మారిందని మహిళలు ఆవేదన వ్యక్తం చేశారు.



మరో ఏడాదిలో రాబోయే చంద్రన్న ప్రభు త్వం అందరి సమస్యలకు పరిష్కారం చూపుతుందని భరోసా ఇస్తూ యువనేత ముందుకు సాగారు. తాడిమేడు క్యాంప్ సైట్ నుంచి ప్రారంభ మైన పాదయాత్ర కొత్తగుంట, చిట్ట మూరు, వాకాడు, రంగన్నగుంట, తిన్నెలపూడి మీదుగా కోట క్రాస్ వద్ద విడిది కేంద్రానికి చేరుకుంది. 139వ రోజు యువనేత లోకేష్ 15.6 కి.మీ. పాదయాత్ర చేశారు. ఇప్పటి వరకు యువగళం పాదయాత్ర 1821.6 కి.మీ. పూర్త యింది. ఇదిలావుండగా బుధవారం సాయంత్రం కోట గాంధీ విగ్రహం వద్దజరిగే బహిరంగసభలో యువనేత లోకేష్ ప్రసంగిస్తారు.

## యువనేత ఎదుట వ్యక్తమైన సమస్యలు

### ప్రభుత్వం నుంచి సాయం లేదు

నేను దివ్యాంగుడ్ని. రెండు చేతులూ లేవు. టీచర్ ట్రైనింగ్ కోర్సు పూర్తిచేశాను, డీఎస్సీ లేకపోవడంతో ఉద్యోగాలు రావడం లేదు. సహాయం కోసం కార్యాలయాల చుట్టూ ప్రదక్షిణలు చేశాను, పట్టించుకునే వారు లేరు. నా తల్లిదండ్రులు వయస్సు మీదపడి పనులు చేయలేకపోతున్నారు. కుటుంబ బాధ్యత నేనేచూసుకోవాల్సి ఉంది. మాలాంటి వారిని ప్రభుత్వం ఆదుకోకపోతే ఎలా?

-నాగమురళి, ఈశ్వరవాక గ్రామం

### ట్రైసైకిల్ అడిగితే ఇవ్వలేదు

నేను దివ్యాంగురాలిని, మా అన్న నందం చినరాజయ్య చనిపోతే అతని ఇద్దరి కూతుళ్లను నా పెన్షన్ మీద చదివించుకుంటున్నాను. ఒక పాప 10వ తరగతి పాస్ అయ్యింది. నిరదవాడ రెసిడెన్షియల్ స్కూల్‌లో సీటు కోసం వెళ్తే, ప్రిన్సి పాల్ కనీసం కలవకుండా వెనక్కి పంపేశారు. మూడు చక్రాల స్కూటీ కోసం దరఖాస్తు చేసు కుంటే ఇవ్వలేదు. రెండుకాళ్లులేని నాలాంటి వారిని ప్రభుత్వం పట్టించుకోకపోతే ఎవరు పట్టించుకుంటారు?

-రమణమ్మ, యల్లశిరి గ్రామం.

### నాలుగేళ్లుగా టీఏ బిల్లులు పెండింగ్

అంగన్వాడీ కార్యకర్తలను వైసీపీ ప్రభుత్వం ఇబ్బందులు పెడుతోంది. నాలుగేళ్లుగా టి.ఏ బిల్లులు పెండింగ్‌లో పెట్టింది. నెలకు రూ.1,500 చొప్పున రావాలి. అడిగితే పట్టించుకోవడం లేదు. గ్యాస్ బిల్లులు సకాలంలో ఇవ్వడం లేదు. మా సొంత డబ్బులతో గ్యాస్ తెచ్చి వంట చేస్తున్నాం. యాప్ లు, ఆన్లైన్ వంటి పనులు పెంచి వేదిస్తున్నారు. 30ఏళ్లుగా పని చేస్తున్నా మాకు ప్రమోషన్లు లేవు. రెగ్యులర్ చేయడంలేదు. మా సమస్యలపై మీటింగుల్లో గట్టిగామాట్లాడితే అధికారులు మాపై తప్పుడు కేసులు పెడుతున్నారు. అంగన్వాడీ సెంటర్లు మారమ్మతులకు గురైన అధికారులు పట్టించుకోవడం లేదు.

-అంగన్ వాడీ కార్యకర్తలు, వాకాడు



## అధికారంలోకి వచ్చిన వెంటనే

# జిఓ 217ను రద్దుచేస్తాం!





గూడూరు: మత్స్యకారుల పొట్ట కొడుతూ జగన్ తెచ్చిన జీఓ.217 ను టిడిపి అధికారంలోకి వచ్చిన వంద రోజుల్లోనే రద్దు చేస్తామని యువనేత నారా లోకేష్ ప్రకటించారు.గూడురు నియోదజకవర్గం తాడి మేడు క్రాస్‌క్యాంప్ సైట్‌వద్ద మత్స్యకారులతో యువ నేత లోకేష్ ముఖాముఖి సమావేశమయ్యారు. ఈ సం దర్భంగా లోకేష్ మాట్లాడుతూ జగన్‌పాలనలో మ్యాట ర్ వీక్... పబ్లిసిటీ పీక్. ఫిష్ ఆంధ్రా అని హడావిడి చేసి ఫినిష్ ఆంధ్రా చేసాడు. పులికాట్ సరస్సు సమస్య పై నాకుపూర్తి అవగాహన ఉంది.తమిళనాడు జాలర్లు దాడులు చేస్తుంటే జగన్ ప్రభుత్వం పట్టించుకోలేదు. సూళ్లూరుపేట ఎమ్మెల్యే మత్స్యకారులను కుక్కలతో పోల్చి తిడితే జగన్ కనీసం ఎమ్మెల్యేని పిలిచి మంద లించే పరిస్థితి లేదు. టిడిపి అధికారంలోకి వచ్చిన మొదటి ఏడాది లోనే పులికాట్ సరస్సు ముఖద్వారం వద్ద పూడిక తీస్తాం. ఛానల్ కాలువల్లో పూడిక తీసి బోట్ల రాకపోకలకు ఇబ్బంది లేకుండా చేస్తాం.

### డ్రైయింగ్ ప్లాట్ ఫామ్‌లు ఏర్పాటు చేస్తాం

మత్స్యకారుల సౌకర్యార్థం టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే డ్రైయింగ్ ప్లాట్ ఫామ్ లు ఏర్పాటు చేస్తాం. టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే తమిళ నాడు సిఎం తో చర్చలు జరిపి జాలర్ల సమస్యని శాశ్వ తంగా పరిష్కరిస్తాం. ఇతర రాష్ట్రాలవారు ఇటు వేటకి రాకుండా నియంత్రిస్తాం. తమిళనాడు స్టీమర్లు ఇక్క డికి రాకుండా చర్యలు తీసుకుంటాం. 16 వేల కోట్ల లోటు బడ్జెట్‌తో ఏపి ప్రయాణం మొదలు అయ్యింది. అయినా ఏవర్గానికి లోటు లేకుండా అందరికీ న్యాయంచేశారు చంద్రబాబు. టిడిపి హయాంలో ఏపి ని మత్స్యకారప్రదేశ్ గా మార్చాం. ఆక్వా ఎగుమతుల్లో చంద్రబాబు ఏపీని నంబర్1గా చేశారు. జగన్ పాలన లో ఫిష్ ఆంధ్రా అని తీసుకొచ్చి ఫినిష్ ఆంధ్రా చేశాడు. చేపల వ్యాపారం ఎలా చెయ్యాలో మీకు మేము నేర్పించాల్సిన అవసరం లేదు. అది మీకు తెలిసిన విద్య. ప్రభుత్వం మత్స్యకారులకు సహాయం అందించాలి. అది మానేసి ఫిష్ ఆంధ్రా అంటూ హడావిడి చేసాడు. ఇప్పుడు ఏకంగా పులివెందుల లో కూడా ఫిష్ ఆంధ్రా ఫినిష్ అయ్యింది.

### మత్స్యకారుల సంక్షేమానికి 800 కోట్లు ఖర్చుచేశాం!

టిడిపి అధికారంలో ఉన్నప్పుడు అనేక విధాలుగా మత్స్యకారులను ఆదుకున్నాం. ఐదేళ్లలో రూ.800 కోట్లు మత్స్యకారుల సంక్షేమం కోసం ఖర్చు చేసాం. 50 ఏళ్లకే మత్స్యకారులకు పెన్షన్లు ఇచ్చాం. మత్స్య కార పిల్లలు చదువు కోసం ప్రత్యేక రెసిడెన్షియల్ స్కూల్స్ ఏర్పాటుచేశాం. టిడిపి అధికారంలో ఉన్నప్పు డు సబ్సిడీ లో బోట్లు, వలలు, డీజిల్, టీవీఎస్ బల్లు అందజేసాం. టిడిపి అధికారంలో ఉన్నప్పుడు వేట విరామ సమయంలో భృతిఇచ్చి అదుకున్నాం. పాలిచ్చే ఆవుని వద్దనుకొని తన్నే దున్నపోతును తెచ్చుకున్నారు.

### సంక్షేమ కార్యక్రమాలన్నీ రద్దుచేసిన జగన్

టిడిపి హయాంలో మత్స్యకారులకు ఇచ్చిన అన్ని సంక్షేమ కార్యక్రమాలను జగన్. రద్దు చేశాడు. జీఓ. 30 తీసుకొచ్చి మత్స్యకారులకి వచ్చే అన్ని సంక్షేమ కార్యక్రమాలను రద్దు చేశాడు. జగన్ పాలనలో జీఓ. 217తీసుకొచ్చి మత్స్యకారుల పొట్టకొట్టారు. చెరువు లు, రిజర్వాయర్లు అన్ని వైసిపి నాయకులు లాక్కు న్నారు. ఎన్నో ఏళ్లుగా మత్స్యకారుల జీవనోపాధి గా ఉన్న చెరువులు లాక్కొనివారికి జగన్‌తీరని అన్యాయం చేశాడు. సబ్సిడీ రుణాలు, వలలు, బోట్లు జగన్ ప్రభు త్వం ఇవ్వడం లేదు. ఇతర సంక్షేమ కార్యక్రమాలకు ఖర్చు బెట్టే లెక్కలు కూడా మత్స్య కారుల ఖాతాలో రాస్తున్నారు. టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే కార్పొరేషన్ ద్వారా దామాషా ప్రకా రం నిధులు కేటాయించి మత్స్యకారులను ఆదుకుంటాం.

### బిసిలకు ప్రత్యేక రక్షణ చట్టం తెస్తాం

టిడిపి హయాంలో ఆక్వా రీసెర్చ్ యూనివర్సిటీ ఏర్పాటు చేశాం. టిడిపి హయాంలో మత్స్య సంపద పెంచడానికి ప్రతి ఏడాది చేప పిల్లలు పెద్ద ఎత్తున చెరువుల్లో, రిజర్వాయర్లలో వదిలిపెట్టాం. మత్స్యకా రుల కోసం తీరప్రాంతంలో తుఫాను షెల్టర్లు ఏర్పాటు చేస్తాం. టిడిపి హయాంలోనే చంద్రన్న భీమా పథకం తీసుకొచ్చాం. జగన్ వైఎస్సార్ భీమా అనిపేరు మార్చి అయనకి చెడ్డ పేరు తెచ్చాడు. టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే చంద్రన్న భీమా మరింత పటిష్ఠంగా అమలు చేస్తాం. బీసీల రక్షణ కోసం ప్రత్యేక చట్టం తీసుకొస్తాం. ఆదరణ పథకం ద్వారా మత్స్యకారులకు అవసరం అయిన అన్ని పనిముట్లు అందజేస్తాం.

### ఇన్ ఛార్జి పాశిం సునీల్ కుమార్ మాట్లాడుతూ...

మత్స్యకారులు జగన్ పాలనలో అనేక ఇబ్బందులు పడుతున్నారు. టిడిపి అధికారంలోకి ఉన్నప్పుడు అనేక రకాలుగా ఆదుకున్నాం. తుఫాను షెల్టర్లు కట్టాం. పెన్షన్లు ఇచ్చాం.

### యువనేత ఎదుట మత్స్యకారుల సమస్యలు

జీఓ. 217 తీసుకొచ్చి మా పొట్ట కొట్టారు. ఎన్నో ఏళ్లుగా మాకు జీవనోపాధి గా ఉన్న మా చెరువులు లాక్కున్నారు. పులికాట్ సరస్సు ముఖద్వారం వద్ద పూడిక తియ్యక పోవడం వలన చేపలు పట్టుకోవడా నికి వీలు లేక ఇబ్బంది పడుతున్నాం. తమిళనాడు జాలర్లు మాపై దాడులు చేస్తున్నా వైసిపి ప్రభుత్వం రక్షణ కల్పించడం లేదు. పులికాట్ సరస్సు నుండి గ్రామాలకు చేరుకునే కాలువల్లో పూడిక తియ్యక ఇబ్బంది పడుతున్నాం.

టిడిపి ప్రభుత్వం హయాంలో బోట్లు, వలలు ఇచ్చే వారు ఇప్పుడు జగన్ ప్రభుత్వం ఎటువంటి సహాయం అందించడం లేదు. డ్రైయింగ్ ప్లాట్ ఫామ్ లు లేక ఇబ్బంది పడుతున్నాం. జగన్ పాలనలో తుఫాను షెల్టర్లు ఏర్పాటు చెయ్యక ఇబ్బంది పడుతున్నాం. టిడిపి హయాంలో మత్స్యకారులు చనిపోతే 5లక్షల ఆర్థిక సాయం అందేది. జగన్ పాలనలో మత్స్య కారులు చనిపోతే భీమా అందడం లేదు. ఈ ప్రభు త్వం వచ్చాక పరిహారం అందించడం లేదు.











# పంచాయితీ నిధులను దొంగిలించిన ఏకైక ప్రభుత్వం జగన్‌రెడ్డిదే





గూడూరు నియోజకవర్గం చిట్టమూరు గ్రామస్తులు యువనేత లోకేష్‌ను కలిసి వినతిపత్రం సమర్పించారు. మా గ్రామంలో కొన్నేళ్లుగా డ్రైనేజీ సమస్యతో అనారోగ్యపాలవుతున్నాం. గ్రామం మధ్యలో సమారు 8 ఎకరాల్లో కొలను ఉంది.కొలనులో 15 ఏళ్ల నుండి గుర్రపు డెక్కలతో నిండి ఉంది.దీంతో దోమల ఎక్కువగా ఉండటంతో డెంగ్యూ జ్వరాలబారిన పడు తున్నారు. మీ ప్రభుత్వం వచ్చాక మా సమస్యలు పరిష్కరించాలి. యువతకు అవసరమైన క్రీడా ప్రాంగణం లేదు. గ్రామంలో సీసీ రోడ్లు లేవు.. తాగు నీటికి ఇబ్బంది పడుతున్నాం.

**నారా లోకేష్ మాట్లాడుతూ...**

రాష్ట్రంలో వైసిపి ప్రభుత్వం వచ్చాక గ్రామసీమలు పూర్తిగా నిర్వీర్యమయ్యాయి. దేశచరిత్రలో గ్రామ పంచాయితీ నిధులను దొంగిలించిన ఏకైక ప్రభుత్వం జగన్మోహన్ రెడ్డిదే. గతప్రభుత్వ హయాంలో గ్రామీణ ప్రాంతాల్లో 25వేలకి.మీ. సిసి రోడ్లు నిర్మించాం.టీడీపీ ప్రభుత్వం రాగానే చిట్టమూరులో మౌలిక సదుపాయాలు కల్పిస్తాం. ఇంటింటికీ తాగునీటి కుళాయిలు ఏర్పాటు చేసి 24/7 సురక్షిత నీరు అందిస్తాం.

## చిట్టమూరు ఆక్వా రైతులు

తిరుపతి జిల్లా, గూడూరు నియోకవర్గం, చిట్టమూరు అక్వా రైతులు నారా లోకేష్‌ను కలిసి సమస్యలు విన్నవించారు.చిట్టమూరు గ్రామంలో ఆక్వా రైతులు అధికంగా ఉన్నారు. ఈ ప్రభుత్వం వచ్చాక 9 సార్లు విద్యుత్ బిల్లుల పెరిగాయి. టీడీపీ హయాంలో యూనిట్ విద్యుత్ రూ.1.50లకు ఇచ్చారు. చిట్టమూరులో రొయ్యల వాగు ఉంది. రొయ్యల వాగులో చెక్ డ్యామ్ నిర్మిస్తే భూగర్భ జలాలు పెరిగి రైతులకు ఉపయోగడుతుంది.

**నారా లోకేష్ మాట్లాడుతూ...**

జె-ట్యాక్స్ కోసం ఆక్వాసాగును సర్వనాశనం చేసిన వ్యక్తి జగన్మోహన్ రెడ్డి.కేటగిరిల వారీగా విభజించి ఆక్వారైతులకు ఇచ్చే సబ్సిడీలను తొలగించి తీరనిద్రోహం చేశారు. టీడీపీ హయాంలో అక్వా రైతులకు యూనిట్ విద్యుత్ ను రూ.2 లకు ఇచ్చాం..కానీ జగన్ రూ.1.50లకే ఇస్తానని మోసం చేశాడు. ఇప్పుడు మాత్ర యూనిట్ రూ.4లు వసూలు చేస్తున్నాడు. మేం అధికారంలోకి వచ్చాక మళ్లీ రూ.1.50లకే విద్యుత్ ఇస్తాం.టీడీపీ హయాంలో అక్వా ఉత్పత్తులు రూ.30వేలకోట్ల నుండి రూ.70వేల కోట్లకు పెరిగింది. సీడ్ యాక్ట్, ఫీడ్‌యాక్ట్,సెస్సు పేరుతో అక్వా రైతులను జగన్ దోచుకుంటున్నారు. వైసీపీ వచ్చాక రాష్ట్రంలో ఆక్వారంగానికి కూడా రైతులు హాలిడే ప్రకటించారు. టీడీపీ వచ్చాక చిట్టమూరులోని రొయ్యల వాగులో చెక్ డ్యాములు నిర్మిస్తాం.

## వాకాడ బీసీ కాలనీ వాసులు

గూడూరు అసెంబ్లీ నియోజకవర్గం వాకాడు బిసి కాలనీ ప్రజలు యువనేత లోకేష్‌ను కలిసి వినతిపత్రం సమర్పించారు.కాలనీలో 120కుటుంబాల వరకు నివాసం ఉంటున్నాయి. ఓ వైపు స్వర్ణముఖి, మరోవైపు వాకాడ చెరువు ఉండటంతో లోతట్టు ప్రాంతమైనందున నీరు వచ్చి నిలుస్తోంది.నీటినిల్వ ఎక్కువ రోజులు ఉండటంతో కాలనీ వాసులు అనారోగ్యం పాలవుతున్నారు. గత ప్రభుత్వంలో కాలనీలోని కొన్ని వీధుల్లో సీసీ రోడ్లు వేశారు.ప్రస్తుత ప్రభుత్వంలో ఎన్నిసార్లు అధికారులకు, ఎమ్మెల్యేకు మొరపెట్టుకున్నా నిధులు లేవని చెప్తున్నారు.మీ ప్రభుత్వం రాగానే డ్రేనేజీ, సీసీ రోడ్లు ఏర్పాటు చేయాలి.

**నారా లోకేష్ మాట్లాడుతూ...**

వైసీపీ వచ్చాక ఎస్సీ కాలనీలు, బీసీ కాలనీలను నిర్వీర్యం చేసింది. వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రూ.75,760 కోట్ల రూపాయలు దారిమళ్లించిన బిసి ద్రోహి జగన్ రెడ్డి.కుర్చీల్లేని బిసి కార్పొరేషన్ల ఏర్పాటుతో బిసిలను దగా చేశారు. టిడిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే బిసి కాలనీల్లో పూర్తి మౌలిక సదుపాయాలు కల్పిస్తాం.లోతట్టు ప్రాంతాల్లో డ్రైనేజీలు నిర్మించి వర్షపునీరు నిలచిపోకుండా చర్యలు తీసుకుంటాం.

## వాకాడ మండల ప్రజలు

గూడూరు నియోజకవర్గంవాకాడ టెంపుల్ జంక్షన్‌లో మండల ప్రజలు యువనేత లోకేష్‌ను కలిసి వినతిపత్రం సమర్పించారు. మండలంలోని అన్ని పంచాయతీలలో వీధి దీపాలు లేవు.వీధి దీపాలు లేక పాదచారాలు ఇబ్బంది పడుతున్నారు.ఇళ్ల స్థలాలకు ఎన్నిసార్లు అర్జీలు ఇచ్చినా స్పందించడం లేదు.గత ప్రభుత్వంలో ఎన్టీఆర్ గృహాలు నిర్మించుకున్న వారికి బిల్లులు ఇవ్వడం లేదు.మీరు అధికారంలోకి పంచాయతీల్లో వీధి దీపాలతో పాటు, ఎన్టీఆర్ గృహాలు నిర్మించుకున్న వారికి బిల్లులు మంజూరు చేయాలి.

**నారా లోకేష్ మాట్లాడుతూ...**

వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక స్థానిక సంస్థలను పూర్తిగా నిర్వీర్యం చేసింది.ఆర్థిక సంఘం నిధులను ఈ ప్రభుత్వం పంచాయతీ ఖాతాల్లో నుండి లాగేసుకుంది.టీడీపీ హయాంలో 25వేల కి.మీ సిసి రోడ్లు,30లక్షల ఎల్ఈడీ దీపాలు వేశాం. కులం, మతం చూడకుండా సంక్షేమ కార్యక్రమాలు అందిస్తామన్న జగన్ రెడ్డి..తన పార్టీ వారికి మాత్రమే ఇళ్ల స్థలాలు ఇచ్చుకుంటున్నారు.ఇళ్ల స్థలాలపేరుతో రూ.7 వేల కోట్ల అవినీతికి పాల్పడ్డారు.టీడీపీ ప్రభుత్వం వచ్చాక అర్హులైన వారందరికీ ఇళ్ల పట్టాలు అందిస్తాం. టీడీపీ హయాంలో ఇళ్లు నిర్మించుకున్న వారికి బిల్లులు ఆపేయడం దుర్మార్గం. మేం అధికారంలోకి వచ్చాక పెండింగ్ బిల్లులన్నీ క్లియర్ చేస్తాం.

## స్వర్ణముఖి తీర గ్రామాల ప్రజలు

గూడూరు నియోజకవర్గం స్వర్ణముఖి నది తీర గ్రామాలైన బాలిరెడ్డిపాలెం, గంగనపాలెం, జమీన్ కొత్తపాలెం, తూపిలిపాలెం ప్రజలు యువనేత లోకేష్‌ను కలిసి సమస్యలపై వినతిపత్రం సమర్పించారు. బాలిరెడ్డిపాలెం పంచాయతీ,జమీన్ కొత్తపాలెం పంచాయతీల మధ్యనున్న స్వర్ణముఖి నది గుండా ప్రజల రాకపోకలకు ఎన్టీఆర్ హయాంలో కాజ్‌వేనిర్మించారు. వరదల కారణంగా కాజ్ వే దెబ్బతినడంతో రాకపోకలకు అంతరాయం ఏర్పడుతోంది. వరదల సమయంలో 15గ్రామాల ప్రజలు జలదిగ్బందంలో ఉంటున్నారు. బాలిరెడ్డిపాలెం నుండి గంగనపాలెం మధ్యలో స్వర్ణముఖి నది నుండి ఒక బ్రిడ్జి నిర్మించాలి.

**నారా లోకేష్ మాట్లాడుతూ...**

జగన్ ప్రభుత్వానికి నదీతీర ప్రాంతాల్లో ఇసుకపై ఉన్న శ్రద్ధ ప్రజలపై లేదు.వైసిపి ప్రభుత్వం ప్రాజెక్టుల నిర్మాణం, నిర్వహణను పూర్తిగా గాలికొదిలేసింది. జగన్ సర్కారునిర్లక్ష్యం కారణంగా అన్నమయ్య డ్యామ్ కొట్టుకుపోయి 61మంది అమాయకులు బలయ్యారు. పులిచింతల, గుళ్లకమ్మ గేట్లు కూడా కొట్టుకుపోయినా ఈ ప్రభుత్వానికి చీమకుట్టినట్లయినా లేదు.టీడీపీ అధికారంలోకి వచ్చాక బాలిరెడ్డిపాలెం పంచాయతీ, జమీన్ కొత్తపాలెం పంచాయతీల మధ్య కాజ్ వే నిర్మిస్తాం. బాలిరెడ్డిపాలెం నుండి గంగనపాలెం మధ్య స్వర్ణముఖి నదిపై బ్రిడ్జి నిర్మాణాన్ని పరిశీలిస్తాం.

## తిన్నెలపూడి గ్రామస్తులు

గూడూరు నియోజకవర్గంతిన్నెలపూడి గ్రామస్తులు యువనేత లోకేష్‌ను కలిసి వినతిపత్రం సమర్పించారు. గ్రామంలో ముఖ్యంగా తాగునీటి సమస్య ఉంది, డ్రైనేజీ వ్యవస్థ సరిగా లేదు.రోడ్లన్నీ గోతులమయమయ్యాయి, నాలుగేళ్లుగా గ్రామాన్ని ఎవరూ పట్టించకోవడం లేదు. మీరు అధికారంలోకి వచ్చాక మా సమస్యలు పరిష్కరించాలి.నిత్యావసర వస్తువుల ధరలన్నీ పెరిగి బతుకుబండి లాగడం భారంగా మారింది. విద్యా దీవెన, వసతి దీవెన డబ్బులు అందకపోవడంతో తల్లిదండ్రులు అప్పులు పాలవుతున్నారు.అమ్మఒడి కూడా అందరికీ రావడం లేదు, ఉద్యోగాలు లేక యువత ఇబ్బంది పడుతున్నారు.

**నారా లోకేష్ మాట్లాడుతూ...**

లీటర్ రూ.వెయ్యిరూపాయల విలువైన నీళ్లు తాగే ముఖ్యమంత్రికి పేదలతాగునీటి కష్టాలుపట్టడం లేదు. గ్రామీణ ప్రాంతాల్లో ప్రజల దాహార్తిని తీర్చడానికి కేంద్రం ప్రవేశపెట్టిన జల్ జీవన్ మిషన్ అమలులో రాష్ట్రం 18వ స్థానంలో ఉంది.నిత్యావసర వస్తువుల ధరలు, విద్యుత్ ఛార్జీలు, పెట్రోలు ధరలు, ఇంటిపన్నులు విపరీతంగా పెంచి సామాన్యుడి బతుకులు నరకంగా మార్చారు.టిడిపి అధికారంలోకి రాగానే పన్నులు ప్రక్షాళన చేసి నిత్యావసర సరుకుల ధరలు తగ్గిస్తాం.విద్యా దీవెన, వసతి దీవెన రద్దు చేసి, నేరుగా కాలేజీ యాజమాన్యాలకే ఫీజులు చెల్లిస్తాం.తల్లికివందనం పథకం ద్వారా రూ.15 వేలు చొప్పున అందిస్తాం.రాష్ట్రవ్యాప్తంగా పరిశ్రమలను రప్పించి యువతకు 20లక్షల ఉద్యోగాలిస్తాం.







# మార్పు కోసం యువగళం






















చైతన్యరథం

# 'నాలుగేళ్ల నరకం' ప్రచారం ఉధృతం

## జగన్ సర్కార్ వైఫల్యాలను ప్రస్తావిస్తూ పోస్టర్ల కలకలం




వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ప్రభుత్వ వైఫల్యాలను ఎత్తిచూపుతూ తెలుగుదేశం పార్టీ చేపట్టిన 'నాలుగేళ్ల నరకం' ప్రచార కార్యక్రమం కొనసాగుతోంది. రెండవ రోజు రాష్ట్ర వ్యాప్తంగా పోస్టర్లు వెలిశాయి. ఇందులో భాగంగా రాష్ట్రంలో శాంతి భద్రతలు క్షీణించాయని పేర్కొంటూ గణాంకాలతో సహా ముద్రించిన పోస్టర్లు ప్రజలను ఆకట్టుకుంటున్నాయి. ప్రధానంగా గుంటూరు,విజయవాడలోని ప్రభుత్వ ఆసుపత్రులు, ఒంగోలు రైల్వేస్టేషన్ వంటి కీలక ప్రాంతాలలో పోస్టర్లు అంటించారు. రాష్ట్రంలో పెరుగుతున్న నేరాలు, వెనుకబడిన వర్గాలు, మహిళలపై దాడులు, ఎయిడెడ్ పాఠశాలల మూసివేత, పీజీ విద్యార్థుల స్కాలర్‌షిప్‌ల తొలగింపు, రైతు ఆత్మహత్యలు, ఆగిపోయిన ఆరోగ్యశ్రీ సేవలు, ఎంఎన్‌సీ కంపెనీల తరలింపు, నిరుద్యోగం వంటి కొన్ని ప్రధాన అంశాలను పోస్టర్‌లపై హైలైట్ చేశారు.

రాష్ట్రంలో మహిళలకు రక్షణ లేకుండా పోయింది. లైంగిక వేధింపులు, యాసిడ్ దాడులు పెరిగిపోయాయి. మహిళలపై దాడుల సంఖ్య 2020లో 7,039 ఉండగా 2021లో 10,373 నుండి 2022 నాటికి 11,895కి పెరిగింది. మహిళలకు మరింత రక్షణ కల్పించాల్సిన 'దిశ' చట్టం, ఇప్పటికీ అమలు కాలేదు. 2023 ఎస్సెస్సీ పరీక్షల్లో ఉత్తీర్ణత శాతం 77 శాతంగా నమోదైంది. దీంతో విద్యార్థుల భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారింది. అంతకుముందు టీడీపీ హయాంలో ఉత్తీర్ణతశాతం ఎప్పుడూ 90శాతం కిందకు పడిపోయిన దాఖలాలు లేవు. పీజీ విద్యార్థులకు రాష్ట్ర ప్రభుత్వం స్కాలర్షిప్‌లను రద్దు చేసింది. దీంతో పీజీ విద్యార్థులు ప్రైవేట్ కాలేజీల్లో చదువుతూ ఆర్థికంగా ఇబ్బంది పడుతున్నారు. అంతేకాదు ప్రభుత్వ కాలేజీల్లో సీట్లు కూడా పెంచకపోవడంతో మరింత ఇబ్బందులకు విద్యార్థులు గురవుతున్నారు.

**రైతు ఆత్మహత్యలు:** రైతు ఆత్మహత్యల్లో రాష్ట్రం దేశంలోనే మూడో స్థానంలో ఉంది. గడిచిన నాలుగేళ్లలో 3వేల మంది రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారు. పక్క రాష్ట్రంలో స్మార్ట్ మీటర్ ఖరీదు 15,000 రూపాయలు కాగా, రాష్ట్రంలో అది 36,000 రూపాయలుగా ఉంది.

ఆరోగ్యం, మౌలిక సదుపాయాలపై తక్కువ పెట్టుబడి, పెరిగిన నిరుద్యోగం ఆరోగ్యశ్రీ లబ్ధిదారులకు రాష్ట్ర ప్రభుత్వం బకాయిలు చెల్లించాల్సి ఉంది. రాష్ట్రంలో పదకొండు వైద్య కళాశాలలు నిర్మాణ దశలోనే ఉన్నాయి. ఈ కాలేజీలకు సూపరింటెండెంట్లు కూడా లేరు. ప్రభుత్వ వేధింపుల వల్ల 53 పరిశ్రమలు రాష్ట్రం విడిచి వెళ్లిపోయాయి. కనీసం 0.5% విదేశీ పెట్టుబడులు రాష్ట్రానికి రాలేదు. చిత్తూరు డెయిరీ ఆస్తులను 99 ఏళ్లకుగాను అమూల్ సంస్థకు అప్పగించారు.గడిచిన నాలుగేళ్లలో ఉద్యోగాల క్యాలెండర్ ఎక్కడ వేసిన గొంగిలి అక్కడే అన్నట్లుగా ఉంది. ఒక్క డీఎస్సీ పరీక్ష కూడా జరగలేదు. డిగ్రీ పూర్తి చేసిన తర్వాత యువతలో నిరుద్యోగిత రేటు 35.1 శాతంగా ఉంది.

రాష్ట్ర ప్రభుత్వం అభివృద్ధిని గాలికొదిలేసిందని చెబుతూ పోస్టర్ల ద్వారా సామజిక మాధ్యమాల్లో చర్చను తీసుకొచ్చారు. రానున్న రోజుల్లో నాలుగేళ్ల నరకం అనే ఈ ప్రచారాన్ని మరింత ఉధృతం చేయనున్నారు. ఇందులో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా ర్యాలీలు నిర్వహించి జగన్ ప్రభుత్వ తీరును ఎండగట్టనున్నారు.

ఈ మేరకు పార్టీ శ్రేణులు, కార్యకర్తలు రాష్ట్ర ప్రజలు ఈ ర్యాలీల్లో పాల్గొనడంతో పాటు సోషల్ మీడియా క్యాంపెయిన్‌లో కూడా భాగస్వాములు కావాలని టీడీపీ పిలుపునిచ్చింది. వైసీపీ ప్రభుత్వం వైఫల్యాలను నాలుగేళ్ల నరకం అనే హ్యాష్‌ట్యాగ్‌లో విస్తృతంగా షేర్ చేయాలని కోరింది.






### రాష్ట్రంలో ఓట్ల అవకతవకలపై
## నేడు ఎన్నికల సంఘానికి టీడీపీ ఫిర్యాదు

రాష్ట్రంలో ఓటర్ల జాబితాలో జరుగుతున్న అక్రమాలు, అవకతవకలపై టీడీపీ నేతలు ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేయనున్నారు. టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు కింజరాపు అచ్చెన్నాయుడి నేతృత్వంలోని పార్టీ నేతల బృందం బుధవారం మధ్యాహ్నం 12 గంటలకు సచివాలయంలో ప్రధాన ఎన్నికల అధికారిని కలవనుంది. రాష్ట్రంలోని అధికార వైసీపీ ఒక పక్క టీడీపీ సానుభూతి పరుల ఓట్లు తొలగిస్తూ మరో పక్క భారీగా దొంగ ఓట్లు చేరిపిస్తోందని గత కొంతకాలంగా టీడీపీ నేతలు ఆరోపిస్తున్న విషయం తెలిసిందే. తమ దృష్టికి వచ్చిన వివిధ అవకతవకలపై ఆధారాలను టీడీపీ నేతలు లిఖిత పూర్వకంగా ఈసీకి అందచేయనున్నారు.

## మృతిచెందిన కార్యకర్త కుటుంబానికి లోకేష్ భరోసా!

### సంక్షేమ నిధి నుంచి సాయం అందిస్తామని హామీ





గూడూరు నియోజకవర్గం చిట్టమూరులో ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతిచెందిన వెంకట రమణ అనే కార్యకర్త కుటుంబసభ్యులు యువనేత నారా లోకేష్ ను కలిశారు. కుటుంబ పెద్దదిక్కును కోల్పోయిన తమ పరిస్థితి అగమ్య గోచరంగా మారిందని మృతుడి భార్య నాగమణి ఆవేదన వ్యక్తంచేసింది. వారి ఇద్దరు పిల్లలను దగ్గరకు తీసుకుని ఓదార్చిన యువనేత లోకేష్ కార్యకర్తల సంక్షేమ నిధినుంచి ఆదుకుంటామని, ధైర్యంగా ఉండాలని భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా లోకేష్ మాట్లాడుతూ... దేశంలో ఇంతవరకు ఏ రాజకీయపార్టీ చేయని కార్యకర్తల సంక్షేమానికి 135కోట్లు వెచ్చించామని, తెలుగుదేశం పార్టీ కేడర్ కోసం ఎంత సొమ్ము వెచ్చించడానికైనా వెనుకాడబోమని స్పష్టంచేశారు.

చైతన్యరథం

# అనిల్ నోరు అదుపులో పెట్టుకో

## - టీడీపీ అధికారప్రతినిధి ఆనం వెంకట రమణారెడ్డి -

అనిల్ కుమార్ ముందు నీ బాబాయ్ తో నీకున్న వ్యవహారాలు తేల్చుకో.. నోరుందని లోకేశ్‌ని, టీడీపీనేతల్ని విమర్శిస్తే, అంతకంటే ఎక్కువే మేం మాట్లాడతాం. మేం నోరుతెరిస్తే నువ్వు, మీ నాయకుడు తల ఎక్కడ పెట్టుకుంటారో ఆలోచించుకోండని నెల్లూరు జిల్లాకు చెందిన మాజీ మంత్రి అనిల్ కుమార్ యాదవ్‌కు టీడీపీ అధికారప్రతినిధి ఆనం వెంకట రమణారెడ్డి హితవు పలికారు. తిరుపతి జిల్లా గూడూరులో వెంకట రమణారెడ్డి మంగళవారం విలేకరులతో మాట్లాడుతూ.. వైసీపీనేత, మాజీ మంత్రి అనిల్ కుమార్ యాదవ్ లోకేశ్ గురించి, యువగళం పాదయాత్ర గురించి నోరేసుకొని తెగవాగుతున్నాడు. అనిల్ నువ్వు లోకేశ్ ను, చంద్రబాబుని, టీడీపీ నేతల్ని విమర్శించడాన్ని మేం తప్పు పట్టడంలేదు. కానీ నువ్వు మాట్లాడే భాష ఎంతమాత్రం సరైందికాదు. లోకేశ్ ను ఉద్దేశించి, 'ఒరేయ్ లోకేశ్' అన్నావు. తిరిగి మేంకూడా 'ఒరేయ్ జగన్' 'ఒరేయ్ అనిల్, తురేయ్ అనిల్' అంటే నువ్వు, నీ నాయకుడు తలఎక్కడ పెట్టుకుంటారు? అనిల్ నువ్వుమాట్లాడే మాటలు, నీభాష ఏమాత్రం కరెక్ట్ కాదు. బాగా గుర్తుపెట్టు కో, నోరుఅదుపులో పెట్టుకొని మాట్లాడు అన్నారు. మా నాయకుడు లోకేశ్ అమెరికాలో చదివాడని గొప్పగా చెప్పుకుంటాం.. మీ నాయకుడు ఎక్కడ చదివాడో, ఏం చదివాడో ఆ సర్టిఫికెట్స్ బయటపెట్టగలవా అనిల్? జగన్మోహన్ రెడ్డి నిజంగా పదోతరగతి పాసైతే, ఇంటర్, ఆపైచదువులు పూర్తిచేస్తే, అతని విద్యాభ్యా సానికి సంబంధించిన సర్టిఫికెట్స్ మీడియావారికి విడుదల చేయ్ అనిల్. మా ముఖ్యమంత్రి ఎంతచదివాడు.. ఎక్కడచదివాడు.. ఏం చదివాడో తెలుసుకోవాలని ప్రజలుకూడా చాలా ఉత్సుకతతో ఉన్నారు. దుష్టచతుష్టయం అనేమాట స్పష్టంగా పలకలేని వాడు నిప్పా? మీ జగన్‌కు దమ్ము, ధైర్యముంటే, తడబడకుండా, కాగితాలుచూడకుండా గంటపాటు



మీడియావారితో మాట్లాడమను. అప్పుడు ఒప్పుకుంటాం.. మీ నాయకుడి చదువు, తెలివితేటలు గొప్పవని. మీ నాయకుడికి నిజంగా దమ్ము, ధైర్యముంటే, ఏ అంశంపై అయినాసరే ఒకగంట పాటు మీడియాతో నేరుగా మాట్లాడమని చెప్పు అనిల్. ఆంధ్రజ్యోతి, ఈనాడు, టీవీ.5 అని లేకుండా అన్ని పత్రికలు, ఎలక్ట్రానిక్ ఛానళ్లవారిని ఫేస్ చేస్తూవారితో నేరుగా మాట్లాడమను అనిల్. మీడియాప్రతినిధులు అడిగేప్రశ్నలకు తడబడకుండా, కాగితాలు చూడకుండా మాట్లాడమని చెప్పు. అప్పుడు ఒప్పుకుంటాం మీ నాయకుడి చదువు, తెలివితేటల గురించి. ఉత్తుత్తి ప్రమాణాలు చేయడం కాదు.. మీ పాపిష్టి పనులకు దేవుళ్లను డిస్టర్బ్ చేయడం ఎందుకు? నేరుగా జనంలోకి రండి అక్కడే తేల్చుకుందాము.





### నేటి భవిష్యత్తుకు గ్యారంటీ టీడీపీ బస్సు యాత్ర వివరాలు

**జోన్-1:** విశాఖ పార్లమెంట్ పరిధిలో విశాఖపట్నం పశ్చిమ నియోజకవర్గంలోని జింక్ గేట్ నుంచి బస్సు యాత్ర ప్రారంభమవుతుంది.

**జోన్-2:** రాజమండ్రి పార్లమెంట్ పరిధిలో రాజమండ్రి రూరల్ నియోజకవర్గంలోని కోలమూరు నుంచి బస్సు యాత్ర ప్రారంభమవుతుంది.

**జోన్-3:** నరసరావుపేట పార్లమెంట్ పరిధిలో గురజాల నియోజకవర్గంలోని జూలకల్లు గ్రామం నుంచి బస్సు యాత్ర ప్రారంభమవుతుంది.

**జోన్-4:** నెల్లూరు పార్లమెంట్ పరిధిలో కోవూరు నియోజకవర్గంలోని తుమ్మలపెంట గ్రామం నుంచి బస్సు యాత్ర బయల్దేరుతుంది.

**జోన్-5:** అనంతపురం పార్లమెంట్ పరిధిలో రాయదుర్గం నియోజక వర్గంలోని కాశీపురం క్రాస్ నుంచి బస్సు యాత్ర ప్రారంభమవుతుంది.









# కారాగారంలోఉండాల్సిన వారు అధికారం పీఠం పై !

సమాజంలో సమర్థులు,సత్యవంతుల మాటలు జనానికి రుచించడం లేదు.అబద్దాలే చెల్లుబాటు అవుతున్నాయి.అందుకే దుష్ట మానవులు వర్ధిల్లుతున్నారు. ఏ సమాజంలోనైతే నీతి తప్పినవారు విజయం సాధిస్తారో, ఎక్కడైతే నేరస్తులు ఆరాధ్యులుగా మారతారో, ఎక్కడైతే విలువలు పతనమై అవకాశవాదం రాజ్యమేలు తుందో, ఎక్కడైతే అవినీతి,అరాచకం సర్వత్రా తాండవిస్తున్నా పట్టించుకోకుండా తమకు రావాల్సిన వాటా కోసం ప్రజలు అర్రులు చాస్తారో అక్కడ అవినీతి, అరాచకం,నేరాలు,ఘోరాలు వికృత రూపం దాలుస్థాయి. ఏ పనిలోఎవరు అర్హులో వారినే ఎన్నుకోవాలి. నేరచరితులను, అనుభవంలేని, అసమర్థులను,అరాచకులను ఎన్నుకొంటే పరిపాలన ఇలా కాక మరేలా ఉంటుంది? అసలు ముఖ్యమంత్రి పదవికి జగన్మోహన్ రెడ్డి యోగ్యుడేనా? సమర్థుడు చేతికి రాయి ఇస్తే దానిని శిల్పంలా చెక్కుతాడు. అదే పిచ్చోడి చేతికి రాయి ఇస్తే ఆ రాయిని ఎవరి పైకి విసురుతాడో తెలియదు. ఆ చందంగానే జగన్ రెడ్డి కి ప్రజలు ఇచ్చిన అధికారం పిచ్చోడి చేతిలో రాయి అయింది.అయన నిజస్వరూపం తెలుసుకో కుండా కారాగారాల్లో ఉండాల్సిన జగన్ రెడ్డిని అధికార ఫీఠాలు ఎక్కించడంతో ఆంధ్రప్రదేశ్ కి సరిదిద్ద లేని నష్టం జరిగింది.ఇప్పుడు జగన్ రెడ్డిని ఇప్పుడు జనం వద్దను కున్నా రాష్ట్రానికి జగన్ రెడ్డి చేసిన నష్టాన్ని సరిదిద్దడం అంత సాధ్యం కాదు.అధికారంలోకి వచ్చిన తరువాత ఎవరైనా మంచి కార్యక్రమం చేపట్టి పరిపాలన ప్రారంభిస్తారు కానీ జగన్మోహన్ రెడ్డి మాత్రం అద్భుతమైన అంతర్జాతీయ సమావేశాలు జరుపుకోవడానికి కూడా అవకాశం వున్న ప్రజావేధికను నిర్దాక్షిణ్యంగా రాత్రికి,రాత్రి కూల్చివేసి విధ్వంస పాలన మొదలు పెట్టారు. జగన్ రెడ్డి మూర?త్వానికి,అహంకారానికి శిథిలమైన ప్రజావేధిక శిధిలాలు ఎలా కనిపిస్తున్నాయో ఆంధ్రప్రదేశ్ కూడా అలానే శిధిలమై కనిపిస్తుంది. చంద్రబాబు ప్రభుత్వం చేసిన అభివృద్ది ఆనవాళ్ళ,విజయ చిహ్నాలు, పథకాలు, ప్రాజెక్టులు, ప్రతి పనిని రద్దు చేసి ఇల్లు పీకి పందిరివేసినట్లు పరిపాలన సాగించారు. మొదట ఏం చెయ్యాలో,ఏం చెయ్యకూడదో అన్న అంశాలపై జగన్‌కి అవగాహన లేదు.పరిపాలన చేతకాక, ప్రజా సమస్యలు పరిష్కరించలేక, ఎన్నికల్లో ఇచ్చిన హామీలు అమలు చేయలేక, ప్రభుత్వాన్ని నడిపే విషయంలో ఒక పద్ధతి కానీ,విధానం, ఒక దశా,దిశా లేకుండా, అరాచకంగా, ఆవేశంగా,కక్ష పూరితంగా వ్యవహరించి ఆంధ్రప్రదేశ్‌ని అగాధంలోకి నెట్టారు. అధికారంలోకి వచ్చిన దగ్గరనుండి అవినీతి బురదలో పొర్లడం తప్ప సామాన్యుడి శ్రేయస్సు పట్టించుకొన్న పాపాన పోలేదు. అరకొర నగదు బదిలీతో జనం కళ్ళకు గంతలు కడుతున్నారు. అన్నపూర్ణగా విరాజిల్లిన ఆంధ్రప్రదేశ్ నేడు అప్పుల ఊబిలోకి నెట్టారు.ఒక వక్కన బటన్ నొక్కడం,మరోపక్క మీడియాకు ప్రకటనలు గుప్పించడం తప్ప రెండవ పనిలేదు ముఖ్యమంత్రికి. ఒకే పథకానికి పదే,పదే ప్రకటనలు ఇస్తూ ప్రజాధనాన్ని జగన్ సొంత మీడియాకు, ఆయన అనుకూల మీడియాకు దోచి పెడుతున్నారు. ప్రభుత్వ పథకాల ప్రచారానికి రూ 5,000 కోట్లు ప్రజాధనాన్ని హారతి కర్పూరం చేశారు. బటన్ నొక్కుడు భహిరంగ సభల్లో మీ బిడ్డ,మీ బిడ్డను అంటూ సంభోదిస్తూ నంగనాచి మాటలు వింటున్న ప్రజలు సిగ్గుపడుతున్నారు. మాకు నీ వంటి అరాచక బిడ్డనే కావాలన్నా నాయనా అంటున్నారు,అధికారం కోసం సొంత బాబాయిని చంపించి హంతకులను కాపాడుతూ ఏ పాపం తెలియని బాబాయిపై నిందలు మోపుతుంటే నోరు తెరవని నీ వంటి బిడ్డ మాకు అవసరమా అని, నీవంటి బిడ్డ మరెవరికి ఉండ కూడదు అంటున్నారు ప్రజలు. ఎంత వెతికినా జగన్మోహన్ రెడ్డిలో సుగుణమే కనిపించదు. క్రూరత్వమే తప్ప మానవత్వం లేదు.విద్వేషం తప్ప, విజ్ఞత తెలియదు.అప్రజాస్వామికమే తప్ప, ప్రజాస్వామ్యం లేదు. స్వార్ధమే తప్ప,నిస్వార్ధం తెలియదు. అబద్దాలు తప్ప,నిజం తెలియదు. రాద్ధాంతం తప్ప, సిద్ధాంతం లేదు. అయన పాలనలో అన్యాయం, అక్రమాలు, అఘాయిత్యాలు, దురాగతాలు పరాకాష్టకు చేరాయి. జగన్మోహన్ రెడ్డి విష కౌగిలిలో చిక్కి ఆంధ్రప్రదేశ్ ఉక్కిరి బిక్కిరి అవుతుంది. అన్ని వర్గాల ప్రజల జీవితాలు సమస్యల కొలిమిలో కరిగి పోతున్నాయి. విషమించిన పరిస్థితులను విషన్నవదనంతో పరికిస్తున్నారు ప్రజలు. రాష్ట్రంలో మహిళల పై దురాగతాలు, దళితులు, బీసీల పై,మైనార్టీ లపై దాడులు, ప్రతిపక్షాలపై, జర్నలిష్టులపై దాడులు పెరిగిపోయ్యాయి. సామూహిక హత్యలు, సామూహిక అత్యాచారాలు, శిరోముండనాలు, హత్యాయత్నాలు, అక్రమ కేసులు, అక్రమ నిర్బంధాలు, గృహ నిర్భంధాలు. కక్ష సాధింపులతో జర్మనీలో నాజీల దురాగతాలను కళ్ళకు కడుతుంది జగన్మోహన్ రెడ్డి పరిపాలన. జాతీయ నేర గణాంకాల సంస్థ లెక్కల ప్రకారమే దళితులపై, మహిళలపై దాడులు పెరిగాయి. దళితులపై, బీస్సీ, మైనార్టీల పై దాడులు చేసినా. మహిళలపై దురాగతాలకు పాల్పడినా, శిరోముండ నాలు చేసినా చర్యలుండవు. వేధింపులకు కుటుంబాలకు కుటుంభాలే ఆత్మహత్యలు చేసుకొనే పరిస్తితులు నెలకొన్నాయి రాష్ట్రంలో ఎన్నడూలేని విధంగా దళిత, గిరిజనులకు రక్షణ లేకుండా పోయింది.వారు బిక్కు,బిక్కు మంటూ బతకాల్సిన పరిస్తితి. ఒక పక్కన పెదలు ,పెత్తందారులు అంటూ సుద్దులు చెబుతున్న పెద్దమనిషి పాలనలో నెలకు ముగ్గురు ఎస్సీ,ఎస్టీలు హత్యలు జరుగుతుండగా,వారానికి నలుగురు దళిత,గిరిజన మహిళల పై సగటున రోజుకు 7 దాడులు, అఘాయిత్యాలు జరుగుతున్నట్లు సమాచారం. ఆ వర్గాల భద్రత గాలిలో దీపంలా మారింది . ఎస్సీ,ఎస్టీల పై 500 వరకు దాడులు,సామాజిక బహిష్కరణలు జరిగితే ఆ కేసులను నీరుకార్చారు. ఏపీలో దళితుల పై 7,871 దాడులు జరిగినట్లు కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి తెలిపారు. ఎస్సీ, ఎస్టీల హక్కులు హరించివేస్తూ వారిపైనే ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులు పెడుతున్నారు. జగన్ రెడ్డి వచ్చిన తర్వాత 1011 ఎస్టీ అట్రాసిటీ కేసులు నమోదయ్యాయని, గిరిజనులపై దాడులు కూడా పెరిగాయని నేషనల్ క్రైం రికార్డ్స్ బ్యూరో గణాంకాలను ఇటీవల పార్లమెంట్ సాక్షిగా వెల్లడించారు. దళిత మహిళలపై దాడులు, అత్యాచారాలు పెరిగినట్లు కేంద్ర హోంశాఖ ప్రకటించింది. అత్యాచారాల్లోనే కాక సెక్స్ వర్కర్లను తయారుచేసే కారా?నాగా ఏపీ ప్రథమస్థానంలో నిలిచింది. డ్రగ్స్ ,గంజాయి కేంద్రంగా మార్చి దేశంలో ప్రథమస్థానంగా నిలిచింది. రాష్ట్రంలో జరుగుతున్న దారుణాలు పై ముఖ్యమంత్రి ఒక్కసారి కూడా సమీక్షించక పోగా నోరు విప్పిన పాపాన పోలేదు. రాష్ట్రంలో జరుగుతున్నఘోరాలకు,నేరాలకు ముఖ్యమంత్రి తన భాధ్యతనుండి తప్పించుకోలేరు. విషం లో పుట్టిన పురుగుకి పురుగే ఆహారం అయినట్లే అరాచక వాడికి అధికారం దక్కితే అరాచకమే రాజ్యమేలుతుంది.ఎంత దారుణం అంటే తన సోదరిని ఎందుకు వేదిస్తున్నారని ప్రశ్నించినందుకు 10 వతరగతి విద్యార్ధిని దారుణంగా పట్టపగలు పెట్రోలు పోసి తగులబెట్టినా ముఖ్యమంత్రి నోరు విప్పలేదు.సిఎం ఇంటికి కూత వేటు దూరంలో ఒక దళిత మహిళను అత్యాచారం చేసి హత్య చేసి చంపేసారు.నెల్లూరులో సామూహిక అత్యాచారం, ఏలూరులో యాసిడ్ దాడి, పులివెందుల్లో దళితుడి హత్య, ప్రకాశం జిల్లాలో దళిత మహిళ హనుమాయమ్మను ట్రాక్టర్‌తో ఢీకొట్టి చంపేసారు.మాస్కులు అడిగిన పాపానికి సీనియర్ డాక్టర్, దళితుడైన సుధాకర్‌ను నడిరోడ్డుపై పెడరెక్కలు విరిచి, రోడ్డుపై ఈడ్చుకుంటూ వెళ్లి మనోవేధనతో చనిపోయేలా చేశారు.ఇసుక అక్రమాలను ప్రశ్నించిన వారిని కిరాతకంగా చంపేశారు. ఇసుక అక్రమ రవాణాను ప్రశ్నించిన వరప్రసాద్ అనే యువకుడిని పోలీస్ స్టేషన్లోనే గుండుకొట్టి అవమానించారు. అధికార పార్టీ ఎమ్మెల్సీ దళిత యువకుడిని చంపి డోర్ డెలివరీ చేశాడు. మాస్క్ పెట్టుకోలేదని మరో దళిత యువకుణ్ణి లాఠీలతో చితకబాది చంపేశారు.జగన్ రెడ్డి మాత్రం దళిత జనోద్ధారకుడుగా నా ఎస్సీ,ఎస్టీ అంటూ బులిపిస్తున్నారు. నాలుగేళ్లుగా వారి అభివృద్ధి కి చేసింది ఏమి లేకుండా గొప్పల డప్పు కొడుతున్నారు. అట్లాగే రాష్ట్రంలో మహిళలపై 52,587 నేరాలు జరిగాయి.మహిళల మిస్సింగ్ కేసులు 22,278, 9 మంది బాలికపై యాసిడ్ దాడి ఘటనలు 9 నమోదుకాగా, 32మంది మహిళలపై సామూహిక అత్యాచారాలు జరిగాయి. రాజ్యాంగాన్ని, దానిపై చేసిన ప్రమాణాన్ని కాలరాశి,ప్రజాస్వామ్యాన్ని,పౌర హక్కులను నుగ్గు,నుగ్గు చేసారు.తాత,తండ్రి వారసత్వ ఫ్యాక్షన్ రాజకీయాలను,దౌర్జన్యాలను, దోపిడి విధానాన్ని కొనసాగిస్తూ రాష్ట్రాన్ని నేరగాళ్లకు అడ్డాగా మార్చారు. రాష్ట్రాన్ని విధ్వంసం చేస్తు కుడా అభివృద్ధి చేస్తున్నట్లు అబద్దాలు ప్రచారం చెయ్యడం జగన్ రెడ్డికే సాధ్యం.రాష్ట్ర ప్రయోజనాలు దెబ్బతీసి తన ప్రయోజనాలు కాపాడుకుంటూ రాష్ట్ర,ప్రజా ప్రయోజనాల కోసం తపిస్తున్నట్లు నమ్మించడం ఆయనకే సాధ్యం.జన వంచనలో జగన్ ఘనుడు. కావునా ప్రజల జీవితాలు దుర్భరం అయి,ఫాసిజం పాదాల కింద నలిగిపోతున్నప్పుడు వాటిని ఎదుర్కొనేందుకు గుండే దిటవు కావాలి. పాలకుల దురన్యాయాల, దుర్మార్గాల, ఆపదల నుండి కాపాడమని వేడుకోవడం కాదు ఆపదలను ఎదుర్కొనే ధైర్యం నింపుకోవాలి. అకృత్యాలు, అణచివేతలు, అఘాయిత్యాలు, నిరంకుశంగా, అప్రజాస్వామికంగా అక్రమకేసుల బనాయింపు, వేధింపులపై ప్రజలు ఎదురు తిరగాలి.ప్రజలు నోరు విప్పకపోవడం, ఎదురు తిరగని ఫలితంగానే చెడు చెలరేగిపోతుంది. ఫాసిజం రాజ్యమెలుతుంది. ప్రజాస్వామ్యానికి పెను ప్రమాదం ముంచుకొస్తున్నది దుష్టుల,దుర్మార్గుల చర్యలను చూస్తూ ఏమీ చేయలేని, ప్రశ్నించలేకపోవడం వల్లనే దుష్ట పాలకులు వర్ధిల్లుతున్నారు. విషమించిన పరిస్తితులను విషణ్ణ వదనంతో పరికించాల్సిన అవసరం లేదు. రాజ్యహింసను ప్రేరేపిస్తూ ప్రభుత్వం సాగిస్తున్న దమనకాండ పై ప్రజలు దండెత్తాలి.ఫాసిష్టు పరిపాలన ఏ మాత్రం భరించాల్సిన అవసరంలేదు.

# రాష్ట్రానికి పట్టిన శనిని వదిలిద్దాం

● టీడీపీ గెలవకపోతే దళితులు బతకలేరు ● మాలల ఆత్మీయ సమావేశంలో రాష్ట్ర అధ్యక్షుడు అచ్చెన్నాయుడు





ఎన్టీఆర్ టీడీపీని స్థాపించిన తర్వాతే బడుగు, బలహీన వర్గాలకు ఆత్మగౌరవం, మర్యాద దక్కిందని టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు కింజరాపు అచ్చెన్నాయుడు అన్నారు. మంగళగిరి లోని టీడీపీ జాతీయ కార్యాలయం ఎన్టీఆర్ భవన్‌లో మంగళవారం జరిగిన మాలల ఆత్మీయ సమావేశం లో అచ్చెన్నాయుడు మాట్లాడుతూ అంబేద్కర్ రాజ్యాంగం ద్వారా దళితులకు హక్కుల్ని కల్పించారన్నారు. కానీ స్వాతంత్రం వచ్చాక 35 ఏళ్లు దేశంలో రాజ్యాంగం సరిగా అమలు జరగలేదు. రాజ్యాంగం రాసిన అంబేద్కర్‌కి కూడా గతంలో గౌరవం దక్కని పరిస్థితి ఏర్పడిందన్నారు. ఎన్టీఆర్ నేషనల్ ఫ్రంట్ చైర్మన్‌గా ఉన్నపుడే అంబేద్కర్ కి భారతరత్న ఇచ్చి గౌరవించారు. రెండు గ్లాసుల సిద్ధాంతాన్ని వ్యతిరేకించి అంటరానిత నాన్ని నిర్మూలించిన ఘనత చంద్రబాబు నాయుడుదేనన్నారు. ఇందుకోసం జస్టిస్ పున్నయ్య కమిషన్ వేసి, 18 సిఫార్సులు అమలు చేసిన ఘనత చంద్రబాబు నాయుడుదేన న్నారు. రెసిడెన్షియల్ స్కూల్స్ ఏర్పాటు చేసి దళితులకు విద్యనంది ంచిన ఘతన ఎన్టీఆర్ దే. రాష్ట్రంలోని అన్ని కులాలు, వర్గాలను గౌరవించే పార్టీ టీడీపీ. జనాభా ప్రాతిపదికన దళిత వర్గాలకు ఆర్థికంగా, సామాజికంగా, రాజకీయంగా సమాన అవకాశం కల్పించాలని చంద్రబాబు నాయుడు నిర్ణయం తీసుకున్నారు. సామాజిక న్యాయానికి కట్టుబడి ఉన్నాం, టీడీపీ నిజాయితీ నిరూపించు కుంటాం. గత ఎన్నికల్లో దళితులు గంపగుత్తగా జగన్‌కి ఓట్లు వేసి గెలిపించారు. ఇప్పుడు కూడా ఆ వర్గాలు తనకే ఓట్లు వేస్తాయన్న భావనలో జగన్ ఉన్నారు. అయితే దళితుల్లో చైతన్యం పెరిగింది, జగన్‌ని ఎప్పుడూ గద్దె దించుదామా అని ఎదురుచూస్తున్నారు. వచ్చే ఎన్నికల్లో చంద్రబాబు నాయుడుని ముఖ్య మంత్రిని చేసి రాష్ట్రానికి పట్టిన శనిని వదిలిద్దామని అచ్చెన్నాయుడు పిలుపు ఇచ్చారు. యువగళం పాదయాత్రకు జగన్ ఎన్ని అడ్డంకులు సృష్టించినా లోకేశ్ 1800 కి.మీ విజయవంతంగా పూర్తి చేశారు, దీనికి కారణం దళిత యువతేనన్నారు. జాతిలో ఎవరికి అన్యాయం జరిగినా జాతి అంతా ఐక్యంగా పోరాటం చేయాలి. కానీ సాటి వ్యక్తికి అన్యాయం జరిగితే దళిత సంఘాలు, మేధావులు నోరు మెదపకపోవటం బాధాకరమన్నారు. ఎస్సీ,ఎస్టీ సబ్ ప్లాన్ ని జగన్ రెడ్డి నిర్వీర్యం చేశారు. నాలుగేళ్లలో దళితులపై జరిగిన దమనకాండ గతంలో ఎన్నడూ జరగలేదు. ఇసుక మాఫియాను ప్రశ్నించినందుకు దళిత యువకుడికి శిరోముండనం చేశారు. మాస్క్ అడిగినందుకు డాక్టర్ సుధాకర్ పిచ్చోడిని చేసి చంపారు. కానీ వీటిపై టీడీపీ నేతలు తప్ప ఎవరైనా మాట్లాడారా? దళితులకు జరుగుతున్న అన్యాయం దళిత మంత్రులకు కనిపించటం లేదా? దళిత మంత్రులు ప్రతిపక్ష నేతల్ని తిడితే ప్రయోజనం ఉండదు, మీకు చేతనైతే జాతికి న్యాయం చేయండని హితవు పలికారు. దళిత మహిళలపై గతంలో ఎన్నడూ లేని విధంగా అత్యాచారాలు జరుగుతున్నాయి. వైసీపీ తప్పుల్ని ప్రశ్నించినందుకు మహాసేన రాజేష్‌ని వేధింపులకు గురిచేశారు. ప్రభుత్వ తప్పుల్ని ప్రశ్నించకూడదా? రాష్ట్రం ఏమైనా జగన్ జాగీరా? వైసీపీ పాలన పట్ల అన్ని వర్గాల్లో వ్యతిరేకత ఉంది, వైసీపీని గద్దె దించేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారు. రాష్ట్రంలోని మాలపల్లెలన్నీ తిరిగి మన జాతిని చైతన్యం చేయాలి. అధికారంలోకి వచ్చాక ఇచ్చిన హామీ ప్రతి హామీ అమలు చేసే బాధ్యత టీడీపీదే. దళిత యువకులంతా వైసీపీ పాలనలో జరిగిన అన్యాయంపై ప్రజల్ని చైతన్యం చేయాలి. లోకేశ్ మంత్రిగా ఉన్నపుడు దళిత వాడల్లో రోడ్లు, ఎల్ ఈడీ బల్బులు వేసి అభివృద్ధి చేశారు. దళితుల అసైండ్ భూములు లాక్కున్న నీచుడు జగన్. నాలుగేళ్ల నుంచి ఎస్సీ, ఎస్టీ బ్యాక్ ల్యాక్ పోస్టుల భర్తీ ఊసేలేదు. టీడీపీ పాలనలో 2014-19 మధ్య దళితులకు స్వర్ణయుగమ న్నారు. దళితుల్ని అభివృద్ధి చేసేందుకు చంద్రబాబు నాయుడు ఎంతో కృషి చేశారు. ఎస్సీ కార్పొరేషన్ ద్వారా వేలాది మంది యువతకు స్వయం ఉపాధి కల్పించారు. కానీ జగన్ నాలుగేళ్లలో ఒక్కరికైనా రుణం ఇచ్చారా? అంబేద్కర్ విదేశీ విద్య పేరు మార్చి జగన్ తన పేరు పెట్టుకోవటా నికి సిగ్గుగా లేదా? దేశానికి రాజ్యాంగం రాసిన అంబేద్కర్‌కి, రూ. 43 వేల కోట్లు దోచుకున్న జగన్ కి పోలికా? అంబేద్కర్ పేరు మార్చినపుడు దళిత సంఘాలు ఏమయ్యాయి? వచ్చే ఎన్నికల్లో టీడీపీ గెలవకపోతే రాష్ట్రంలో దళితులు బ్రతకలేరు. మాల, మాదిగలు, బలహీన వర్గాలు గౌరవంగా బ్రతకాలంటే చంద్రబాబు నాయుడు తిరిగి ముఖ్యమంత్రి కావాలని అచ్చెన్నాయుడు స్పష్టం చేశారు.

## టీడీపీని తిరిగి గెలిపించాలి

**మాలల ఆత్మీయ సమావేశంలో శాసనసభ మాజీ స్పీకర్ ప్రతిభాభారతి**



మాలలందరూ ఐక్యంగా పనిచేసి టీడీపీని తిరిగి గెలిపించి, చంద్రబాబుని ముఖ్యమంత్రిని చేయాలని శాసనసభ మాజీ స్పీకర్ ప్రతిభాభారతి పిలుపు ఇచ్చారు. మంగళగిరిలోని తెలుగుదేశం పార్టీ జాతీయ కార్యాలయంలో మంగళవారం జరిగిన మాలల ఆత్మీయ సమావేశంలో ఆమె మాట్లాడుతూ పార్టీ స్థాపించిన నాటి నుంచి నేటి వరకు ఎన్నో మీటింగుల్లో పాల్గొన్నాను. కానీ, ఇది చాలా ప్రత్యేకమైన సమావేశం అన్నారు. ఎన్టీఆర్ ప్రభుత్వంలో 15 మంది దళిత ఎమ్మెల్యేలు ఉంటే అందులో మాల స్త్రీ అయిన నేను మంత్రిగా ఉన్నాను. చంద్రబాబు క్యాబినెట్ లో ఉన్నత విద్యాశాఖామంత్రిగా పనిచేశాను. మాలలపై అభిమానం లేకపోతే 26 ఏళ్లకే నాకు మంత్రిపదవి ఇస్తారా? 1999 లో నేను గెలిచిన తర్వాత దేశంలోనే రెండవ దళిత మహిళా స్పీకర్‌గా నన్ను నియమించారు. సిక్కిం మహిళ తర్వాత శాసనసభాపతిగా ఎన్నికైన రెండవ దళిత స్త్రీని నేను. అది మాలల పట్ల తెలుగుదేశంకు ఉన్న ప్రేమ. దేశంలోనే మొట్టమొదటి దళిత లోక్‌సభ స్పీకర్ గా బాలయోగిని నియమించింది తెలుగుదేశం పార్టీ కాదా? కాంగ్రెస్ పార్టీ, వై.ఎస్ రాజశేఖర్ రెడ్డి, ఆయన కుమారుడు జగన్ రెడ్డి మాలలకు ఏం చేశారని ప్రశ్నించారు. పార్టీలో పదవులు అనుభవించి తిరిగి వెళ్లిపోయిన జూపూడి, డొక్కా లాంటి వారి వల్ల ఒక్కోసారి మనం నిందలుపడాల్సి వస్తుంది. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చే వరకు మాలలు అవిశ్రాంతంగా పనిచేయాలి. నేడు లోకేష్ బాబు వేసే ప్రశ్నలకు అధికారపార్టీకి మాటలు పెగలటం లేదు. దళితులకు హక్కులు సాధించిన జస్టిస్ కొత్తపల్లి పున్నయ్య కమిషన్‌ను మరో నాలుగు నెలల కొనసాగించడం ఇష్టం లేక కమిషన్ అర్హత కాలాన్ని కుదించి ఆయనను తొలగించిన ఘనుడు రాజశేఖర్ రెడ్డి. అలాంటి మాల ద్రోహులకు మనం ఓట్లు వేయకూడదన్నారు.

చైతన్యరథం



# జగన్ రెడ్డికి మాలల సత్తా చూపించాలి

**- మాలల ఆత్మీయ సమావేశంలో నక్కా ఆనంద్ బాబు**

దళితులను దగా చేస్తూ పాలన సాగిస్తున్న ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డికి మాలల సత్తా చూపించాలని మాజీ మంత్రి నక్కా ఆనందబాబు పిలుపు ఇచ్చారు. మంగళగిరి లోని టీడీపీ జాతీయ కార్యాలయం ఎన్టీఆర్ భవన్‌లో మంగళవారం జరిగిన మాలల ఆత్మీయ సమావేశానికి అధ్యక్షత వహించిన ఆనందబాబు మాట్లాడుతూ రాష్ట్రంలో 80 లక్షల మంది దళిత ఓటర్లు ఉంటే వారిలో మాలలు 58 శాతం ఉన్నారన్నారు. దళితుల్లో సింగిల్ లార్జెస్ట్ కమ్యునిటీగా మాల సామాజిక వర్గం ఉంది. జగన్ మోహన్ రెడ్డి అధికారం చేపట్టిన తర్వాత అని కులాలు దగాపడ్డాయి. అందులో మాలలు ఎక్కువగా దగా పడ్డారు. టీడీపీ హయాంలో దళితులకు, ప్రధానంగా మాలల అభ్యున్నతి కోసం ఎన్నో పథకాలు అమలు చేశారన్నారు. అప్పట్లో 14 శాతం ఎస్సీ రిజర్వేషన్లను 15 శాతానికి పెంచిన ఘనత అన్న ఎన్టీఆర్‌ది. డాక్టర్ అంబేద్కర్‌కు భారతరత్న ఇవ్వాలని నేషనల్ ఫ్రంట్ కన్వీనర్‌గా ఎన్టీఆర్ నాడు పట్టుబట్టారు. జస్టిస్ పున్నయ్య కమిషన్ ఏర్పాటు చేసి 42 సిఫారసుల అమలుకు 18 జీవోలు తీసుకొచ్చి అమలు చేసిన ఘనత చంద్రబాబు నాయుడిదేనన్నారు. మొట్ట మొదటి దళిత ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిగా, మొట్టమొదటి దళిత శాసనసభ స్పీకర్‌గా, మొట్టమొదటి లోక్‌సభ స్పీకర్‌గా మాలలను నియమించిన ఘనత తెలుగుదేశం పార్టీదేనన్నారు. ఒక్క ఛాన్స్ పేరుతో ఓట్లు వేయించుకున్న జగన్ రెడ్డి దళితులను దగా చేశారన్నారు. రానున్న ఎన్నికల్లో జగన్ రెడ్డికి మాలల సత్తా చూపించాలని పిలుపు ఇచ్చారు. నాడు బ్రహ్మనాయుడికి మాల కన్నమదాసు సర్వసైన్యాధ్యక్షుడిగా ఉన్నట్లు నేటి మాలలు చంద్రబాబుకు అండగా నిలబడాలన్నారు. జగన్ రెడ్డి దళిత అధికారుల భుజాలపై తుపాకీలు పెట్టి రాజకీయ ప్రత్యర్థులను అణచివేస్తున్నారన్నారు. నిన్నటి వరకు సిఐడీ ఛీఫ్ సునీల్ కుమార్‌ను వాడుకుని వదిలేశారు. నేడు అదే స్థానంలో మరో దళితుడిని పెట్టి తన పబ్బం గడుపుకుంటు న్నారన్నారు. ఐఏఎస్‌లు అయ్యా ఎస్‌లుగా తయారవ్వొద్దు. సమిధలు కావొద్దని ఆనందబాబు హితవు పలికారు. చంద్రబాబు నాయుడిని తిరిగి అధికారంలోకి తీసుకురావాల్సిన భాద్యత మాలలు తీసుకోవాలన్నారు. ఆయనను గౌరవ సభకు హుందాగా తీసుకెళ్లాల్సిన బాధ్యత మాలలదేనన్నారు. జనాభా దామాషా ప్రకారం పార్టీలో, ప్రభుత్వంలో మాలలకు న్యాయం జరుగుతుందని హామీ ఇచ్చారు. తెలుగుదేశం పార్టీని తిరిగి అధికారంలోకి తీసుకురావడానికి మాలలు సమిధలుగా మారడానికైనా సిద్ధంగా ఉన్నామని స్పష్టం చేశారు.

## ఇంత అన్యాయం ఎప్పుడూ లేదు

**- సంతనూతలపాడు ఇంఛార్జి విజయ్ కుమార్**

స్వాతంత్ర్యానంతరం దళితులకు ఏ ప్రభుత్వమూ చేయనంత అన్యాయం చేసిన ఘనత జగన్ రెడ్డిదేనని సంతనూతలపాడు ఇంఛార్జి విజయ్ కుమార్ అన్నారు. మంగళగిరిలోని టీడీపీ జాతీయ కార్యాలయం ఎన్టీఆర్ భవన్‌లో మంగళవారం జరిగిన మాలల ఆత్మీయ సమావేశంలో ఆయన మాట్లాడుతూ చంద్రబాబు ఐదేళ్లలో అమలు చేసిన 27 సంక్షేమ పథకాలు రద్దు చేశారన్నారు. పేదలకు న్యాయం చేయడమే అసలైన సంక్షేమం. కానీ జగన్ రెడ్డి పేదలైన దళితుల పథకాలు రద్దు చేశారు. టీడీపీ హయాంలో రుణాలిచ్చి, వాహనాలిచ్చి సొంత కాళ్లపై నిలబడేలా చేశారు. దళితులకు దగా చేయడం తప్ప జగన్ రెడ్డి చేసిందేమీ లేదు. జనాభా దమాషా ప్రకారం నిధులిచ్చిన ఘనత చంద్రబాబుదే. చంద్రబాబును ముఖ్యమంత్రిని చేసుకుంటేనే రాష్ట్ర అభివృద్ధి సాకారమవుతుందన్నారు.



## టీడీపీలో మాలలకు ఎంతో గౌరవం

**- అమలాపురం పార్లమెంట్ ఇంచార్జ్ గంటి హరీష్**



తెలుగుదేశం పార్టీ మాలల గౌరవాన్ని ఎంతో పెంచిందని అమలాపురం పార్లమెంట్ ఇంచార్జ్ గంటి హరీష్ అన్నారు. మంగళగిరిలోని టీడీపీ జాతీయ కార్యాలయం ఎన్టీఆర్ భవన్‌లో మంగళవారం జరిగిన మాలల ఆత్మీయ సమావేశంలో ఆయన మాట్లాడుతూ అసెంబ్లీలో మొట్ట మొదటి మహిళా స్పీకర్, లోక్‌సభ స్పీకర్‌గా చంద్రబాబు నాయుడు మనకే ప్రాధాన్యమిచ్చారు. ఒక్క చాన్స్ అంటూ అధికారంలోకి వచ్చిన జగన్ 4 ఏళ్లుగా మాలలకు ఏం చేయలేదు. 27 పథకాలను రద్దు చేశారు. మాట్లాడే హక్కును మనం కోల్పోయేలా చేశారు. అత్యాచారాలు పెరిపోయాయి. మాస్క్ అడిగిన డాక్టర్‌ను హింసించి చంపేశారు. మాస్క్ పెట్టుకోలేదని కిరణ్ అనే యువకుడిని చంపేశారు. దళితుడిని చంపి డోర్ డెలివరీ చేసినా ఎమ్మెల్సీ అనంతబాబుపై ముఖ్యమంత్రి జగన్ ఎలాంటి చర్యలూ తీసుకోలేదన్నారు.

## టీడీపీని తిరిగి గెలిపిద్దాం

**- క్రిష్టియన్ కార్పొరేషన్ మాజీ చైర్‌పర్సన్ మద్దిరాల మ్యాని**



మాలలందరు ఐక్యంగా ఉండి చంద్రబాబు నాయుడి గెలుపుకోసం కృషి చేయాలని క్రిష్టియన్ కార్పొరేషన్ మాజీ చైర్‌పర్సన్ మద్దిరాల మ్యాని అన్నారు. మంగళగిరిలోని టీడీపీ జాతీయ కార్యాలయం ఎన్టీఆర్ భవన్‌లో మంగళవారం జరిగిన మాలల ఆత్మీయ సమావేశంలో అతడు మాట్లాడుతూ మాలల పంతం జగన్ రెడ్డి అంతం అన్నారు. క్రైస్తవులను అంతం చేయాలని చూసిన వ్యక్తి జగన్ రెడ్డి అన్నారు. జగన్ రెడ్డి కుటుంబ సభ్యులంతా బైబిల్ పట్టుకొని ఓట్లు అడిగి అధికారంలోకి వచ్చాక మోసం చేశారు. మాలలందరు ఐక్యంగా ఉండి చంద్రబాబు నాయుడు గెలుపుకోసం కృషి చేయాలి టీడీపీ హయాంలో ఎన్నో పథకాలు అమలు చేసి క్రిష్టియన్‌లను అభివృద్ధి చేసిన ఘనత చంద్రబాబుదేనన్నారు. మాలలంతా కలిసి జగన్ రెడ్డి పాలనను అంతమొందించాలి

చైతన్యరథం

# టీడీపీలోనే సంస్కరణలు

**- మాజీ మంత్రి కోండ్రుమరళి**



టీడీపీ వచ్చాకే రాష్ట్రంలో అనేక రకాలైన సంస్కరణలు అమలయ్యాయని మాజీ ఎమ్మెల్యే కోండ్రు మురళి అన్నారు. మంగళగిరిలోని టీడీపీ జాతీయ కార్యాలయం ఎన్టీఆర్ భవన్‌లో మంగళవారం జరిగిన మాలల ఆత్మీయ సమావేశంలో ఆయన మాట్లాడుతూ మన పూజ్యులు బాబా సాహెబ్ అంబేడ్కర్ రాసిన రాజ్యాంగం స్ఫూర్తితో సమాజమే దేవాలయం ప్రజలే దేవుళ్లు అనే నినాదంతో కూడు, గూడు, గుడ్డ అనేది సమాజంలో ప్రతి ఒక్కరికి ఉండాలనే ధ్యేయంతో స్వర్గీయ నందమూరి తారక రామారావు తెలుగుదేశం పార్టీని స్థాపించారన్నారు. గురుకుల పాఠశాలలు నిర్మించడం ద్వారా పేదలందరు చదువుకొని ఉన్నతమైన విద్యను అభ్యసించి అత్యంత విలువగలిగిన వ్యవస్థల్లో ఉద్యోగులుగా పనిచేస్తున్నారంటే కేవలం ఎన్టీఆర్ చేసిన కృషే కారణం. గత కాంగ్రెస్ పార్టీ హయాంలో బూర్జువా వ్యవస్థ ఉండేది. మునసబులు, కరణాలు ఉండేవారు. అటువంటి సమయంలో మన భూమిని మనమే రక్షించుకునే విధంగా మండల వ్యవస్థకు శ్రీకారం చుట్టి పేదలైన ఎస్సీ,ఎస్టీలకు ఎన్టీఆర్ మేలు చేశారు. కాంగ్రెస్ పార్టీలో 14 శాతం ఉన్న రిజర్వేషన్ 15 శాతం పెంచిన ఘనత చంద్రబాబుదేనన్నారు.

# మాలల ఓట్లన్ని టీడీపీకే

**- మాజీ మంత్రి పీతల సుజాత**



మాలల ఓట్లన్ని టీడీపీకే పడతాయని మాజీ మంత్రి పీతల సుజాత అన్నారు. మంగళగిరిలోని టీడీపీ జాతీయ కార్యాలయం ఎన్టీఆర్ భవన్‌లో మంగళవారం జరిగిన మాలల ఆత్మీయ సమావేశంలో ఆమె మాట్లాడుతూ సామాన్య టీచర్ నైనా నాకు మంత్రి పదవి ఇచ్చి అత్యంత గౌరవం ఇచ్చారు. చంద్రబాబుని సీఎం చేయడమే మన లక్ష్యం. మాలలు మంచి తనానికి మారుపేరు. మాలలు తలుచుకుంటే ఏదైనా సాధిస్తారు. కరెక్ట్ టైంలో కరెక్ట్ డెషిషన్ తీసుకోవాలని అంబేద్కర్ చెప్పారు. అలాంటి నిర్ణయం మనం తీసుకోవాలి. మనపైన హస్తం, ఫ్యాన్ ముద్రలు బలవంతంగా వేశారు. కాని నేడు అవన్నీ మారాలి. మన జాతిని, మన హక్కుల్ని ముందుకు తీసుకువెళదాం. నాడు ఎన్టీఆర్ మన కోసమే గురుకులాలను తెచ్చారు. చంద్రబాబు నాయుడు మనల్ని కార్లకు ఓనర్లుగా చేశారు. జగన్ రెడ్డి ఒక్క మాల పల్లిలోనైనా ఒక్క కిలోమీటర్ రోడ్డు వేశారా? ఒక్కరికి లోన్ ఇచ్చారా? చంద్రబాబు ముఖ్యమంత్రి అయితేనే మాలలకు ఒక గౌరవం వస్తుంది. యువగళం పాదయాత్ర చేస్తున్న లోకేష్‌కు మాలలు స్వాగతం పలకాలన్నారు.

# దళితులపై జగన్ రెడ్డి ఉక్కుపాదం

**- మాజీ మంత్రి పరసా రత్నం**



ఒక్క చాన్స్ అని దళితుల ఓట్లతో అధికారంలోకి వచ్చిన జగన్ రెడ్డి నేడు దళితులపై ఉక్కుపాదం మోపారని మాజీ మంత్రి పరసా రత్నం విమర్శించారు. మంగళగిరిలోని టీడీపీ జాతీయ కార్యాలయం ఎన్టీఆర్ భవన్‌లో మంగళవారం జరిగిన మాలల ఆత్మీయ సమావేశంలో ఆయన మాట్లాడుతూ ముఖ్యంగా మాలలపై హత్యలు, అత్యాచారాలు పెరిగిపోయిని పట్టించుకొని జగన్ రెడ్డిని గద్దె దింపుదాం అని పిలుపు ఇచ్చారు. లోకేష్ బాబు పాదయాత్రను విజయవంతం చేసి ఈ రాష్ట్రంలో తిరిగి టీడీపీ పార్టీని అధికారంలోకి తెద్దామన్నారు.

# మాలలు తిరగబడాలి

**- మాజీ మంత్రి గొల్లపల్లి సూర్యారావు**



రాష్ట్రంలో విధ్వంసకర పాలన సాగిస్తున్న జగన్‌రెడ్డికి వ్యతిరేకంగా మాలలు తిరగబడాలని మాజీ మంత్రి గొల్లపల్లి సూర్యారావు అన్నారు. మంగళగిరిలోని టీడీపీ జాతీయ కార్యాలయం ఎన్టీఆర్ భవన్‌లో మంగళవారం జరిగిన మాలల ఆత్మీయ సమావేశంలో ఆయన మాట్లాడుతూ నిద్రావస్థలో ఉన్న మాల జాతిని మేలుకొల్పేందుకు చంద్రబాబు అనుక్షణం కృషి చేస్తున్నారు. విధ్వంసకర పాలన సాగిస్తున్న జగన్ రెడ్డికి వ్యతిరేకంగా మాలలు తిరగబడకపోతే అంబేద్కర్ రాజ్యాంగానికి అవమానకరం అవుతుంది. ఎవడికైతే దేశ చరిత్ర, కుటుంబ చరిత్ర, మాల చరిత్ర తెలుసో, వాడే మరో కొత్త చరిత్రను రాయగలడని అంబేద్కర్ అంటారు. మాలల జీవితాలను ప్రోత్సహిస్తు, అవకాశాలు కల్పిస్తున్న టీడీపీ అండగా ఉన్నప్పుడు మనం కూడా ఆ పార్టీకి అండగా ఉండాలి. బొబ్బిలి, పల్నాటి యుద్ధాల్లో మాలలు చేసిన త్యాగం అనిర్వచనీయం. దేశానికి అన్నం పెట్టే వాడు రైతే అయితే రైతును ముందుకు తీసుకువెళ్లే జాతి మాల జాతి. రాజ్యాంగం సక్రమంగా అమలు కావాలంటే చంద్రబాబు నాయుడునే గెలిపించుకోవాలన్నారు. రాజ్యాంగ ఫలాలు పేద వారికి అందకుండా చేస్తున్నారు. అలాంటి పాలనకు బుద్ధి చెప్పాలి. గ్రామీణ ప్రాంతాల్లో గంజాయి, మద్యం ఏరులై పారుతోందన్నారు.

# చంద్రబాబు ముఖ్యమంత్రి అయితేనే దళిత అభ్యున్నతి

**- మాజీ శాసనసభ్యుడు అయితాబత్తుల ఆనందరావు**



రాష్ట్రాన్ని కుక్కలు చించిన విస్తరిలా చేసిన దుర్మార్గ పాలన జగన్ రెడ్డిదని మాజీ ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావు అన్నారు. మంగళగిరిలోని టీడీపీ జాతీయ కార్యాలయం ఎన్టీఆర్ భవన్‌లో మంగళవారం జరిగిన మాలల ఆత్మీయ సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రాన్ని కాపాడగలిగే సత్తా కలిగిన నాయకుడు చంద్రబాబు మాత్రమేనన్నారు. చంద్రబాబు ముఖ్యమంత్రి అయితేనే దళిత అభ్యున్నతి సాకారమవుతుంది. పార్టీ ఆవిర్భావం రోజు నుండి నేటి వరకు దళితులకు అండగా నిలుస్తోంది టీడీపీయే అన్నారు. ప్రతి నియోజకవర్గంలో టీడీపీకి పడే ఓట్లలో కనీసం 10వేలు మాలల ఓట్లేనన్నారు. మాలలు టీడీపీతో లేరు అంటూ దుష్ప్రచారం చేస్తున్నారు. అన్యాయం చేస్తే నిలదీస్తాం.. ఆదరిస్తే ప్రాణమిస్తాం. ఆది నుండి ఆదుకుంటున్న టీడీపీ గెలుపుకోసం ప్రాణాలిస్తాం. 2024 ఎన్నికల్లో టీడీపీని గెలిపించుకుంటాం. చంద్రన్నను ముఖ్యమంత్రిని చేస్తాం. దగా చేసిన జగన్ రెడ్డిని గద్దె దింపే వరకు శాంతించేదే లేదు. మాలల పంతం.. జగన్ రెడ్డి అంతం నినాదంతో పోరాడుతాం. ప్రతి మాల పల్లెలో తెలుగుదేశం పార్టీ జెండా ఎగరేస్తామన్నారు.

# రాష్ట్రంలో అరాచకపాలన

**- టీడీపీ సాంస్కృతిక విభాగం రాష్ట్ర అధ్యక్షుడు పంతగాని నరసింహప్రసాద్**



ఎప్పుడో అంతరించిపోయిన అంటరానితనాన్ని వెలుగులోకి తీసుకొచ్చిన ఘనుడు జగన్ రెడ్డి అని టీడీపీ నేత పంతగాని నరసింహప్రసాద్ అన్నారు. మంగళగిరిలోని టీడీపీ జాతీయ కార్యాలయం ఎన్టీఆర్ భవన్‌లో మంగళవారం జరిగిన మాలల ఆత్మీయ సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో అరాచకపాలన సాగుతోందన్నారు. నా పాటల ద్వారా జగన్ రెడ్డి అరాచకాలపై ప్రజలను చైతన్యం చేస్తూనే ఉంటానన్నారు. నాపై రైల్వే కోడూరు వైసీపీ ఎమ్మెల్యే దాడి చేసినప్పుడు నాకు అండగా చంద్రబాబు నాయుడు ఉన్నారన్నారు. శాసన సభలో తెదేపా జెండా ఎగురవేసేవరకు నిద్రపోనన్నారు.

చైతన్యరథం

## టీడీపీ వచ్చాకే సామాజిక న్యాయం

**గుంటూరు పార్లమెంటు అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే తెనాలి శ్రావణ్ కుమార్**



టీడీపీ వచ్చాకే సామాజిక న్యాయం సాధ్యమైందని మాజీ ఎమెల్యే తెనాలి శ్రావణ్ కుమార్ అన్నారు. మంగళగిరిలోని టీడీపీ జాతీయ కార్యాలయం ఎన్టీఆర్ భవన్‌లో మంగళవారం జరిగిన మాలల ఆత్మీయ సమావేశంలో ఆయన మాట్లాడుతూ మాలల పంతం-జగన్మోహన్ రెడ్డి పాలన అంతం అని ఉద్ఘాటించారు. బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి తెలుగుదేశం పార్టీ అన్నారు. పటేల్, పట్వారీ వ్యవస్థను రద్దు చేసి బలహీన వర్గాలకు న్యాయం చేసిన మహోన్నత వ్యక్తి ఎన్టీఆర్ అన్నారు. షెడ్యూల్ కులాలకు న్యాయం జరిగింది తెలుగుదేశం హయాంలోనే అన్నారు. ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ ద్వారా దళిత వాడల్లో మౌలిక సదుపాయాల ఘనత చంద్రన్నదే. బడుగు, బలహీన వర్గాలకు రాజకీయ అవకాశాలు కల్పించింది టీడీపీనే. టీడీపీ పాలనలోనే దళితులకు న్యాయం జరిగింది. దళిత ద్రోహి జగన్ రెడ్డి. బలహీన వర్గాలంటే జగన్మోహన్ రెడ్డికి చులకన భావం అన్నారు. నాలుగేళ్లుగా రాష్ట్రవ్యాప్తంగా దళితులపై దాడులు జరుగుతున్నాయి. దళితులంతా సంఘటితమవ్వాలి. టీడీపీని అధికారంలోకి తీసుకొచ్చి దళితుల సత్తా చాటుదాం. 19 పార్లమెంటు నియోజకవర్గాలు , 35 అసెంబ్లీ స్థానాల్లో గెలపోటములు ప్రభావితం చేసేది దళితులే.

## చంద్రబాబుని మళ్లీ ముఖ్యమంత్రిని చేద్దాం

**- ఎమ్మెల్యే డోలా బాల వీరాంజనేయ స్వామి**



చంద్రబాబునాయుడుని మళ్లీ ముఖ్యమంత్రిని చేయటమే తమ ఏకైక లక్ష్యమని కొండెపి ఎమ్మెల్యే డోలా బాల వీరాంజనేయ స్వామి పిలుపు ఇచ్చారు. మంగళగిరిలోని టీడీపీ జాతీయ కార్యాలయం ఎన్టీఆర్ భవన్‌లో మంగళవారం జరిగిన మాలల ఆత్మీయ సమావేశంలో అయన మాట్లాడుతూ చంద్రబాబుని నాలుగోసారి ముఖ్యమంత్రిని చేసేందుకు ముందుకు వచ్చిన వారందరికి ధన్యవాదాలు తెలుపుతున్నానన్నారు. సామాజిక భద్రత, సామాజిక న్యాయం ద్వారా పేదలను ఆదుకున్న ఏకైక వ్యక్తి ఎన్టీఆర్ అన్నారు. చంద్రబాబునాయుడు, లోకేష్ ఇద్దరూ తమ పక్కన కూర్చునే వ్యక్తి ఒక మాల ఒక మాదిగ ఉండేలా చూసుకొని సమన్యాయం చేస్తున్నారన్నారు. జగన్ రెడ్డి మేనమామ అని చెబుతూ కంసమామగా మారారన్నారు. మాలల పంతం జగన్ అంతం అన్నారు. మేధావులకు మాత్రమే సలహాదారు పదవులు ఇస్తామని జగన్ రెడ్డి అసెంబ్లీ సాక్షిగా అన్నారు. అంటే దళితుల్లో మేధావులు లేరా అని డోలా ప్రశ్నించారు. దళితుల గురించి చంద్రబాబు, లోకేష్ అనని మాటలను వక్రీకరించి చిత్రీకరించిన హీన చరిత్ర జగన్ రెడ్డిదన్నారు. 2014-15లో జీవో నెం. 25ని టీడీపీ సమర్ధవంతంగా అమలు చేస్తే జగన్ రెడ్డి తూట్లు పొడిచారన్నారు. మళ్లీ టీడీపీ అధికారంలోకి వస్తే సక్రమంగా అమలు చేస్తామన్నారు.

## టీడీపీతోనే మాలలు

**- మాజీ జడ్పీ చైర్మన్ జయరాజ్**



మాలలు టీడీపీతోనే ఉన్నారని మాజీ జడ్పీ చైర్మన్ జయరాజ్ అన్నారు. మంగళగిరిలోని టీడీపీ జాతీయ కార్యాలయం ఎన్టీఆర్ భవన్‌లో మంగళవారం జరిగిన మాలల ఆత్మీయ సమావేశంలో ఆయన మాట్లాడుతూ అంబేడ్కర్ రాజ్యాంగమే పునాదిగా నాడు అన్న ఎన్టీఆర్ నేడు నారా చంద్రబాబు దళితుల అభివృద్ధి కోసం కృషి చేశారన్నారు. చంద్రబాబు నాయుడు గెలుపుకోసం మాలలందరూ కృషిచేస్తారు. మాలల అభివృద్ధి టీడీపీతోనే సాధ్యం. మాలల ఆత్మీయ సమావేశానికి హాజరైన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు.

## చంద్రబాబుని గెలిపించుకోవాల్సిన బాధ్యత మాలలదే

**- జిల్లా పరిషత్ మాజీ చైర్ పర్సన్ కూచిపూడి విజయ**



రానున్న ఎన్నికల్లో చంద్రబాబు నాయుడిని గెలిపించుకోవాల్సిన బాధ్యత మాలలదేనని గుంటూరు జిల్లా పరిషత్ మాజీ చైర్ పర్సన్ కూచిపూడి విజయ అన్నారు. మంగళగిరిలోని టీడీపీ జాతీయ కార్యాలయం ఎన్టీఆర్ భవన్‌లో మంగళవారం జరిగిన మాలల ఆత్మీయ సమావేశంలో ఆమె మాట్లాడుతూ చంద్రబాబునాయుడు అమలు చేసిన సంక్షేమ పథకాల గురించి మాలలకు వివరించాలన్నారు. జగన్ రెడ్డిని గద్దె దించే బాధ్యత మాలలు తీసుకోవాలన్నారు.

## దళితుల శత్రువు జగన్‌రెడ్డి

**- మహాసేన రాజేష్**



ముఖ్యమంత్రి జగన్‌రెడ్డే మన శత్రువు అని దళితులు తెలుసుకోవాలని మహాసేన రాజేష్ అన్నారు. మంగళగిరిలోని టీడీపీ జాతీయ కార్యాలయం ఎన్టీఆర్ భవన్‌లో మంగళవారం జరిగిన మాలల ఆత్మీయ సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఇక్కడ వేలాదిగా హాజరైన జనాన్ని చూస్తుంటే ఇది మాలల సమావేశమా? మహానాడు మీటింగా అన్న అనుమానం కలుగుతోందన్నారు. మా శత్రువు జగన్ మోహన్ రెడ్డి అని మాలలు నినదించాల్సిన సమయం ఆసన్నమైందన్నారు. ఎవరు మన శత్రువు ఎవరు మన మిత్రువు అని తెలుసుకున్న జాతి అభివృద్ధి చెందుతుందన్నారు. సుబ్రమణ్యం అనే ఒక మాల వ్యక్తిని చంపి డోర్ డెలివరీ చేసిన అనంతబాబుకు పూల మాలల వేసిన జగన్ రెడ్డి మనవాడా? లేక సుబ్రమణ్యం కుటుంబానికి అండగా నిలబడిన చంద్రబాబు మన వాడా ఆలోచించుకోవాలన్నారు. బెస్ట్ అవైలబుల్ స్కూళ్ల ద్వారా మన పిల్లలకు కార్పొరేట్ విద్యనందించి, అంబేడ్కర్ విదేశీ విద్య ద్వారా ఫారిన్ చదువులు అందించి, కార్పొరేషన్ల ద్వారా ఉపాధి కల్పించ చంద్రబాబు మనవాడా? లేక వాటిని రద్దు చేసిన జగన్ రెడ్డి మనవాడా? డాక్టర్ సుధాకర్ హత్య దగ్గర నుంచి నిన్నటి కంతేరులో దళితులపై దాడి వరకు జగన్ రెడ్డే మన శత్రువు అని తెలుసుకోవాలన్నారు.

## టీడీపీకి తోడుగా నిలిచేది మాలలే

**- పూతలపట్టు ఇంఛార్జి కలికిరి మురళీ మోహన్**



టీడీపీకి ఎప్పుడూ తోడుగా నిలిచేది మాలలు, దళితులేనని పూతలపట్టు ఇంఛార్జి కలికిరి మురళీ మోహన్ అన్నారు. మంగళగిరిలోని టీడీపీ జాతీయ కార్యాలయం ఎన్టీఆర్ భవన్‌లో మంగళవారం జరిగిన మాలల ఆత్మీయ సమావేశంలో ఆయన మాట్లాడుతూ దేశ చరిత్రలో మాలల చరిత్ర గురించి రాయాలంటే పుస్తకాలు కూడా సరిపోవన్నారు. మాలలందరం తెలుగుదేశం పార్టీకి అంటిపెట్టుకుని ఉంటామన్నారు. మాలల ఓట్లను గంపగుత్తగా కొట్టేసుకుంటామంటే కుదరదు. వాడుపోతే వీడు.. వీడు పోతే వాడు వచ్చి మాలల్ని దగా చేస్తామంటూ చూస్తూ ఊరుకోం. పెద్దాయన మంచితనం కారణంగా ఇన్నాళ్లూ దళితులు మిన్నకుండిపోయాం. దళితుల ఓట్లను గంపగుత్తగా గుద్దించుకుని దళితుల్నే జగన్ రెడ్డి దగా చేస్తున్నారు. వందలాది సంవత్సరాల చరిత్ర కలిగిన దళితులు ఇంకా వెనుకబడే ఉన్నారు. వారి అభివృద్ధికి రాష్ట్రంలో ఆది నుండి అండగా నిలిచిన ఘనత చంద్రబాబుదే. అంబేద్కర్ తర్వాత దళితుల అభ్యున్నతి గురించి ఆలోచించిన నాయకుడు చంద్రబాబే. దళితులు కూలీలు కాదు.. సంపదలో భాగస్వామ్యం కల్పిస్తామన్న నాయకుడు చంద్రబాబు అన్నారు.

చైతన్యరథం

# నాలుగేళ్ల పాలనలో రాష్ట్రం 40 ఏళ్లు వెనక్కి

- టీడీపీ మినీ మ్యానిఫెస్టోను ప్రజలంతా స్వాగతిస్తున్నారు - 2024 తర్వాత రాష్ట్రంలో వైసీపీ జెండా దారం కూడా కనిపించదు

- ప్రజా చైతన్య యాత్రలో టీడీపీ నేతలు



వైసీపీ నాలుగేళ్ల పాలనలో రాష్ట్రం 40 ఏళ్లు వెనక్కి వెళ్లిందని, అన్ని వర్గాలు తీవ్రంగా నష్టపోయాయని టీడీపీ నేతలు అన్నారు. టీడీపీ మినీ మ్యానిఫెస్టోను ప్రజలకు మేలు చేసేలా రూపొందించామని ప్రజలంతా దీన్ని స్వాగతిస్తున్నారని అన్నారు. ప్రజా చైతన్య యాత్రలో భాగంగా మంగళవారం రాష్ట్రంలోని పలు నియోజకవర్గాల్లో టీడీపీ నేతలు భవిష్యత్తుకు గ్యారంటీ బస్సు యాత్రను చేపట్టారు. ఇందులో భాగంగా టీడీపీ మహానాడు వేదికగా ప్రకటించిన మినీ మేనిఫెస్టోపై ప్రజలకు వివరించారు.

మంగళవారం టీడీపీ నేతలు చేపట్టిన బస్సు యాత్ర వివరాలు ఈ విధంగా ఉన్నాయి.

**జోన్ 1 పరిధిలో :**

విశాఖపట్నం పార్లమెంట్ పరిధిలోని గాజువాకలో యాత్ర జరిగింది. ఉదయం 9:30 గం ములగాడ ఆంజనేయ స్వామి గుడి వద్ద పూజలు నిర్వహించి యాత్ర ప్రారంభించారు. అనంతరం గాజువాక డిపో దగ్గర డాక్టర్ అంబేద్కర్ విగ్రహానికి నేతలు పూలమాలవేసి డిపో ఎదురుగా మూసేసిన అన్నా క్యాంటీన్ వద్ద సెల్ఫీ తీసుకున్నారు. గంటలకు మరిడిమాంబ మండపం వద్ద గల వరద నీరు గడ్డ 40 కోట్ల నిధులతో ఆధునీకరణ చేసిన డ్రేన్ వద్ద సెల్ఫీ, 18 కోట్లతో హిందుస్థాన్ షిప్యార్డ్ నుంచి జింక్ వరకు రోడ్డు విస్తరణ , డబల్ రోడ్డు, డివైడర్ మధ్యలో సుందరీకరణ చేసిన (గత ప్రభుత్వంలో) వద్ద సెల్ఫీ తీసుకుని జగన్ కి చాలెంజ్ విసిరారు. అనంతరం మల్కాపురం మెయిన్ రోడ్డు ఆంజనేయస్వామి గుడి నుంచి మెయిన్ రోడ్డు మల్కాపురం జంక్షన్ వరకు భవిష్యత్తు గ్యారెంటీ మేనిఫెస్టో కరపత్రా పై ప్రచారం నిర్వహించారు.

అనంతరం నిర్వహించిన బహిరంగ సభలో మాజీ మంత్రి గంటా శ్రీనివాసరావు మాట్లాడుతూ.. జగన్ ఒక్క చాన్స్ అంటే ప్రజలు నమ్మి మోసపోయారు. నాలుగేళ్ల జగన్ పాలనలో ప్రజలు నరకం చవి చూసారు. జగన్ కు ప్రజలు ఇచ్చిన ఒక్క చాన్స్ అయిపోయింది. అందుకే ఎమ్మెల్సీ ఎన్నికల్లో టీడీపీ అభ్యర్థులను అఖండ మెజారిటీ తో గెలిపించారు. టీడీపీ మానిఫెస్టో తో వైసీపీ కి వణుకుపుడుతుంది. టీడీపీ మానిఫెస్టో ప్రజల గుండె చప్పుడు. స్టీల్ ప్లాంట్ ప్రయివేటికరణ కు వ్యతిరేకంగా పల్లా శ్రీనివాస్ ప్రాణ త్యాగానికి సిద్ధమయ్యారు. తొమ్మిది రోజుల పాటు పల్లా ఆమరణ నిరాహారదీక్ష చేసి చంద్రబాబు కోరికపై దీక్ష విరమించారు. గాజువాకలో పల్లా శ్రీనివాస్ ని ప్రజలు భారీ మెజారిటీతో గెలిపిస్తారని అన్నారు.

మాజీ ఎమ్మెల్యే కూన రవికుమార్ మాట్లాడుతూ.. ఏపీలో శాంతిభద్రతలు దిగజారిపోయాయి. ముఖ్యంగా విశాఖలో పరిస్థితులు దారుణంగా ఉన్నాయి. వైసీపీ ప్రభుత్వంలో పోలీసు వ్యవస్థ ప్రమాణాలు దిగజారిపోయాయి. అందుకే అధికార పార్టీ ఎంపీ ఫామిలీ కిడ్నాప్ కు గురయ్యింది. చంద్రబాబు సంపద సృష్టిస్తే, జగన్ రాష్ట్రంలో సంపద అంతా దోచుకుంటున్నారు. మంత్రి అమర్నాథ్ ను చూస్తుంటే జాలేస్తుంది. చంద్రబాబు, లోకేష్, టీడీపీ నేతలను తిట్టడానికి అమర్నాథ్ ను పరిమితం చేశారు. ఆయన శాఖలపై మంత్రి అమర్నాథ్ కు పట్టు లేదు. తప్పులు మీద తప్పులు చేస్తున్నారు కాబట్టే అధికారంలో ఉన్న వారు గన్ లు కావాలనుకుంటున్నారు. ప్రజల మద్దతున్న టీడీపీకి గన్ లు అవసరం లేదు. రాష్ట్రాన్ని కాపాడుకోవాలంటే జగన్ ని ఇంటికి పంపించాలి. ప్రజలకు భవిష్యత్ ఉండాలంటే చంద్రబాబు మళ్ళీ అధికారంలోకి రావాలని కూన రవికుమార్ అన్నారు.

మాజీ మంత్రి బండారు సత్యనారాయణ మూర్తి మాట్లాడుతూ.. భూ కబ్జాలకు పాల్పడుతున్న వారికి, ఇసుక దోపిడీ దారులకు, గంజాయి స్మగ్లర్లకు, కిడ్నాప్ లు చేసే వారికి, బ్లాక్ టికెట్ అమ్మే వారికి, గంగవరం పోర్ట్ తక్కువ ధరకు కొట్టేసిన అదానీ లాంటి వారికి జగనన్నే భవిష్యత్. అంతేగాని వైసీపీ పాలనలో ప్రజలకు భవిష్యత్ లేదు విశాఖ రాజధాని అని చెప్పిన జగన్ ఏం చేశాడు ? మేం కట్టిన ఫ్లయ్ ఓవర్ ను ప్రారంభించారు. మేం శంఖుస్థాపన చేసిన భోగాపురం ఎయిర్పోర్టుకు మళ్ళీ శంఖుస్థాపన చేశారు. రాజధాని పేరుతో జగన్ విశాఖలో దశపల్లా, హయగ్రీవ, ఎన్.సీసీ, కార్తీకవనం, బే పార్క్ భూములు రామానాయుడు భూములు కొట్టేశారు. టీడీపీ అధికారంలోకి వస్తేనే ప్రజలకు భవిష్యత్ అని బండారు సత్యనారాయణ మూర్తి అన్నారు.

తెలుగు మహిళా రాష్ట్ర అధ్యక్షురాలు వంగలపూడి అనిత మాట్లాడుతూ.. విశాఖలో పరిస్థితులు మారిపోయాయి. శాంతిభద్రతలు లోపించడం వల్లే వైసీపీ నేతలు గన్ లైసెన్స్ కు అప్లయ్ చేసుకున్నారు. అధికార పార్టీలో ఫుల్ సెక్యూరిటీ ఉన్న మంత్రి అమర్నాథ్, ఎంపీ ఎంవీవీలకు గన్‌లు ఎందుకు ? వైసీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత వాస్తవానికి ప్రజలకు, ప్రతిపక్ష నేతలకు రక్షణ లేదు. వైసీపీ గూండాల నుంచి ముప్పు ఉన్న వారికివ్వాలని గన్ లైసెన్సులు ఇవ్వాని అనిత అన్నారు.

విశాఖ జిల్లా పార్లమెంట్ అధ్యక్షఉలు పల్లా శ్రీనివాస్ మాట్లాడుతూ.. నేను ఎమ్మెల్యే గా వున్నప్పుడు ప్రజల కోసం టోల్ గేట్ తీయించాను. మామూళ్ల కోసం ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి మళ్ళీ టోల్ గేట్ పెట్టించారు. హౌస్ కమిటీకి సంబంధించి టీడీపీ హయాంలో బాధితులకు పట్టాలు ఇచ్చాం. వైసీపీ అధికారంలోకి వచ్చిన వాటిని ప్రక్కనబెట్టి నాలుగేళ్ళ తర్వాత వైసీపీ వాళ్ళు పట్టాలిచ్చారు. గంగవరం నిర్వాసితుల సమస్య పరిష్కరించకపోవడతో బాధితులు రోజూ ఆందోళన చేస్తున్నారని అన్నారు.

ఈ కార్యక్రమంలో అనకాపల్లి అధ్యక్షులు బుద్ధ నాగ జగదీశ్వరరావు,ఎమ్మెల్సీ దువ్వారపు రామారావు, ఎమ్మెల్సీ శ్రీ వేపాడ చిరంజీవి రావు, దక్షిణ నియోజవర్గం ఇంచార్జ్ గండి బాబ్జి,

15లో



# నాలుగేళ్ల పాలనలో రాష్ట్రం 40 ఏళ్లు వెనక్కి

14లో పేజీ తరువాయి



అనకాపల్లి నియోజవర్గం ఇంచార్జ్ పీల గోవింద సత్యనారాయణ,ఎస్ కోట నియోజవర్గం ఇంచార్జ్ కోళ్ల లలిత కుమారి, మాడుగుల నియోజవర్గం ఇంచార్జి పీ వీ జి కుమార్, యలమంచిలి నియోజవర్గం ఇంచార్జ్ ప్రగాఢ నాగేశ్వరావు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎండీ నజీర్. జీవీఎంసీ ఫ్లోర్ లీడర్ పీల శ్రీనివాసరావు, రాష్ట్ర కమిటీ నాయకులు బొండా జగన్ ,కార్పొరేటర్ల గంధం శ్రీనివాసరావు, పళ్ళ శ్రీనివాస్, గొలిగని వీరరావ్ బుజ్జి,మొల్లి ముత్యాలు, రావు, ప్రసాదుల శ్రీనివాసరావు, రాజమండ్రి నారాయణ, సేనాపతి శంకర్రావు, పులి రమణారెడ్డి, మదం శెట్టి నీలా లబాబు, తోట రత్నం, తదితరులు పాల్గొన్నారు.

**జోన్-2 పరిధిలో :**

తూర్పుగోదావరి జిల్లా నిడదవోలు పట్టణం నుండి పెరవలి మండలం ముక్కామల, ఖండవల్లి, అన్నవరప్పాడుల మీదుగా పెరవలి వరకూ యాత్ర సాగింది. ముక్కామల గ్రామంలో రచ్చబండ నిర్వహించి ప్రజా సమస్యలపై నేతలు చర్చించారు. ఈ సందర్భంగా నిడదవోలు నియోజకవర్గ టిడిపి ఇంఛార్జి బూరుగుపల్లి శేషారావు అధ్యక్షతన జరిగిన సభలో టిడిపి పొలిట్ బ్యూరో సభ్యులు, మాజీ మంత్రి పితాని సత్యనారాయణ మాట్లాడుతూ వైసీపీ పాలనలో వేధింపులే ఆయుధంగా అందరినీ వేధిస్తున్నారని అన్నారు. మీడియా స్వేచ్ఛకు సంకెళ్ళు వేస్తున్నారని, చివరికి ఈనాడు రామోజీరావుపై కూడా అక్రమ కేసులు పెట్టి జగన్ ప్రభుత్వం వేధిస్తుందన్నారు. రాజధాని లేని రాష్ట్రం ఈ దేశంలో ఏదైనా ఉందంటే అది ఆంధ్రప్రదేశ్ అని చెప్పారు. 2014లో రాష్ట్ర విభజన జరిగినపుడు చంద్రబాబు వంటి అనుభవశాలి అవసరమని టిడిపికి ప్రజలు అధికారం ఇచ్చారని గుర్తు చేశారు. గత ఎన్నికలలో ఒక్క ఛాన్స్ అని ప్రజల్ని మభ్యపెట్టి అధికారంలోకి వచ్చిన జగన్ రెడ్డి ఈ నాలుగేళ్లలో ఏపీని సర్వనాశనం చేశాడని అయన ఆగ్రహం వ్యక్తం చేశారు. తిరిగి రాష్ట్రాన్ని బాగు చేసుకోవాలంటే చంద్రబాబు పాలన రావాలని ప్రజలు ఎదురు చూస్తున్నారని ఆయన అన్నారు. రాష్ట్రంలో ఇసుక, మద్యం మాఫియాలు రాజ్యమేలుతున్నాయని ఆయన ధ్వజమెత్తారు. ఇ ట ు వ ం టి

తరుణంలో చంద్రబాబు ప్రవేశపెట్టిన మినీ మేనిఫెస్టోను ఇంటింటికీ తీసుకువెళ్ళి ప్రజలకు వివరించాలని పితాని పిలుపునిచ్చారు.

టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి, పాలకొల్లు ఎమ్మెల్యే నిమ్మల రామానాయుడు మాట్లాడుతూ పేదలకు, పెత్తందార్లకు మధ్య యుద్ధం జరుగుతుందని జగన్ చెప్పడాన్ని ఎద్దేవా చేశారు. దేశంలోనే అత్యంత ధనవంతుడైన ముఖ్యమంత్రి జగన్ రెడ్డి అని ఆయన ఆరోపించారు. ఇది చూస్తేనే పెత్తందారు ఎవరో స్పష్టమవుతుందన్నారు. తాడేపల్లి ప్యాలెస్, ఇడుపులపాయ ఎస్టేట్, హైదరాబాద్ లోటస్ పాండ్, బెంగళూరు ఎలహంక ప్యాలెస్ లున్న జగన్ పేదవాడా అని ఆయన ప్రశ్నించారు. జగన్ దోచుకుని దాచుకున్న సొమ్మంతా ఇడుపులపాయ నేలమాళిగల్లో దాగి ఉందని ఆయన చెప్పారు. టిడిపి అధికారంలోకి వచ్చాక ఆ నేలమాళిగలు బద్దలు కొట్టి పేదలకు సంక్షేమం పంచుతామని చెప్పారు. టిడిపి సారధ్యంలోనే బాలయోగి లోకసభ స్పీకర్ అయ్యారని, ప్రతిభాభారతి శాసనసభ స్పీకర్ అయ్యారని గుర్తు చేశారు. దళితులను చంపి డోర్ డెలివరీ చేస్తున్న దండుకు నాయకత్వం వహిస్తున్న జగన్ రెడ్డికి దళితుల పేరెత్తే అర్హత లేదన్నారు. దళిత ద్రోహి జగన్ రెడ్డి అని ఆయన మండిపడ్డారు. బిసిలకు స్థానిక సంస్థల ఎన్నికలలో టిడిపి 33 శాతం రిజర్వేషన్లు కల్పిస్తే జగన్ పాలనలో అది 24 శాతానికి వచ్చిందన్నారు. దీనివల్ల 16 వేల మంది బిసిలు స్థానిక సంస్థల పదవులు కోల్పోయారని మండిపడ్డారు. ఈ నాలుగేళ్లలో సంక్షేమ పథకాలకు 2 లక్షల కోట్ల రూపాయలు బటన్ నొక్కి పంచానని జగన్ చెబుతున్నారని, మరి కేంద్రం నుండి ఎస్సీ, బిసిల కోసం కేంద్రం నుండి 9 లక్షల కోట్లు వచ్చాయని, ఇందులో 7 లక్షల కోట్లు ఎక్కడికి పోయాయని నిలదీశారు.

రాజమండ్రి టిడిపి పార్లమెంట్ అధ్యక్షులు, మాజీ మంత్రి కెఎస్ జవహర్ మాట్లాడుతూ రాష్ట్రంలో జగన్ పాలనలో అరాచకాలను వివరించారు. దళితులు నా మేనమామలు అని చెప్పిన జగన్ ఆ దళితులనే దోచుకుంటున్నారని మండిపడ్డారు. ఐదుగురు దళితులకు జగన్ మంత్రి పదవులిచ్చారని అందరూ ఆనందపడితే ఒక్క మంత్రి కూడా దళితుల సంక్షేమం గురించి పట్టించుకోవడం లేదన్నారు. దళితులకు సంబంధించిన 27 పథకాలను జగన్ రద్దు చేస్తే ఒక్క దళిత మంత్రీ నోరు మెదపలేదని మండిపడ్డారు.

టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు, మాజీ మంత్రి గొల్లపల్లి సూర్యారావు మాట్లాడుతూ రాష్ట్రంలో జగనాసుర పాలనను అంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ రాక్షసుడి పాలనలో ప్రజల ప్రాణాలకు రక్షణ కరువైందన్నారు. వైసీపీ పాలనకు చరమగీతం పాడేందుకు చంద్రబాబు, లోకేష్ సాగిస్తున్న పోరాటానికి పసుపు సైన్యం అండగా నిలిచి పోరాడడం అభినందనీయమని అన్నారు. ఏలూరు జిల్లా టిడిపి అధ్యక్షులు గన్ని వీరాంజనేయులు మాట్లాడుతూ టిడిపి మినీ మేనిఫెస్టోతో వైసీపీ గుండెల్లో రైళ్ళు పరుగెడుతున్నాయన్నారు. ఈ మినీ మేనిఫెస్టోను ఇంటింటికీ తీసుకువెళ్ళి ప్రజలకు వివరించి చంద్రన్నను సిఎం చేసుకుందామని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పశ్చిమ గోదావరి జిల్లా టిడిపి అధ్యక్షురాలు తోట సీతారామలక్ష్మి, మాజీ ఎమ్మెల్యేలు ఆరిమిల్లి రాధాకృష్ణ, పెందుర్తి వెంకటేష్, టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, గోపాలపురం ఇంఛార్జి మద్దిపాటి వెంకటరాజు, టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శులు ఆదిరెడ్డి శ్రీనివాస్, శిష్టా లోహిత్, బొడ్డు వెంకటరమణ చౌదరి, డొక్కా నాథ్ బాబు, డిసిఎంఎస్ మాజీ ఛైర్మన్ భూపతిరాజు రవివర్మ, టిడిపి జోన్-2 మీడియా కో ఆర్డినేటర్ బోళ్ళ సతీష్ బాబు, తెలుగురైతు పశ్చిమ గోదావరి జిల్లా అధ్యక్షులు పాతూరి రామప్రసాద్ చౌదరి, నిడదవోలు నియోజకవర్గ టిడిపి నాయకులు జజ్జవరపు భాస్కరరావు, కొమ్మిన వెంకటేశ్వరరావు, వెలగల సూర్యారావు, బొడ్డు రాజు, బైపే రాజేశ్వరరావు, దుద్దుపూడి బ్రహ్మం, నల్లాకుల వెంకటేశ్వర రావు, తెలుగుమహిళ నాయకులు నల్లారి పుష్పావతి,

16లో





# నాలుగేళ్ల పాలనలో రాష్ట్రం 40 ఏళ్లు వెనక్కి

15లో పేజి తరువాయి

యాకా లక్ష్మి, ఫాతిమా, దేవి తదితరులు పాల్గొన్నారు.

**జోన్ -3 పరిధిలో :**

మాచర్ల నియోజకవర్గ ఇంచార్జి జూలకంటి బ్రహ్మానంద రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన బస్సు యాత్ర కు వేలాది మంది కార్యకర్తలు ఎదురెల్లి ఘనంగా స్వాగతం పలికారు. కారంపూడి మండలం పేటసన్నేగండ్ల గ్రామం నుంచి బస్సుయాత్ర ఉదయం 11 గంటలకు 1500 మందితో ప్రారంభం అయిన కార్యక్రమం సాయంత్రం 8 గంటల వరకు దాదాపు 50 కిలో మీటర్లు భారీ ర్యాలీ నిర్వహించారు. ర్యాలీ ముగిసేసరికి దాదాపు ర్యాలీలో సుమారు 3000 మంది కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు. అమ్మవారి దేవాలయంలో పూజలు నిర్వహించి యాత్ర ప్రారంభించారు. అనంతరం అడిగొప్పల సమీపంలో ఉన్న గ్రామంలో వైసిపి నాయకులు చేస్తున్న అక్రమ మైనింగ్ ను సందర్శించారు. గత టిడిపి హయాంలో నిర్మించిన మార్కెట్ యార్డ్ ను సందర్శించారు. రాత్రి దుర్గి మండలం దుర్గి గ్రామంలో రచ్చబండ కార్యక్రమం నిర్వహించారు. బస్సు యాత్ర సందర్భంగా మాచర్ల నియోజకవర్గంలో టిడిపి నాయకులు, కార్యకర్తల్లో నూతన ఉత్సాహం నెలకొల్పారు. రాష్ట్ర నాయకులు ఇచ్చిన సందేశంతో కార్యకర్తలకు కొత్త ధైర్యాన్ని ఇచ్చారు. అదేవిధంగా అధికార పార్టీ ఎమ్మెల్యే చేసే అరాచకాలను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యేలు జీవి ఆంజనేయులు, ప్రత్తిపాటి పుల్లారావు, కన్నా లక్ష్మీ నారాయణ, అలపాటి రాజేంద్ర ప్రసాద్, యరపతినేని శ్రీనివాసరావు, కొమ్మాలపాటి శ్రీధర్, పోలిట్ బ్యూరో సభ్యులు వర్ల రామయ్య, మొహమ్మద్ నజీర్, రాష్ట్ర నాయకులు గుంటుపల్లి నాగేశ్వరరావు, గోనుగుంట్ల కోటేశ్వరరావు, దారు నాయక్, నాల్లపాటి రాము, కనుమూరి బాజీ, మానుకోంద శివప్రసాద్ , తాల్ల వెంకటేష్ యాదవ్, గుంటూరు జిల్లా తెలుగు యువత అధ్యక్షులు రావిపాటి సాయికృష్ణ, నరసరావుపేట తెలుగు యువత అధ్యక్షులు కుమ్మేత కోటి రెడ్డి, టి.ఎన్.ఎస్.ఎఫ్ అధ్యక్షులు కూరపాటి హనుమంతరావు, ఎస్సీ సెల్ అధ్యక్షులు సాతులూరి కుమార్, బిసి సెల్ అధ్యక్షులు మున్నా రాంబాబు, రాష్ట్ర తెలుగు యువత నాయకులు కుర్రి శివారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

**జోన్ - 4 పరిధిలో**

కావలి నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్ మాలేపాటి సుబ్బానాయుడు ఆధ్వర్యంలో యాత్ర నిర్వహించారు. ముందుగా కావలి పట్టణ ట్రంకు రోడ్డులోని స్వర్గీయ నందమూరి తారక రామారావు గారి విగ్రహానికి గజమాలలు వేసి ఘనమైన నివాళి అర్పించారు. అనంతరం కావలి పట్టణ పెద్దపావని రోడ్డులోని రైల్వే ట్రాక్ పైన నిలిచిపోయిన బ్రిడ్జి నిర్మాణాన్ని పరిశీలించి నేతలు సెల్ఫీ దిగి జగన్ కి సవాల్ విసిరారు. మద్దూరుపాడు 1వ వార్డు నందు గత తెలుగుదేశం ప్రభుత్వంలో నిర్మించబడినటువంటి టిడ్కో గృహాల వద్ద టీడీపీ నేతలు సెల్ఫీ దిగారు. సాయంత్రానికి యాత్ర కావలి రూరల్ మండలం, అన్నగారిపాలెం పంచాయితీ, ఒట్టూరు గ్రామం పొట్టమ్మ దేవస్థానం వద్దకు చేరుకుంది. ఈ సందర్భంగా దేవాలయంలో తెలుగుదేశం పార్టీ శ్రేణులు ప్రత్యేక పూజలు నిర్వహించారు.

**జోన్ 5 పరిధిలో:**

అనంతపురం పార్లమెంట్ పరిధిలో మొదటి రోజు బస్సు యాత్ర నియోజకవర్గ ఇంచార్జీ ఆధ్వర్యంలో ఉదయం 11.30 గంటలకు శీగలపల్లి గ్రామం నుంచి ప్రారంభించారు. అనంతరం టీడీపీ నేతలు మధ్యాహ్నం మహిళలతో సమావేశం నిర్వహించారు. అనంతరం కందుర్పి పట్టణంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసిన అనంతరం స్థానిక మహిళలు, రైతులతో సమావేశం నిర్వహించారు. అనంతరం చెరువుకట్టా దగ్గర బహిరంగ సభ 1500 మంది సభలో పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ఇంచార్జి ఎం.ఉమా మహేశ్వర నాయుడు, పార్లమెంట్ పార్టీ అధ్యక్షులు కాలవ శ్రీనివాసులు (అనంతపురం), బి.కె.పార్థసారధి (హిందూపురం) మాజి మంత్రులు పరిటాల సునీత, పల్లె రఘునాథ రెడ్డి, ఉరవకొండ ఎం.ఎల్.ఏ పయ్యావుల కేశవ్, ఎం.ఎల్.సి బి.టి.నాయుడు, అలం నరసా నాయుడు, ఎం.కేశవ రెడ్డి, మాజి గ్రంధాలయ చైర్మన్ జె.గౌస్ మోద్దిన్, రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కె.రామ మోహన్, మాజీ మేయర్ స్వరూప, కళ్యాణదుర్గం మాజీ ఎం.ఎల్.ఏ వి.హనుమంతరాయ చౌదరి, రాష్ట్ర కార్యదర్శి జి.వెంకట శివుదు యాదవ్ గార్లతో పాటు క్లస్టర్ ఇంచార్జీలు, యొనిట్ ఇంచార్జిలు, ముఖ్య నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.















చైతన్యరథం

https://www.telugudesam.org/

# దగాపడ్డ దళితుడా మేలుకో...

## ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ నిధులు

చంద్రన్న : రూ.46 వేల కోట్లతో అభివృద్ధి కార్యక్రమాలు అమలు (92 శాతం వ్యయం)

జగన్ : రూ.33 వేల కోట్లు నిధులు దారిమళ్లింపు. (50 శాతం వ్యయం)

నష్టం: దళిత సాధికారతపై వేటు




## భూమి కొనుగోలు పథకం

చంద్రన్న: 5,386 ఎకరాలు కొని దళితులకు పంపిణీ.

జగన్ : 12 వేల ఎకరాల అసైన్డ్ భూములు దళితుల నుండి బలవంతపు స్వాధీనం.

నష్టం : భూమి కోల్పోయి రోజువారి కూలీలుగా మారిన దళితులు





## దళితులపై దాడులు

చంద్రన్న : పున్నయ్య కమిటీ 42 సిఫారసులు అమలు.

జగన్ : 6 వేలకు పైగా దళితులపై దాడులు. 64 మంది హత్య

నష్టం : చట్టబద్ధ హక్కులు కోల్పోయిన దళితులు



## బెస్ట్ అవైలబుల్ స్కూళ్లు

చంద్రన్న : 2015 నుంచి 2019 వరకు 15,520 మంది ఎస్సీ ఎస్టీ విద్యార్థులకు కార్పొరేట్ విద్యతో లబ్ధి

జగన్ : పథకం రద్దు

నష్టం : దళిత పిల్లలకు దూరమైన కార్పొరేట్ విద్య.



## అంబేద్కర్ విదేశీ విద్య

చంద్రన్న : 440 మంది

జగన్ : 4 ఏళ్లలో 16 మంది మాత్రమే.

నష్టం : డాలర్ల సంపాదించే అవకాశం కోల్పోయిన దళితులు బిడ్డలు - అంబేద్కర్ పేరు తొలగించి జగనన్న విదేశీ విద్యగా మార్పు చేశాడు.



## దళిత వాడల్లో రోడ్లు

చంద్రన్న : దళితవాడల్లో 5,476 కి.మీ రోడ్లు

జగన్ : 4 ఏళ్లలో కిలోమీటర్ కూడా వేయలేదు

నష్టం : మురికి కూపాలుగా మారిన దళిత పల్లెల రోడ్లు

## ఎస్సీ కార్పొరేషన్లు

చంద్రన్న : 4 లక్షల మందికి స్వయం ఉపాధిలోన్లు

జగన్ : 4 ఏళ్లలో 4గురికి కూడా లోన్లు ఇవ్వలేదు

నష్టం : స్వయం ఉపాధి కోల్పోయిన దళిత యువత

# జగన్ రెడ్డి రాష్ట్రాన్ని రావణకాష్టంగా మార్చాడు

**- తెలుగు మహిళా అధికార ప్రతినిధి యార్లగడ్డ సుచిత్ర**



**విజయవాడ (చైతన్యరథం):** జగన్‌రెడ్డి పాలనలో రాష్ట్రం రావణకాష్టంగా తయారైందని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర తెలుగు మహిళా అధికార ప్రతినిధి యార్లగడ్డ సుచిత్ర విమర్శించారు. మంగళవారం జిల్లా టీడీపీ పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా విలేకర్లతో యార్లగడ్డ సుచిత్ర మాట్లాడుతూ జగన్ రెడ్డి ముఖ్యమంత్రి అయిన నాటి నుండి రాష్ట్రంలో అరాచక పాలన సాగుతుందని, పేద,మధ్య తరగతి వారిపై దౌర్జన్యాలు హత్యలు, అత్యాచారాలు, భూకాబ్జాలు ఎక్కువైపోయాయని, గంజాయికి, డ్రగ్స్‌కి అడ్డాగా రాష్ట్రం మారిపోయింది ఆరోపించారు. గంజాయికి, డ్రగ్స్‌కి యువత బానిసలై పెడదారి పట్టరాని, వీటిని అరికట్టడంలో పోలీసు వ్యవస్థ వైఫల్యం చెందిందన్నారు. రాష్ట్రంలో పోలీసు వ్యవస్థ అధికార పార్టీకి సహకరించడం వల్ల వైసీపీ నాయకులు బరితెగించి ప్రవర్తిస్తున్నారని విమర్శించారు. ఈ మంత్రులు శాసనసభ్యులు దోచుకోవడం పైనే శ్రద్ధ పెట్టారన్నారు. 10 సంవత్సరాల బాలుడిని, మైనర్ బాలికలను కూడా ఈ వైసీపీ గుండాలు వదలడం లేదన్నారు. ఇన్ని అరాచకాలు జరుగు తున్న ముఖ్యమంత్రి జగన్ రెడ్డి స్పందించకపోవడం విచారకరమన్నారు. రాష్ట్రంలో వైసీపీ నాయకుల అధికార, భూదాహానికి పేద మధ్య తరగతి ప్రజలు బలి అవుతున్నారు అన్నారు. సొంత పార్టీ ఎంపీ కే రక్షణ ఇవ్వలేని జగన్ రెడ్డి రాష్ట్ర ప్రజలకు ఎటువంటి భరోసా కల్పిస్తాడని ప్రశ్నించారు. ఉత్తుత్తి బటన్ నొక్కుడు కార్యక్రమాలతో ప్రజలను జగన్‌రెడ్డి మోసం చేస్తున్నాడు అన్నారు. పేద ప్రజలకు 10 రూపాయలు ఇచ్చి 100 రూపాయలు దోచుకుంటున్న దోపిడీదారుడు జగన్ రెడ్డి అన్నారు. రాష్ట్రాన్ని అప్పులు ఆంధ్ర ప్రదేశ్‌గా తయారుచేసిన ఘనత జగన్‌రెడ్డికే దక్కిందన్నారు. జగన్ రెడ్డికి, వైసిపి నాయకులకు రోజులు దగ్గర పడ్డాయని, ఒకపక్క యువగళం పాదయాత్రతో నారా లోకేష్ ప్రజల నీరాజనాలు పొందుతున్నారని, మరొక పక్క మీ భవిష్యత్తుకి గ్యారంటీ కార్యక్రమంతో చంద్రబాబు ప్రజలను చైతన్య వంతులు చేస్తున్నారని, ఇది చూసి జగన్ రెడ్డికి భయం పట్టుకుందన్నారు. వైసీపీ నాయకులు చేస్తున్న తప్పులకు మూల్యం చెల్లించుకునే రోజు దగ్గర లోనే ఉందని హెచ్చరించారు. రాష్ట్రాన్ని కాపాడుకోవాలంటే చంద్రబాబు అవసరం ఎంతైనా ఉందని, రాబోవు రోజుల్లో సైకో పోవాలి- సైకిల్ రావాలి అనే నినాదంతో జగన్ రెడ్డిని రాష్ట్రం నుండి తరిమికొట్టాలని ప్రజలను కోరారు.

## నెల్లూరు వైసీపీ బ్యాచ్‌కు వణుకు పుట్టిస్తున్న యువగళం పాదయాత్ర



యువగళం పాదయాత్రలో నారా లోకేశ్ రాష్ట్ర అభివృద్ధిపై సంధిస్తున్న ప్రశ్నలకు సమాధానం చెప్పలేక అధికార పార్టీ నేతల వెన్నులో వణుకు మొదలైంది. పాదయాత్ర జిల్లాలో ప్రవేశించిన నాటి నుండి.. వైసీపీ నేతలకు నిద్ర కరువైంది. ఎలాగైన పాదయాత్రకు ఇబ్బందులు పెట్టాలని ప్రయత్నిస్తుంటే.. ప్రజలు స్వచ్ఛందంగా తరలివచ్చి.. లక్షలాది మంది సంఘీభావం తెలియజేస్తున్నారన్నారు. సమస్యలు చెప్పుకుంటూ బోరుమంటున్నారు. అలాంటి వారికి నారాలోకేశ్ అందిస్తున్న భరోసా చూసి వైసీపీ నేతలకు ఏడుపొక్కటే తక్కువ అన్న పరిస్థితి నెలకొందని.. రాష్ట తెలుగుదేశం పార్టీ బీసీ ఫెడరేషన్ ప్రధాన కార్యదర్శి వీరంకి వెంకట గురుమూర్తి పేర్కొన్నారు. నెల్లూరు జిల్లా బీసీ అధ్యక్షులు కప్పిరి శ్రీనివాస్ ఆధ్వర్యంలో బీసీ నేతల ఆత్మీయ సమావేశం నిర్వహించారు. నారా లోకేశ్ పాదయాత్ర ప్రారంభమైనప్పటి నుండి జిల్లాలోని అధికార పార్టీ నాయకులు పిచ్చిపట్టినట్లు వ్యవహరిస్తున్నారు. మాజీ మంత్రి అనిల్ లోకేశ్ పాదయాత్రకు ప్రజల నుండి వస్తున్న అదరణ చూసి భయపడుతున్నారు. నెల్లూరు తెలుగుదేశం పార్టీ నేతల సత్తా ఏంటో.. లోకేశ్ పాదయాత్రను విజవంతం చేయడం ద్వారా వైసీపీ పెయిడ్ బ్యాచ్‌కు తెలియజేస్తామని పేర్కొన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర తెలుగుదేశం పార్టీ బిసి సోషల్ మీడియా కన్వీనర్ గంజాం రాఘవేంద్ర, రాష్ట్ర నాయకులు పి ఎల్ రావు, అన్నం దయాకర్ గౌడ్, ఖాదర్ బాషా, గురుస్వామి, సాధికార సమితి నూర్ భాషా దూదేకుల నెల్లూరు పార్లమెంట్ కన్వీనర్ షేక్ సుభాన్ భాషా, గంధం అంకయ్య, ఉప్పు భాస్కర్, సాధికార సమితి కన్వీనర్లు, మహిళలు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## డ్రైనేజీ పనులను పరిశీలించడం తప్పా: మహ్మద్ నసీర్

**గూంటూరు (చైతన్యరథం):** గుంటూరు జిల్లా తూర్పు నియోజకవర్గం 10వ డివిజన్‌లో క్రిష్టియన్ సమాధుల వద్ద జరుగుతున్న నాణ్యతలేని అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులను, రోడ్ల యొక్క అధ్వానస్థితిని పరిశీలిస్తున్న తెలుగుదేశం పార్టీ ఇన్‌ఛార్జ్ మహ్మద్ నసీర్‌ను అక్రమంగా అరెస్టు చేశారు. వైసీపీ ఎమ్మెల్యే ముస్తఫా అధికారం ఉపయోగించి పోలీస్‌లను అడ్డుపెట్టుకొని అక్రమంగా అరెస్ట్ చేయడం హేయమైన చర్య అని రోడ్లు బాగుపడేదాకా మా నిరసన కార్యక్రమం ఆగదని ఆయన వైసీపీ ప్రభుత్వంపై మహ్మద్ నసీర్ మండిపడ్డారు.







## ఎన్టీఆర్ నూతన విగ్రహాని ప్రతిష్ఠించిన మాజీ మంత్రి కొల్లు



**గుడివాడ (చైతన్యరథం):** కృష్ణ జిల్లా గుడివాడ నియోజకవర్గం, నందివాడ మండలం, తుమ్మలపల్లి గ్రామంలో అన్న నందమూరి తారక రామారావు నుతన విగ్రహ ఆవిష్కరణ పాల్గొన్న మాజీ మంత్రి పొలిట్ బ్యూరో సభ్యులు కొల్లు రవీంద్ర







## అగ్రిగోల్డ్ బాధితులకు సత్వరమే డిపాజిట్లు చెల్లించాలి: మాజీ ఎమ్మెల్యే కొండబాబు

అగ్రిగోల్డ్ బాధితులకు సత్వరమే డిపాజిట్లు చెల్లించి రక్షించాలని డిమాండ్ చేస్తూ అగ్రిగోల్డ్ కస్టమర్స్, ఏజెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కాకినాడ గాంధీభవన్ నందు నిర్వహించిన రాజకీయ పార్టీల ప్రజా సంఘాల రౌండ్ టేబుల్ సమావేశంలో పాల్గొన్న కాకినాడ సిటీ మాజీ శాసనసభ్యులు వనమాడి కొండబాబు



# సమస్యల పరిష్కార వేదిక పల్లెనిద్ర

▼ టీడీపీ నేతలు జివి ఆంజనేయులు, డాక్టర్ చదలవాడ అరవిందబాబు

**నరసరావుపేట(చైతన్యరథం):** ప్రజా సమస్యల పరిష్కార వేదికగా పల్లెనిద్ర కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు పల్నాడు జిల్లా పార్టీ అధ్యక్షులు జీ.వి ఆంజనేయులు, నరసరావుపేట నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జ్ డా.చదలవాడ అరవిందబాబు అన్నారు. టీడీపీ జాతీయ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్ర బాబు నాయుడు పిలుపు మేరకు 'భవిష్యత్‌కు గ్యారెంటీ' కార్యక్రమంలో భాగంగా నరసరావుపేట మండలంలోని ములకలూరు గ్రామంలో సోమవారం వారు పల్లెనిద్ర కార్యక్రమాన్ని నిర్వహించారు. నరసరావుపేట పట్టణం నుంచి భారీ వాహనాల ర్యాలీగా ములకలూరు గ్రామానికి తరలివెళ్లారు. స్థానిక టీడీపీ నాయకులు వారికి ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గతంలో టీడీపీ హయంలో ప్రభుత్వ సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు ఏ విధంగా జరిగాయి, భవిష్యత్‌లో టీడీపీ మేనిఫెస్టోను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు భవిష్యత్‌కు గ్యారెంటీ దోహదపడు తోందని అన్నారు. నాలుగేళ్ల వైసీపీ పాలనతో ప్రజలకు ఒరిగిందేమి లేదని విమర్శించారు. అధిక ధరలు, వివిధ రకాల పన్నుల భారంతో ప్రజలు విసిగి పోయారన్నారు. ఇంటింటికి వెళ్లి టీడీపీ అధికారం



లోకి వస్తే ప్రవేశపెట్టబోయే పథకాల గురించి ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

# టీడీపీ అధికారంలోకి వస్తే పేదలను ధనికులుగా చేస్తాం

▼ టిడిపి జాతీయ కోశాధికారి, మాజీ ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ తాతయ్య

**జగ్గయ్యపేట(చైతన్యరథం):** ప్రతి ఒక్కరికి తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రాగానే పూర్ టు రిచ్ కార్యక్రమంతో పేదలందరినీ ధనికులుగా చేస్తామని, అందుకు భరోసా ఇచ్చేందుకే భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమంమని టిడిపి జాతీయ కోశాధికారి, మాజీ ఎమ్మెల్యే శ్రీ శ్రీరాం రాజగోపాల్ తాతయ్య అన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా జగ్గయ్యపేట పట్టణం 12వ వార్డు ధనంబోర్డు కాలనీలో వార్డు కౌన్సిలర్ వేదులాపురి అలేఖ్య సైద, స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులతో కలిసి వార్డులోని ఇంటింటికి వెళ్లి ప్రతి ఒక్కరికి తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రాగానే పూర్ టు రిచ్ కార్యక్రమంతో పేదలందరినీ ధనికులుగా చేస్తామని, అందుకు భరోసా కల్పించే విధంగా మేనిఫెస్టో పథకాలు ప్రజలకు వివరించి మాజీ మున్సిపల్ చైర్మన్ శ్రీరాం సుబ్బారావు కరపత్రాలు పంపిణీ చేశారు.

ఇంటింటికి వెళ్లి ప్రజలు కష్టాలు పడుతున్న ఇబ్బందులు అడిగి తెలుసుకుని వారికి తెలుగుదేశం పార్టీతోనే భవిష్యత్తు గ్యారెంటీ అని తాతయ్య, తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ టీడీపీ అధ్యక్షులు మేక



వెంకటేశ్వర్లు, పట్టణ టీడీపీ సెక్రెటరీ మైనేని రాధాకృష్ణ, వార్డు కౌన్సిలర్లు పేరం సైదేశ్వర రావు, గొట్టె నాగరాజు, సామినేని మనోహర్, గెల్లా వైకుంఠేశ్వరరావు నాయకులు గవిని శ్రీను, సూరేపల్లి కమల, కావేటి కోటి, గంజనబోయిన శ్రీను, మార్తి అచ్చయ్య, భారత జగన్, పసుపు నూరిపెద్ద శివ, షేక్ జాన్మియా, బత్తుల మోసోబు, షేక్ చాంద్ భాష, షేక్ రహీం, షేక్ బాబు, షేక్ నజీర్, లక్ష్మణ తదితరులు పాల్గొన్నారు.

# 1న జరిగే భవిష్యత్తు గ్యారెంటీ చైతన్య రథయాత్రను విజయవంతం చేయాలి

▼ భీమిలి నియోజకవర్గ టీడీపీ ఇంచార్జి కోరాడ రాజబాబు




**భీమిలి(చైతన్యరథం):** జూలై 1వతేదిన జరుగబోవు భవిష్యత్తుకు గ్యారెంటీ చైతన్యరథ (బస్సు) యాత్రను విజయవంతం చెయ్యాలని భీమిలి నియోజకవర్గం టిడిపి ఇన్చార్జ్ కోరాడ రాజబాబు పిలుపునిచ్చారు. భీమిలి తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో భీమిలి నియోజకవర్గం టిడిపి ఇన్చార్జ్ మరియు రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ కోరాడ రాజబాబు అధ్యక్షతన సర్వసభ్య సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో టీడీపీ జాతీయ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, మహానాడులో ప్రవేశపెట్టిన భవిష్యత్తుకు గ్యారెంటీ మేనిఫెస్టో పై రూపొందించిన భవిష్యత్తు గ్యారెంటీ చైతన్య రథ (బస్సు) యాత్రను భీమిలి నియోజకవర్గంలో 1/7/2023 స్థిరవారం నిర్వహించుట కొరకు నియోజకవర్గ నాయకులతో సమావేశం ఏర్పాటు చేసి కార్యచరణ రూపకల్పన చేసుకోవడం జరిగిందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో వారితోపాటు నియోజకవర్గ పరిశీలకులు కొట్ని బాలాజీ విశాఖ పార్లమెంట్ జనరల్ సెక్రెటరీ పాసర్ల ప్రసాద్, రాష్ట్ర కార్యదర్శి గంట నూకరాజు, భీమిలి మండల పార్టీ అధ్యక్షులు డి ఏ ఎన్ రాజు, ఏడవ వార్డు కార్పొరేటర్ పిళ్ళా మంగమ్మ, రాష్ట్ర బీసీ సెల్ ఉపాధ్యక్షులు మొల్లి లక్ష్మణరావు, రాష్ట్ర బీసీ సెల్ ఉపాధ్యక్షులు గొల్లంగి ఆనంద్ బాబు, రాష్ట్ర వాణిజ్య విభాగ ప్రధాన కార్యదర్శి పిళ్ళ వెంకట్రావు, విశాఖ పార్లమెంట్ అధికార ప్రతినిధి దాసరి శ్రీనివాస్ రావు, తదితర నియోజకవర్గ ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

# ఎన్టీఆర్ స్మారక క్రికెట్ టోర్నమెంట్ కప్‌ను ప్రారంభించిన బీటెక్ రవి



**పులివెందుల(చైతన్యరథం):** పులివెందుల మున్సిపల్ పరిధిలోని సాయి కృపా లే ఔట్ నందు తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకుడు అన్న నందమూరి తారకరామారావు పేరు మీద స్మారక క్రికెట్ టోర్నమెంట్ కప్ నియోజకవర్గ ఇంచార్జ్ మారెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి (బి.టెక్ రవి) చేతుల మీద ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమానికి పట్టణ అధ్యక్షుడు అన్నారెడ్డి ప్రసాద్ రెడ్డి సీనియర్ నాయకులు మద్దూరు వెంకట్రామిరెడ్డి, రాష్ట్ర తెలుగు యువత కార్యనిర్వాహక కార్యదర్శి అజ్జగుట్టు రవి తేజ రెడ్డి, జిల్లా తెలుగు యువత ప్రధాన కార్యదర్శి అక్కులుగారి విజయ్ కుమార్ రెడ్డి, జిల్లా మాజీ అధికార ప్రతినిధి భద్ర రెడ్డి, పార్లమెంట్ తెలుగు యువత ఆర్గనైజింగ్ సెక్రటరీ, నాగేశ్వర్ రెడ్డి, జగన్ మోహన్ రెడ్డి, పులివెందుల నియోజకవర్గ యస్.టి సెల్ అధికార ప్రతినిధి రఘు, నియోజకవర్గ ఐటీడీపీ అధ్యక్షు డు చిలకల మహేష్, టోర్నమెంట్ ఆర్గనైజర్ చిన్న, అన్నారెడ్డి విశ్వనాథ్ రెడ్డి క్రికెట్ క్రీడాకారులు ఇతరులు పాల్గొనడం జరిగింది.

ప్రాంతీయం

చైతన్యరథం

# మాచర్లలో 'భవిష్యత్తుకు గ్యారెంటీ' చైతన్యరథ యాత్రకు జననీరాజనాలు : ప్రత్తిపాటి





**మాచర్ల (చైతన్యరథం):** పల్నాడు జిల్లాలో రెండో రోజు మాచర్ల నియోజకవర్గంలో జరిగిన తెదేపా భవిష్యత్తుకు గ్యారెంటీ చైతన్యరథ యాత్రలో మాజీమంత్రి, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు ప్రత్తిపాటి పుల్లారావు పాల్గొన్నారు. కారంపూడి మండలం పేటసన్నెగండ్ల వద్ద ప్రత్తిపాటి పుల్లారావు గార్కి, తెదేపా నేతల బృందానికి మాచర్ల నియోజకవర్గ తెదేపా ఇన్‌ఛార్జి జూలకంటి బ్రహ్మారెడ్డి, నాయకులు, కార్యకర్తలు ఘనస్వాగతం పలికారు. పేటసన్నెగండ్లలో అంజనేయస్వామి ఆలయంలో తెదేపా నేతలతో కలిసి ప్రత్తిపాటి పుల్లారావు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం తెదేపా నేతలతో కలిసి స్వర్గీయ నందమూరి తారకరామారావు విగ్రహానికి ప్రత్తిపాటి పుల్లారావు నివాళులర్పించారు. కారంపూడి పట్టణంలో చైతన్యరథ యాత్రకు తెదేపా కార్యకర్తలు, మహిళలు, వృద్ధులు, చిన్నారులు... బారులుతీరి మరీ జయజయధ్వానాలు పలికారు. భారీ గజమాలతో ప్రత్తిపాటి పుల్లారావుతోపాటు ఇతర తెదేపా నేతలను సత్కరించారు. కారంపూడిలో చైతన్యరథ యాత్రకు అడుగడుగునా జననీరాజనాలు పలికారు.

ఓపెన్‌టాప్ వాహనంపై నిలబడి అందరికీ అభివాదం చేస్తూ ర్యాలీగా వెళ్లారు. వేలాది మంది యువత ద్విచక్రవాహనాలతో చైతన్యరథ యాత్ర వెంట కదిలారు. రహదారి మొత్తం పసుపుమయంగా మారింది.

## బీద రవిచంద్రా స్వగృహంలో టీడీపీ నేతల ఆత్మీయ సమావేశం



**నెల్లూరు(చైతన్యరథం) :** నెల్లూర్ పట్టణంలోని పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి బీద రవిచంద్రా స్వగృహం నందు ఆత్మీయ సమావేశం ఏర్పాటు చేశారు. కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డికి, టీడీపీ నేతలకు స్వాగతం పలికి బోకేలను బీద రవిచంద్రా అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. నెల్లూరు పార్లమెంట్ పరిధిలోని రూరల్, సిటీకి లోకేష్ చేపట్టబోయే యువగళం పాదయాత్ర పాటు రాజకీయ పరిణామాలు, జిల్లా ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చించిన నెల్లూరు ,ఒంగోలు పార్లమెంట్ కోఆర్డినేటర్ ,బనగానపల్లె మాజీ శాసనసభ్యులు బీసీ జనార్దన్ రెడ్డి, మాజీ మంత్రులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి, నారాయణ, అమర్నాథ్ రెడ్డి, పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి బీద రవిచంద్ర యాదవ్,నెల్లూరు పార్లమెంట్ పార్టీ అధ్యక్షుడు అబ్దుల్ హాజీజ్,టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి దామచర్ల సత్య,నెల్లూరు సిటీ ఇంచార్జ్ కోటంరెడ్డి శ్రీనివాసరెడ్డి, కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి, పట్టాభి రామిరెడ్డి, టీడీపీ పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి చేజర్ల వెంకటేశ్వర రెడ్డి, తదితరులు ఉన్నారు.

## ఇసుక అక్రమ రవాణాపై టీడీపీ ధర్నా



- అటు పది. ఇటు పది కిలోమీటర్లు మేరకు ఆగిన వాహనాలు
- సంబంధిత అధికారులు రానిదే ధర్నా ముగిసేలా అంటున్న ఇన్చార్జి హెలెన్ హేమలత
- అధికారుల నిర్లక్ష్యం... నాగలాపురం మండల వాసులకు పెను శాపం
- ఓ వైపు ధర్నా...మరో వైపు తరలి వెళుతున్న ఇసుక ట్రాక్టర్లు
- వైసీపీ డౌన్ డౌన్ అంటూ... టీడీపీ నాయకులు నినాదాలు

**నాగలాపురం (చైతన్యరథం) :** ఇసుక అక్రమ రవాణా పై టీడీపీ ఆధ్వర్యంలో నాగలాపురం మండలం సుబ్బానాయుడు కండ్రిగ సమీపంలో మంగళవారం ధర్నా నిర్వహించారు. ఈ కారణంగా ఉత్తు కోట, చెన్నై మార్గం వాహనాలు భారీ ఆగిపోయాయి. దాంతో ప్రయాణీకులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని అక్కడ పరిస్థితిని అదుపులోకి తీసుకుని రావడానికి చర్యలు చేపట్టారు. అనుమతులు లేని ఇసుక రిచ్ లను రద్దు చేయాలని మాజీ ఎమ్మెల్యే హేమలత, సత్యవేడు టీడీపీ ఇంఛార్జి హెలెన్ లు అధికారులను డిమాండ్ చేయడం జరిగింది.

సుమారు రెండు గంటల పాటు కొనసాగుతున్న నిరసన కార్యక్రమం జరిగింది. పెద్ద ఎత్తున వాహనాలు ఆగిపోయాయి.

## మంచినీరు ఇప్పించండి మహాప్రభో..!

- ప్రజా సమస్యలపై గళం ఎత్తిన మైలవరం తెలుగుదేశం పార్టీ నేతలు



**మైలవరం(చైతన్యరథం):** మంచినీరు లేక గృహ అవసరాలకు నీళ్లు లేక వందల కుటుంబాలు మంచినీరు ఇప్పించండి మహాప్రభో అంటూ రోడ్డుని ఎక్కారు. ఈ కార్యక్రమంలో మైలవరం నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షుడు లంక లితీష్ మరియు పట్టణ సీనియర్ నాయకులు కర్రెద్ల నారాయణ మాట్లాడుతూ...మైలవరం గ్రామంలో తారకరామా నగర్ లో గత నాలుగు రోజులుగా ప్రజల త్రాగునీరు మరియు సామాజిక అవసరాల నిమిత్తం వాడుకోవడానికి నీరు రావడంలేదని వాపోయారు. ఎన్నో కోతలు మరెన్నో ప్రగాల్భాలు పలుకుతున్న స్థానిక శాసనసభ్యుడికి మైలవరం గ్రామంలో నీరు లేక అలమటిస్తున్న ప్రజల సమస్యలు కనిపించడం లేదా అని తెలుగుదేశం పార్టీ నాయకులు విమర్శించారు. గత తెలుగుదేశం ప్రభుత్వంలో ఇలా నీటి ఎద్దడి ఏర్పడిన ప్పుడు అప్పటి శాసనసభ్యుడు మాజీ మంత్రివర్యులు దేవినేని ఉమామహేశ్వరరావు ఆదేశాల మేరకు స్థానిక నాయకులు ట్యాంకర్ల ద్వారా నీటిని అందించి, నీటి కొరత లేకుండా చేసి సమస్యను పరిష్కరించారు.మరి ఈ శాసనసభ్యుడికి ఈ ప్రజా సమస్యలు కనిపించడం లేదా అని ప్రశ్నించారు. ప్రగల్భాలు ఆపి స్థానిక నాయకులు, శాసనసభ్యుడు, ప్రజాప్రతినిధులు, ప్రజలు ఎదుర్కొంటున్న నీటి యద్దన తీర్చే దిశగా ప్రయత్నం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మైలవరం పట్టణ అధ్యక్షుడు మల్లెల రాధాకృష్ణ మరియు టౌన్, మండల నాయకులు పాల్గొన్నారు.

# వచ్చే ఎన్నికలు పార్టీకి చాలా కీలకం

- 2024లో టీడీపీ గెలుపే లక్ష్యంగా దృష్టి సారించాలి
- ఓటర్ లిస్టుల వెరిఫికేషన్, దొంగ ఓట్ల గుర్తింపునకై సూచనలు, సలహాలు
- అర్హత ఉండి ఓటు లేని వారికి బాధ్యతగా ఓటు నమోదు చేయించాలి
- తూర్పు నియోజకవర్గ టీడీపీ పరిశీలకులు సుఖవాసి శ్రీనివాస్



**విజయవాడ తూర్పు(చైతన్యరథం):** వచ్చే ఎన్నికలు తెలుగుదేశం పార్టీకి చాల కీలకమని, కాబట్టి ప్రతి నాయకుడు, కార్యకర్త కూడా పోలింగ్ విధానంపై దృష్టి సారించాలని, 2024లో టీడీపీ గెలుపుకు వచ్చే ఎన్నికల్లో పోలింగ్ విధానమే ముఖ్యమైనదని తూర్పు పరిశీలకులు సుఖవాసి శ్రీనివాస్ అన్నారు. గురువారం ఉదయం తూర్పు నియోజకవర్గ ముఖ్య తెదేపా నాయకులతో ఎమ్మెల్యే గద్దె రామమోహన్ ఒక ప్రయివేట్ హొటల్లో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి నియోజకవర్గ పరిశీలకులు సుఖవాసి శ్రీనివాస్ హాజరై ఓటర్ లిస్టుల వెరిఫికేషన్, దొంగ ఓట్ల గుర్తింపుపై పలు సూచనలు, సలహాలను పార్టీ శ్రేణులకు వివరించారు. ఈ సందర్భంగా సుఖవాసి శ్రీనివాస్ పార్టీ నాయకులతో మాట్లాడుతూ.. తెలుగుదేశం పార్టీ రానున్న ఎన్నికలు ఎంతో కీలకమైనవని, కాబట్టి ప్రతిఒక్కరూ కూడి వారి పరిధిలోని ఓటర్ల మనోభావాలు తెలుసుకోవడం వారి సమస్యలకు తగిన విధంగా పరిష్కారాలు చూపాలన్నారు. అలాగే ప్రతి డివిజన్లో కూడా ఓటర్ లిస్టులను క్షుణ్ణంగా పరిశీలించి దొంగ ఓట్లు గుర్తించాలన్నారు. అలాగే అర్హత ఉండి ఓటులేని తెదేపా సానుభూతి పరుల ఓట్లు నమోదు చేయించేలా భాధ్యతలు తీసుకోవాలన్నారు. జులై 21 నుంచి ఆగస్టు 21 వరకు ఓటర్ లిస్టులపై బూత్ లెవల్ ఆఫీసర్లు వెరిఫికేషన్ చేయబోతున్న నేపథ్యంలో పార్టీ బూత్ ఏజెంట్లు కూడా వారితో కలిసి ఓట్ల వెరిఫికేషన్ సక్రమంగా జరిగేలా చూడాలన్నారు. అలాగే ఇతర ప్రాంతాల్లో ఉద్యోగాలు చేసుకుంటున్న వారిని గుర్తించి వారిని ఎన్నికల్లో తప్పనిసరిగా ఓటు వేసేలా బూత్ కన్వీనర్లు శ్రద్ధ తీసుకువాలని, ఆ బాధ్యతలను డివిజన్ పార్టీ ముఖ్యనేతలు తీసుకోవాలన్నారు. రాష్ట్రంలో ఎన్నికలు ఎప్పుడు వస్తాయో తెలియని నేపథ్యంలో ఓటర్ లిస్టులపై పూర్తి అవగాహన పొంది, దానిపై అందరూ అప్రమత్తంగా ఉన్నారు. ఈ సమావేశంలో కార్పొరేటర్లు జాస్తి సాంబశివరావు, ముమ్మనేని ప్రసాద్, పొట్లూరి సాయిబాబు, దేవినేని అపర్ణ, చెన్నుపాటి గాంధీ, చెన్నుపాటి ఉషారాణి, నందిపాటి దేవానంద్, గొరిపర్తి నాగేశ్వరరావు, కోనేరు రాజేష్, రత్నం రమేష్, పలిశెట్టి అన్నారావు, పడాల గంగాధర్, ఈశ్వర్ పేరేపి, గద్దె రమేష్, దేవరపల్లి ఆంజనేయులు తదితరులు ఉన్నారు.

## రాబోయే ఎన్నికల్లో టీడీపీని అధికారంలోకి తీసుకురావడమే లక్ష్యంగా పనిచేయాలి : రెడ్డి సుబ్రహ్మణ్యం



**రామచంద్రపురం(చైతన్యరథం):** 2024 లో రాష్ట్రం లో అధికారం లోకి తీసుక రావటమే లక్ష్యం గా పని చేయాలని నియోజకవర్గ పార్టీ సమావేశంలో తెలుగుదేశంపార్టీ రామచంద్రపురం నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ రెడ్డి సుబ్రహ్మణ్యం పిలుపునిచ్చారు. తెలుగుదేశంపార్టీ సమావేశం స్థానిక రామచంద్రపురం పార్టీ కార్యాలయంలో ఇన్‌ఛార్జ్ రెడ్డి సుబ్రహ్మణ్యం అధ్యక్షతన మంగళవారం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నియోజకవర్గ పరిశీలకులు , రాష్ట్ర కార్యదర్శి కాకినాడ రామారావు హాజరైనారు. ఈ సమావేశంలో సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ..ప్రతి ఒక్క నాయకులు, కార్యకర్తలు నడుము బిగించి పార్టీ పటిష్టతకు, బలోపేతానికి అందరూ కృషి చేయాలని నారా చంద్రబాబునాయుడు ప్రకటించిన ఆరు మిని సంక్షేమ పథకాలను ఒక ప్రణాళికా తయారు చేసు కొని ప్రతి ఒక్కరూ గ్రామ గ్రామానికి తిరిగి ప్రజల కు తెలియపరచి 2024 లో రాష్ట్రం లో అధికారం లోకి తీసుకురావటమే లక్ష్యంగా పనిచేయాలని పిలుపునిచ్చారు. సమావేశంలో నియోజకవర్గంలో 29వ తేదీన భవిష్యత్తుకు గ్యారంటీ కార్యక్రమం , జులై 9వ తేదీన భవిష్యత్తుకు గ్యారంటీ నియోజక వర్గంలో కార్యక్రమంపై బస్సు యాత్ర గురించి చర్చించారు. 29వ తేదీ సాయంత్రం 4 గంటలకు పార్టీ ప్రచారరథం ప్రారంభించిన అనంతరం 3 రోజులు పాటు కార్యక్రమం నిర్వహిస్తామని తెలి పారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు గరిక పాటి సూర్యనారాయణ మూర్తి , కొమరిన వీర్రాజు, కడియాల రాఘవన్, పితాని వీరభద్రరావు, మరివాడ చిన్నికృష్ణ, సలాది సాయిబాబు, రాయుడు లీలా శంక ర్, పెంకే సాంబశివరావు, కొత్తపల్లి శ్రీను బాబు, వనుం వీరబ్రహ్మం, జాస్తి విజయలక్ష్మి, బళ్ల లక్ష్మి , వంజరపు రాజేశ్వరి , మాసాబత్తుల సత్యవతి, దొమ్మలపాటి విజయలక్ష్మి, బలుసు శివప్రసాద్ మరియు యూనిట్ , బూత్ ఇన్‌ఛార్జ్ లు , మండల , పట్టణ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.


## భవిష్యత్తు గ్యారెంటీ చైతన్య యాత్రను ప్రారంభించిన జీవి



**మాచర్ల(చైతన్యరథం) :** కారంపూడి మండలంపేట సన్నగండ్ల గ్రామం నుండి తెలుగుదేశం పార్టీ భవిష్యత్తుకు గ్యారెంటీ చైతన్య రథయాత్ర కార్యక్రమాన్ని పల్నాడు జిల్లా తెలుగుదేశం పార్టీఅధ్యక్షుడు జీవి అంజనేయులు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మాచర్ల నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి జూలకంటి బ్రహ్మరెడ్డి, చిలక లూరిపేట తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి మాజీ మంత్రి పత్తిపాటి పుల్లారావు, మాజీ ఎమ్మెల్యే కొమ్మాలపాటి శ్రీధర్, ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. బస్సు యాత్రలో తెలుగుదేశం పార్టీ శ్రేణులు భారీగా పాల్గొన్నారు భారీ గజమాలతో స్వాగతం పలికారు. మహిళలు హారతులు ఇచ్చి కార్యక్రమాన్ని ప్రారంభించారు.

## జగ్గయ్యపేటలో నిర్విరామంగా కొనసాగుతున్న అన్నక్యాంటీన్

- 358 రోజులుగా శ్రీరాం తాతయ్య ఆధ్వర్యంలో కొనసాగుతున్న అన్నదాన మహాయజ్ఞం



**జగ్గయ్యపేట(చైతన్యరథం):** జగ్గయ్యపేట పట్టణంలో శ్రీ శ్రీరాం తాతయ్య అధ్వర్యంలో నిర్విరామంగా 358 రోజులుగా కొనసాగుతున్న జగ్గయ్యపేట అన్న క్యాంటీన్ లో అన్న దాన మహా యజ్ఞాన్ని జరుపుతున్నారు. జగ్గయ్యపేట నియోజకవర్గం పరిధిలో వివిధ గ్రామాల నుండి ప్రభుత్వ కార్యాలయాలకు, కళాశాల విద్యార్థులు, ఆసుపత్రి, బ్యాంకులకు, కార్మికులు, దివ్యాంగులు, అభాగ్యులు,విచ్చేసే పేదలు ఆకలితో తిరిగి వెళ్ళకూడదని ఆకలిగా గొన్న ఎంతోమంది నిరు పేదలకు, అన్న క్యాంటీన్లో 704 మంది కడుపునిండా భోజనం చేశారు.టిడిపి జాతీయ కోశాధికారి జగ్గయ్యపేట నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జి శ్రీరాం రాజగోపాల్ తాతయ్య వితరణతో అన్న క్యాంటీన్లో అన్న ప్రసాదం ఏర్పాటు చేసినారు. ఈ అన్నదాన కార్యక్రమాన్ని మైనేని రాధాకృష్ణ ఆధ్వర్యంలో ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కొర్రకూటి సైదులు, గాలం శ్రీను, ప్రసాదపు మురళి, సర్వేపల్లి శ్రీనివాస్, శ్రీకాకుళం హరి, వేట వెంకయ్య, పొట్టబత్తిన రాము, కుంభ కోటి, కె.ప్రసాద్, మరియు ఎస్.ఎల్.టి స్టాఫ్ మహంకాళి సుధాకర్, కోణాల శేఖర్, కంచేటి గోపి, ఆళ్ల వీరబాబు, భువనగిరి కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు.

# చంద్రబాబుతోనే 'భవిష్యత్తుకు గ్యారెంటీ' : దేవినేని ఉమ

- రాష్ట్రంలోని పరిస్థితులను సరిదిద్ది, అన్ని వర్గాలకు సమన్యాయం చేయాలంటే చంద్రబాబు నాయుడు రావాలి
- మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరావు



**మైలవరం(చైతన్యరథం):** టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడుతోనే రాష్ట్ర ప్రజల భవిష్యత్‌కు గ్యారెంటీ ఉంటుందని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జల శాఖ మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు అన్నారు. మంగళవారం నాడు ఎన్టీఆర్ జిల్లా మైలవరం నియోజకవర్గం కొండపల్లి మున్సిపాలిటీ 13వ డివిజన్ లో 'భవిష్యత్‌కు గ్యారెంటీ' కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి టీడీపీ మేనిఫెస్టోలోని అంశాలను వివరిస్తూ కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్రంలో పరిస్థితులను సరిదిద్ది, అన్ని వర్గాలకూ సమన్యాయం చేయాలంటే.. చంద్రబాబు నాయుడు నాయకత్వం ద్వారానే సాధ్యపడుతుంద న్నారు. టీడీపీతోనే అభివృద్ధి సాధ్యమని తెలిపారు. మహిళలు, రైతులు ఇలా.. ప్రతీ ఒక్కరూ బిడ్డల భవిష్యత్ కోసం రానున్న ఎన్నికల్లో టీడీపీకి అండగా నిలవాలని కోరారు. కొండపల్లి మున్సిపాలిటీలో కౌన్సిలర్లు గెలుపొంది 19 నెలలు గడుస్తున్నా ఇంతవరకు వారికి బాధ్యతలు అప్పజెప్పకుండా కోర్టుల్లో కేసులు పెట్టి కాలయాపన చేస్తున్నారని అధికార పార్టీపై మండిపడ్డారు. మైలవరం నియోజకవర్గంలో మంచినీళ్లు ఇవ్వలేని దుస్థితిలో ఎమ్మెల్యే ఉన్నాడంటే పరిస్థితి ఎలా ఉందో అర్థం అవుతుందని ఏ గ్రామంలో చూసిన కనీస వసతులు పారిశుద్ధ్య పనులు కూడా చేయకుండా గ్రామాలను మురికి కూపాలను చేశారని మండిపడ్డారు. ఎమ్మెల్యే వసంత కృష్ణ ప్రసాద్ బడాయి కబుర్లు చెప్పుకుంటూ కాలం గడిపేస్తున్నారని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట కొండపల్లి మున్సిపాలిటీ టిడిపి కౌన్సిలర్లు స్థానిక పార్టీ నేతలు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# టిడ్కో గృహాల లబ్ధిదారులకు అన్యాయం చేసిన జగన్ సర్కార్

- 6 రోజుకు చేరుకున్న రిలే నిరాహార దీక్షలు
- అపార్ట్‌మెంట్స్ పూర్తయినప్పటికి లబ్ధిదారులకు ఇవ్వని ప్రభుత్వం
- నిరాహారదీక్షకు సంఘీభావం తెలిపిన మాజీ ఎమ్మెల్యే వర్మ.



**పిఠాపురం(చైతన్యపథం):** టీడీపీ హయాంలో నిర్మించిన టిడ్కో (ఎన్టీఆర్ గృహాలు) లబ్దిదారులకు తక్షణమే అప్పగించాలని పిఠాపురం టౌన్ టీడీపీ వారం రోజులు పాటు చేపట్టిన రిలే నిరాహార దీక్షలు 6 వ రోజు చేస్తున్న నాయకులకు మాజీ ఎమ్మెల్యే వర్మ, శ్రీమతి.లక్ష్మీదేవి వర్మ సంఘీభావం తెలిపారు.

శ్రీమతి.లక్ష్మీదేవి వర్మ మాట్లాడుతూ.. టిడ్కో లబ్దిదారులకు తక్షణమే వైసీపీ ప్రభుత్వం అప్పగించాలని, ఎంతో కాలంగా అద్దె ఇళ్ళలో ఉంటూ ఎన్నో ఇబ్బందులు ఎదురుకుంటున్నారని ఆమె అన్నారు. నేడు రిలే నిరాహార దీక్షలు 6వ రోజు చేరుకున్నాయి. పేదవారికి వెంటనే ఇల్లు అప్పగించాలని ఆమె డిమాండ్ చేశారు. అనంతరం తెలుగుదేశం పార్టీ ఇంచార్జి వర్మ మాట్లాడుతూ.. పేదలు అద్దె ఇళ్ళలో అవస్థలు పడతుంటే ప్రభుత్వం పట్టించుకోవడం లేదని ఆరోపించారు. ప్రభుత్వం వచ్చి పేదలకు ఏమి చేసింది. నాలుగు న్నారేళ్ళు గడుస్తున్న కాని, నిర్మాణం పూర్తీ అయిన అపార్ట్ మెంట్‌లను ఎందుకు లబ్దిదారులకు ఇవ్వడం లేదని ఆయన ప్రశ్నించారు. అద్దె రూపంలో 30 కోట్ల రూ.లు లబ్దిదారులు నష్టపోయారన్నారు. ఎన్నో రకాల కారణాలు చెప్పి పేదలను గుంజేస్తున్నారు. నియోజక వర్గంలో ఇళ్ళ స్థలాలు పేరుతొ కోట్ల రూ.లు నాయకులు దోచుకుంటున్నా రన్నారు. పేదవారిని మీకు ఇల్లు వచ్చింది, పట్టా కావాలంటే సుమారు గా 30 వేలు ఇచ్చి పట్టా తీసుకోమ ని చెప్పి డిమాండ్ చేస్తున్నారన్నారు. నాయ కులూ దగ్గరే పట్టాలు ఉంచుకోని అవినీతికి పాల్పడుతు న్నారు. తక్షణమే అపార్ట్ మెంట్‌లు శుభ్రం చేసి, తాగు నీటి సదుపాయం కలిపించి, పార్కు ఇతర సమస్యలు పరిష్కరించి పేదలకు అప్పగించాలని పిఠాపురం తెలుగుదేశం పార్టీ డిమాండ్ చేస్తుంది.

**6 వ రోజు దీక్షలో కూర్చున్న వారు:** 15 వార్డు మోహన్ నగర్ కాలనీ టిడ్కో లబ్దిదారులు, ఐటిడిపి సభ్యులు, యువత సభ్యులు నాయకులు పెచ్చేటి వీరు నాయుడు, నల్లా శ్రీను, రాయుడు శ్రీను, సందిన సందేశ్వర రావు, గొర్ల సత్తిబాబు, నుశాటి ప్రకాష్, సుభాని, వడ్డే సురేష్, నాగేంద్ర, నక్కా ఆనంద్, సత్తిబాబు మరియు తదితరులు పాల్గొన్నారు.

# అనిల్ నోటిని అదుపులో పెట్టుకోవాలి

**టీడీపీ నెల్లూరు నగర మహిళా అధ్యక్షురాలు రేవతి**



**నెల్లూరు(చైతన్యరథం):** రానున్న ఎన్నికల్లో టీడీపీ గెలుపు ఖాయమని, అనిల్ నోటిని అదుపులో పెట్టుకొని మాట్లాడాలని, టిడిపి మహిళా నగర అధ్యక్షురాలు రేవతి అనిల్‌ను హెచ్చరించారు. మీడియా సమావేశంలో ఆమె మాట్లాడుతూ..10 నియోజక వర్గాల్లో టిడిపి గెలుపు ఖాయమని, వైసీపీ నాయకులు డబ్బు పంచకుండా.. అక్రమా లకు పాల్పడకుండా.. 10 నియోజక వర్గాల్లో వైసీపీ గెలిస్తే నర్తకి సెంటర్‌లో ఉరేసుకోవడానికి సిద్ధమని ఛాలెంజ్ చేశారు. అంతేకాక లోకేష్ పాదయాత్ర లో ఇలాంటి చిల్లర ఎమ్మెల్యేలు కొట్టుకుపోవడం ఖాయమని ఆమె హెచ్చరించారు. నోరేసుకుని విమర్శలు చేసినంత మాత్రానా పాదయాత్ర జన ప్రవాహాన్ని అపలేరని ఆమె అన్నారు. ఇతర కులస్తులను ఎస్సీ,ఎస్టీలు అని చెప్పి ఓటర్ లిస్ట్ లో చేర్చి అన్యాయంగా, అక్రమంగా 49, 50 డివిజన్ల లో గెలిచావని ఆమె ఆగ్రహం వ్యక్తం చేశారు. సిటీ ఇంచార్జీ కోటంరెడ్డి నీ, కప్పిర శ్రీనివాసులను ఎదుర్కోలేక అడ్డదారులు తొక్కావని ఎద్దేవా చేశారు. మా నాయకుల మీద నీ చెంచాలతో విమర్శలు చేయిస్తావు.. మేము తిరిగి చేస్తే మాపై దాడులు చేయిస్తావని ఆమె అన్నారు. డబ్బులు లేవు. .పేదాడిని అంటూనే 3 వేల కోట్లు సంపాదిం చావు.. పతివ్రత మాటలు మాట్లాడు తున్నావ్ అని ఆమె ఎద్దేవా చేశారు. నీకు మర్యాద తెలిసిన వాడివైతే బూతులు మాట్లాడకుండా... అభివృద్ధి ఏం చేశావో చెప్పి ఎనికల్లో గేలువమని సవాల్ విసిరారు. ఈ కార్యక్రమంలో ప్రమిల్ల,లత, విజయ, మల్లిక, శ్రీలక్ష్మి,గోవిందమ్మ,శివ లక్ష్మి,సతమ్మ, ప్రమిల తదితరులు పాల్గొన్నారు.

## ఐతేపల్లిలో బూత్ కన్వీనర్లు, క్లస్టర్ ఇన్‌ఛార్జ్‌లతో సమావేశం

**- పాల్గొన్న పులివర్తి సుధారెడ్డి**



**చంద్రగిరి(చైతన్యరథం):** చంద్రగిరి మండలం, ఐతేపల్లిలో తెలుగుదేశం పార్టీ నేతలు బూత్ కన్వీనర్లు, క్లస్టర్ ఇన్చార్జులు సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ చిత్తూరు పార్లమెంటరీ అధ్యక్షుడు, చంద్రగిరి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నాని సతీమణి పులివర్తి సుధారెడ్డి పాల్గొన్నారు. బూత్ కన్వీనర్లు, క్లస్టర్ ఇన్చార్జుల కార్యాచరణ పై దిశానిర్దేశం చేశారు.

# రాష్ట్రంలో మహిళలపై పెరుగుతున్న అరాచకాలు

- వైసీపీ ప్రభుత్వంలో మహిళలపై అత్యాచారాలు, దాడులు పెరిగిపోయాయి.
- ప్రతివారం నలుగురు ఎస్సీ, ఎస్టీ మహిళలు బలవుతున్నారు.
- 7386 కేసులు పెండింగ్‌లో ఉన్నాయి
- మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు



**కొండపల్లి(చైతన్యరథం):** రాష్ట్రంలో మహిళలపై, చిన్నారులపై అఘాయిత్యాలు ఎక్కువయ్యాయని, రాష్ట్రం కేంద్రానికి పంపించిన నివేదికలో 2021లో ఎస్సీ ఎస్టీలు 40 మందిని చంపారని, ఎస్సీ, ఎస్టీలపై దాడులు, అఘాయిత్యాలపై 2717 కేసులు నమోదయ్యాయని, నమోదు కాని కేసులు ఇంకా ఎన్ని ఉన్నాయో లెక్కలేదని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, మాజీ మంత్రి శ్రీ దేవినేని ఉమామహేశ్వరావు ఆగ్రహం వ్యక్త చేశారు. మీడియా సమావేశంలో అయన మాట్లాడుతూ.. పేదలంతా ఒకపక్క ఉన్నారని, పెత్తందారులు నాయకులుగా, వైసిపి గుండాలుగా, ప్రజాప్రతినిధులుగా చలామణి అవుతున్నారన్నారు. సజ్జల రామకృషా రెడ్డి కుమారుడు భార్గవ్ సోషల్ మీడియా బాధ్యతలు తీసుకున్నప్పటి నుండి దాడులు ఎక్కువయ్యాయని ఆయన దుయ్యబట్టారు. ప్రభుత్వ అవినీతిని ప్రశ్నించినందుకు మహిళలపై దుర్మార్గులు కీచకులు దారుణంగా హింసిస్తున్నారని ప్రభుత్వం పట్టనట్లుగా వ్యవహరి స్తుందని అయన అన్నారు. సిఐడి రెండు పనులు చేస్తుంది ఈనాడు, రామోజీరావు మార్గదర్శిపై కేసులు .. ప్రతిపక్షాలపై విరుచు పడడం అని అన్నారు. మంత్రులు చేయాల్సిన పనులు సజ్జల రామకృష్ణారెడ్డి చేస్తున్నాడన్నారు. వైయస్ వివేకానంద రెడ్డి హత్య చేయబడ్డారు. హూ కిల్డ్ బాబాయ్ అంటే అబ్బాయి కిల్డ్ బాబాయ్ అని రాష్ట్రం అంతా చెబుతారని ఆయన అన్నారు. ఆయన మీద కూడా చనిపోయిన తర్వాత తప్పుడు రాతలు రాశారంటే రాష్ట్రంలో మహిళలకు ఇంకేం రక్షణ ఉంటుంద న్నారు. చంద్రబాబు నాయుడు దగ్గర నుంచి ప్రతి ఒక్కళ్ళు స్పందిస్తుంటే ఎందుకు మాట్లాడటం లేదని ప్రశ్నించారు. పాలకులే నిందితులను కాపాడుతున్నారని, ఇవన్నీ సి ఐ డి చీఫ్ సంజయ్‌కు కనపడడం లేదా దుయ్యబట్టారు. కేంద్ర పార్టీ కార్యాలయంలో మాల, మాదిగ సోదరులు వేలాది మంది తరలివచ్చారని, గౌరవ సభలు, బాదుడే బాదుడు కార్యక్రమాలు విజయవంతంగా పూర్తి చేసుకున్న రాబోయే రోజుల్లో 'భవిష్యత్తుకు గ్యారెంటీ' కార్యక్రమం గ్రామస్థాయి వరకు తీసుకెళ్తామని అయన పేర్కొన్నారు.

# రాష్ట్రం బాగుపడాలంటే 'భవిష్యత్తు గ్యారెంటీ' తోనే సాధ్యం

- మాజీ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య



**వీరులపాడు(చైతన్యరథం) :** రాష్ట్ర భవిష్యత్తు, ప్రజల భవిష్యత్తు బాగుపడాలంటే.. తెలుగుదేశం పార్టీ "భవిష్యత్తు గ్యారెంటీతోనే" అది సాధ్యమని మాజీ శాసనసభ్యురాలు శ్రీమతి తంగిరాల సౌమ్య అన్నారు. వెల్లంకి గ్రామం నందు మంగళవారం నాడు గ్రామస్తులు,మహిళలు మరియు తెదేపా శ్రేణులతో కలిసి రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఆదేశానుసారం "భవిష్యత్తు - గ్యారెంటీ" కార్యక్రమంలో భాగంగా టీడీపీ మేనిఫెస్టో కరపత్రాలను మాజీ శాసనసభ్యురాలు శ్రీమతి తంగిరాల సౌమ్య ఇంటింటికీ పంపిణీ చేశారు. అమె మాట్లాడుతూ.. ఈ నాలుగేళ్ల కాలంలో జగన్ రెడ్డి ప్రభుత్వం కరెంటు చార్జీలను ఎనిమిది సార్లు పెంచారు. వాటితోపాటు ఆర్టీసీ బస్సు చార్జీలు పెంచారు. ఏటా ఇంటి పన్నులు పెంచడంతోపాటు చెత్త పై కూడా పన్ను విధించిన చెత్త సీఎం జగన్‌మోహన్‌రెడ్డి అని ఆమె ఆగ్రహం వ్యక్తం చేశారు. వైసీపీ పాలనలో సామాన్యులు సంతోషంగా బతికే పరిస్థితి లేదని, దౌర్జన్య పాలన సాగిస్తున్న నేతలను ప్రశ్నిస్తే కేసులుపెట్టడం, భయపెట్టడం పరిపాటిగా మారిందని ఆమె అన్నారు. ప్రజలు వైసీపీకి బుద్ధి చెప్పడానికి సిద్ధంగా ఉన్నారు. తెలుగుదేశం అధికారంలోకి వస్తే అన్నివర్గాల సంక్షేమమే ధ్యేయంగా పాలన కొనసాగు తుందన్నారు. ఎన్నికల హామీలు నెరవేర్చకుండా జగన్ ప్రజలను, యువతను, రైతులను మోసం చేసాడని ఆమె వాపోయారు. ఇలాంటి సైకో పాలనకు చరమగీతం పాడే రోజులు అతి దగ్గరలోనే ఉన్నాయి. రాష్ట్ర సంపద పెంచాలన్న, పేదలకు న్యాయం చేయాలన్న చంద్రబాబుతోనే సాధ్యమన్నారు. రాష్ట్రంలో శాంతిభద్రతలు కరవ య్యాయాయి. ప్రభుత్వ అసమర్థత, సీఎం బాధ్యతారాహిత్యం వల్లే అరాచకాలు రాష్ట్రంలో పెరిగిపోయాయని ఆమె ఆగ్రహం వ్యక్తం చేశారు.

# మట్టి అక్రమ తరలింపు నిలిపివేయాలి

- టీడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బత్యాల డిమాండ్

**ఒంటిమిట్ట(చైతన్యరథం):** ఒంటిమిట్ట మండలంలోని గంగ పేరూరు వద్ద ఉన్న చిన్న చెరువులో గత కొన్ని రోజులుగా అక్రమంగా మట్టి తరలిస్తున్నారని మాజి ఎమ్మెల్సీ, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, రాజంపేట నియోజకవర్గ ఇంచార్జ్ బత్యాల చంగల్ రాయుడు అన్నారు. మంగళవారం నాడు ఒంటిమిట్ట మండల రెవెన్యూ కార్యాలయం వద్ద తెలుగుదేశం పార్టీ శ్రేణులతో కలసి వచ్చారు. కానీ తాసిల్దారు అందుబాటులో లేకపోవడంతో చరవానిలో ఆమెతో మాట్లాడి అలాగే ఉన్నత అధికారులతో మాట్లాడి డిటి అయూబ్ ఖాన్‌కు బత్యాల వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా మీడియా మిత్రులతో ఆయన మాట్లాడుతూ.. గత కొన్ని రోజులుగా గంగపేరూరు వద్ద ఉన్న చిన్న చెరువులో మట్టి తోలుకునేందుకు ప్రభుత్వం ఒక జెసిబి 6 ట్రాక్టర్లకు పర్మిషన్ ఇస్తే రెండు జెసిబి లు 30 ట్రాక్టర్లు పెట్టి యదేచ్ఛగా బట్టీలకు అక్రమ రవాణా చేస్తున్నారన్నారు. పంట పొలాలకు పర్మిషన్ తీసుకుని ఇటుక బట్టీలకు అమ్ముకోవడం ఏమి న్యాయమని ప్రశ్నించారు. ఒక ట్రాక్టర్ మట్టి 1600 రూపాయలు వరకు అమ్ముకుంటూ అక్రమార్కులు సొమ్ము చేసుకుంటున్నారని మరి ఇదంతా తెలిసినా కానీ రెవిన్యూ యంత్రాంగం, ఇరిగేషన్ యంత్రాంగం, జిల్లా యంత్రాంగం గాని చర్యలు తీసుకోకపోవడం దుర్మార్గమన్నారు. పంట పొలాలకు మట్టి అవసరమైన రైతులు అప్లికేషన్ పెట్టుకుంటే తిరస్కరించడం., వైసిపి నేతలకు అవసరమైతే పర్మిషన్ ఇవ్వడం మంచి పద్ధతి కాదని హెచ్చరించారు. ఇప్పటికైనా రెవెన్యూ యంత్రాంగం మేలుకొని పరిమితికి మించి అక్రమంగా మట్టి తరలిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని చర్యలు తీసుకొని ఎడల తాము ప్రతిఘటిస్తామని అయన అన్నారు. ఈ కార్యక్రమం లో ఒంటిమిట్ట మండల తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



జాతీయం

చైతన్యరథం

# ఫర్జీ ప్రేరణతో నకిలీ రూ.2,000 నోట్ల ముద్రణ

న్యూఢిల్లీ: షాహిద్ కపూర్ నటించిన 'ఫర్జీ' వెబ్ సిరీస్ స్ఫూర్తితో 2,000 రూపాయల నోట్లను ముద్రిస్తున్న ముఠా గుట్టును పోలీసులు రట్టు చేశారు. 2,000 రూపాయల నోట్లను రిజర్వ్ బ్యాంకు ఉపసంహరించుకున్న తరువాత ఉత్తరప్రదేశ్‌కు చెందిన అంతర్రాష్ట్ర ముఠా నకిలీ నోట్లను ముద్రించి తక్కువ విలువతో మార్పిడి చేయడం ప్రారంభించింది. పంజాబ్, ఢిల్లీలో కూడా నకిలీ నోట్లు చెలామణి అవుతున్నాయనే ఆరోపణలపై విస్తృత దర్యాప్తు తర్వాత, ఒక స్వర్ణకారుడు, అతని సహచరుడిని పోలీసులు అరెస్టు చేయడంతో ముఠా గుట్టు రట్టయింది. వీరిద్దరి నుంచి రూ.5.5 లక్షల ముఖ విలువ కలిగిన అత్యంత నాణ్యతతో కూడిన(హైక్వాలిటీ ఫేక్ ఇండియన్ కరెన్సీ) నోట్లను స్వాధీనం చేసుకున్నామని, అలాగే ఆపరేషన్‌లో ఉపయోగించిన నాణ్యమైన కాగితం,ప్రత్యేక ఇంక్, ఇతర సామగ్రిని స్వాధీనం చేసుకున్నట్లు పోలీసులు తెలిపారు. ఢిల్లీ, చుట్టుపక్కల రాష్ట్రాల్లో ఆకస్మికంగా నకిలీ కరెన్సీ చెలామణి పెరిగిపోవటాన్ని గమనించిన తరువాత, ఢిల్లీ పోలీసుల ప్రత్యేక విభాగం ఈ సిండికేట్‌లో ప్రమేయం ఉన్నట్లు అనుమానిస్తున్న సభ్యులపై నిఘా పెట్టింది. ఉత్తరప్రదేశలోని షామ్లీ జిల్లాలోని కైరానా కేంద్రంగా ఒక ముఠా ముద్రణ,అక్రమరవాణాకు పాల్పడినట్లు గుర్తించింది. ముఠాలోని సభ్యుడు ఢిల్లీకి వెళుతున్నారనే సమాచారంతో పోలీసులు ఈనెల 21న ఉచ్చు బిగించి, కైరానానివాసి తజీమ్‌ను రూ.2.5 లక్షల ముఖ విలువ కలిగిన నకిలీ 2,000 రూపాయల నోట్లతో అరెస్టు చేశారు. అతని విచారణలో,తజీమ్ తన పొరుగున ఉండే బంగారునగలు తయారు చేసే ఇర్షాద్, అతడి దుకాణంలో నకిలీ నోట్లను ముద్రించటమే కాకుండా వాటి మార్పిడిలో పాల్గొనాలంటూ తనను కూడా ఒప్పించాడని వెల్లడించాడు.

కైరానాలో ఇర్షాద్‌ను అదుపులోకి తీసుకున్న పోలీసుబృందం అతని ఇంటి నుంచి రూ.3లక్షల నకిలీ2,000రూపాయల నోట్లను స్వాధీనం చేసుకుంది. అతని దుకాణంలో నకిలీ కరెన్సీ నోట్లను తయారు చేసేందుకు ఉపయోగించిన పేపర్ షీట్లు, 'సెక్యూరిటీ థ్రెడ్'కు ఉపయోగించే గ్రీన్ ఫాయిల్ షీట్, 2000 నంబర్ ముద్రించడానికి ఉపయోగించిన ఫ్రేమ్‌లు స్వాధీనం చేసుకున్నారు. సీనియర్ పోలీసు అధికారి మాట్లాడుతూ, ఒక చిన్నపాటి స్వర్ణకారుడైన ఇర్షాద్, కరోనా మహమ్మారి సమయంలో భారీ నష్టాన్ని చవిచూశాడు. చట్టపరమైన మార్గాలద్వారా నష్టాన్ని పూడ్చడంలో విఫలమైన తరువాత,నకిలీ నోట్లకు కైరానా కేంద్రంగా ఉన్నందున వాటిని ముద్రించడం ద్వారా సులభంగా డబ్బు సంపాదించ వచ్చని భావించాడు. ఇటీవలవచ్చిన వెబ్-సిరీస్ 'ఫర్జీ' ద్వారా ప్రేరణ పొంది ఈ రంగంలోకి దిగాడు. ఈ ఏడాది మేలో రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా 2000నోటు ఉపసంహరణను ప్రకటించిన తర్వాత ఇర్షాద్ నకిలీ 2,000 రూపాయల నోట్లను ముద్రించడం ప్రారంభించాడు. తజీమ్ 1998 నుంచి ఫ్యాబ్రిక్ డైయింగ్‌లో పని చేసేవాడని, నకిలీ కరెన్సీని ప్రింట్ చేయడంలో, స్మగ్లింగ్ చేయడంలో వివిధ రాష్ట్రాల్లో తనకున్న పరిజ్ఞానాన్ని, పరిచయాలను ఉపయోగించాడని అధికారితెలిపారు.అనేక వెబ్‌సైట్‌లలో వెతికిన తర్వాత ఇద్దరూ ప్రత్యేక ఇంక్‌ను ఆన్‌లైన్‌లో సేకరించారన్నారు.

# ఏ దేశం రెండు చట్టాలపై నడవదు

**- మధ్యప్రదేశ్‌లో ప్రధాని మోదీ**



న్యూఢిల్లీ: ఏ దేశం రెండు చట్టాలపై నడవదని ప్రధాని నరేంద్రమోదీ అన్నారు. త్వరలో ఎన్నికలు జరగనున్న మధ్య ప్రదేశ్‌లో పార్టీ కార్యకర్తలను ఉద్దేంచి మంగళవారం ప్రధాని మోదీ మాట్లాడుతూ, 'ట్రిపుల్ తలాక్'ఇస్లాం నుండి విడదీయరానిదైతే, అనేక ముస్లిం దేశాలలో ఎందుకు పాటించడం లేదని ప్రశ్నించారు. ఈజిప్ట్, ఇండోనేషియా, ఖతార్, జో ర్డాన్, సిరియా, బంగ్లాదేశ్, పాకిస్తాన్ వంటి మెజారిటీ దేశాలను ఈ సందర్భంగా ప్రస్తావించారు. బిజెపి ఎన్నికల మేనిఫెస్టోలో భాగమైన ఉమ్మడి పౌరస్మృతిపై మాట్లాడుతూ ఒక కుటుంబంలోని వేర్వేరు సభ్యులకు వేర్వేరు నిబంధనలను కలిగి ఉండటం సరి కాదన్నారు. ఒకదేశం రెండు చట్టాలపై నడవదన్నారు. 90శాతం సున్నీ ముస్లింలు ఉన్న ఈజిప్ట 80నుంచి 90ఏళ్ల క్రితమేట్రిపుల్ తలాక్‌ను రద్దుచేసిందని ఆయన గుర్తు చేశారు.ట్రిపుల్ తలాక్‌కోసం వాదించేవారు,ఓటు బ్యాంకు కోసం పనిచేస్తున్న వారు ముస్లిం మహిళలకు తీవ్ర అన్యాయం చేస్తున్నారని ప్రధాని అన్నారు. ట్రిపుల్ తలాక్ కేవలం మహిళలకు సంబంధించినది కాదని,మొత్తం కుటుంబాలను కూడానాశనం చేస్తుందన్నారు. ఎంతో ఆశతో పెళ్లి చేసుకున్న మహిళను ట్రిపుల్‌తలాక్ చెప్పి వెనక్కి పంపడంతో తల్లి దండ్రులు,సోదరులు ఆందోళన కు గురవుతారన్నారు.కొందరు ముస్లిం మహిళలను అణచివేయడానికి వారిపై ట్రిపుల్ తలాక్ ఉచ్చును వేలాడదీయాలనుకుంటున్నారని మోదీ అన్నారు. అందుకే ముస్లిం సోదరీమణులు తాను ఎక్కడికి వెళ్లినా అండగా నిలుస్తున్నారన్నారు. యూనిఫాం సివిల్‌కోడ్‌ని వ్యతిరేకించే వారిపై ప్రధాని విరుచుకుపడ్డారు. వారు తమప్రయోజనాల కోసం కొంత మందిని రెచ్చగొడుతున్నారన్నారు. ఏ రాజకీయపార్టీలు తమస్వలాభం కోసంరెచ్చగొట్టి నాశనంచేస్తున్నాయో భారతీయ ముస్లింలు అర్థం చేసుకోవాలని ఆయన అన్నారు. మన రాజ్యాంగం కూడా పౌరులందరికీ సమానహక్కుల గురించి మాట్లాడుతుందన్నారు. యూనిఫాం సివిల్ కోడ్‌ని అమలు చేయాలని సుప్రీంకోర్టు కూడా కోరిందని ఆయన తెలిపారు.

# అక్టోబర్ 15న భారత్-పాకిస్థాన్ సమరం

**వన్‌డే ప్రపంచ కప్ షెడ్యూల్ విడుదల**



అక్టోబర్ 5వ తేదీన ప్రారంభంకానున్న వన్‌డే ప్రపంచకప్ టోర్నమెంట్‌లో 15వ తేదీన చిరకాల ప్రత్యర్థులు భారత్, పాకిస్థాన్ అహ్మదాబాద్‌లోని నరేంద్రమోడీ స్టేడియంలో తలపడనున్నాయి. 2023 వన్‌డే ప్రపంచ కప్‌కు భారత్ ఆతిథ్యం ఇస్తున్న విషయం తెలిసిందే. వన్‌డే ప్రపంచకప్ షెడ్యూల్‌ను మంగళవారం విడుదల చేశారు. 2011 తర్వాత తిరిగి 2023లో భారత్‌లో వన్‌డే ప్రపంచ కప్ నిర్వహిస్తున్నారు. వన్‌డే ప్రపంచ కప్‌లో భారతదేశం రెండుసార్లు ఛాంపియన్‌గా ఉంది. దక్షిణాఫ్రికాలో జరిగిన 2003 వన్‌డే ప్రపంచ కప్‌లో ఫైనల్‌కు చేరుకుంది, అక్కడ ఆస్ట్రేలియా చేతిలో ఓడిపోయింది. భారత్ నాలుగుసార్లు సెమీ ఫైనలిస్ట్‌గా నిలిచింది. చివరి రెండు టోర్నమెంట్లలో 2015, 2019ల్లో ఆస్ట్రేలియా, ఇంగ్లాండ్ చేతుల్లో పరాజయం పాలయింది. ఈసారి స్వదేశంలో జరిగే ప్రపంచకప్‌లో ఐసిసి ఈవెంట్లలో ట్రోఫీ కరువును ముగించాలని భారత్ లక్ష్యంగా పెట్టుకుంది. 2013లో ధోనీ నాయకత్వంలో ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీని గెలుచుకున్నప్పటి తరువాత ఇప్పటివరకు భారత్‌కు ఐసీసీ ట్రోఫీ దక్కలేదు.తాజాగా ఈనెల ప్రారంభంలో ఆస్ట్రేలియాతోజరిగిన ప్రపంచ టెస్ట్ ఛాంపియన్‌షిప్ ఫైనల్‌లోనూ భారత్‌కు ఓటమి తప్పలేదు. చివరిసారి భారత్‌లో 2011లో జరిగిన వన్‌డే ప్రపంచకప్‌లో, ఎంఎస్ ధోనీ నాయకత్వంలోని భారత్ జట్టు కప్‌గెలుచుకోవటంతో సొంతగడ్డపై టైటిల్‌ను గెలుచుకున్న మొదటి ఆతిథ్యదేశంగా నిలిచింది. ఈఏడాది రోహిత్‌శర్మ ఆఫీట్‌ను పునరావృతం చేయాలని అభిమానులు కోరుకుంటున్నారు. భారతదేశం, చిరకాల ప్రత్యర్థి పాకిస్థాన్‌ల మధ్య జరిగే మ్యాచ్‌పై అందరి దృష్టిఉంది. 1992 ప్రపంచకప్‌తో ప్రారంభించి రెండు జట్లూ ఏడుసార్లు ప్రపంచకప్‌లో ఆడాయి.ఆతర్వాత వారు1996,1999, 2003,2011,2015 మరియు 2019లో ఒకరినొకరు ఎదుర్కొన్నారు. వన్డే ప్రపంచకప్ వేదికగా ఇప్పటివరకు ఇరుజట్ల మధ్యజరిగిన అన్ని మ్యాచ్‌ల్లోనూ భారత్ విజయం సాధించింది. చివరిసారిగా 2019ప్రపంచకప్‌లో మాంచెస్టర్‌లో కోహ్లీ నేతృత్వంలోని జట్టు 89 పరుగుల తేడాతో గెలిచింది. అక్టోబర్ 15న నరేంద్ర మోదీ స్టేడియంలో జరిగే ఈఏడాది ఇరుజట్లు తిరిగి పోటీపడనున్నాయి. అక్టోబరు 8న చెన్నైలో ఆస్ట్రేలియాతో జరిగే మ్యాచ్‌తో భారత్‌వన్‌డే వరల్డ్‌కప్ పోటీలు ప్రారంభం కానున్నాయి. అక్టోబరు 11న ఢిల్లీలో జరిగే రెండోమ్యాచ్‌లో అఫ్ఘనిస్థాన్‌తో తలపడనుంది. దీని తర్వాత పాకిస్థాన్‌తో మ్యాచ్, ఆతర్వాత అక్టోబరు 19న పూణేలో బంగ్లాదేశ్‌తో తలపడనుంది. అక్టోబరు 22న న్యూజిలాండ్‌తోపోటీకి భారత్‌ధర్మశాలకు వెళుతుంది.ఆ తర్వాత అక్టోబర్ 29నలక్నోలో ఇంగ్లాండ్‌తో తలపడుతుంది.

**ప్రతికూల వాతావరణంతో మమతా బెనర్జీ**

## హెలికాప్టర్ అత్యవసరంగా ల్యాండింగ్

సిలిగురి, పశ్చిమబెంగాల్: ప్రతికూల వాతావ రణం కారణంగా పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ హెలికాప్టర్ మంగళవారం మధ్యాహ్నం సిలిగురి సమీపంలోని సెవోక్ ఎయిర్ బేస్‌లో అత్యవసరంగా ల్యాండ్ అయినట్లు అధికారులు తెలిపారు. మమతా బెనర్జీ జల్‌పైగురిలో పంచాయతీ ఎన్నికల ర్యాలీలో ప్రసంగించి బాగ్‌డోగ్రా విమానాశ్రయానికి వెళుతుండగా, బైకుంతపూర్ అడవుల్లో ఎగురుతున్న ఆమె హెలికాప్టర్ ప్రతికూల వాతావర ణంలో చిక్కుకుందని వారు తెలిపారు. అక్కడ భారీ వర్షంపడుతోంది, దీంతో పైలట్ అత్యవసర ల్యాండింగ్ చేయాలని నిర్ణయించు కున్నాడని ఒక అధికారి చెప్పారు. ఘటన అనంతరం మమతా బెనర్జీ రోడ్డు మార్గంలో బాగ్‌డోగ్రా విమానాశ్రయానికి చేరుకుని తిరిగి కోల్‌కతాకు వెళ్లారు. జులై 8న పోలింగ్ జరగనున్న పంచాయతీ ఎన్నికల ప్రచారానికి ముఖ్యమంత్రి ఉత్తర పశ్చిమ బెంగాల్‌లోని కొన్ని ప్రాంతాల్లో పర్యటిస్తున్నారు.

## ప్రజల మద్దతుతోనే మణిపూర్‌లో శాంతి: సైన్యం

న్యూఢిల్లీ: హింసతో అతలాకుతలమైన మణిపూర్‌లో శాంతి,సాధారణ స్థితిని నెలకొల్పేందుకు చేస్తున్న ప్రయత్నాలకు మద్దతు ఇవ్వాలని భారత సైన్యం ప్రజలను కోరింది. ఈశాన్య రాష్ట్రంలో మహిళా కార్యకర్తలు ఉద్దేశపూర్వకంగా తమను అడ్డుకుంటున్నారని,భద్రతా దళాల కార్యకలాపాలలో జోక్యం చేసుకుంటున్నారని ఆర్మీ తెలిపింది. మణిపూర్‌లోని ఇతం గ్రామంలో 1,200 మంది మహిళల నేతృత్వంలోని గుంపు సైనిక శిబిరాన్ని చుట్టుముట్టడంతో అమాయక పౌరుల ప్రాణాలను కాపాడేందుకు 12మంది మిలిటెంట్‌లను విడిచిపెట్టిన సంఘటనపై ఆర్మీ ప్రతినిధులు స్పందించారు. మణిపూర్‌లోని మహిళా కార్యకర్తలుఉద్దేశపూర్వకంగా సైనికులను అడ్డుకుంటున్నారు. భద్రతా దళాల కార్యకలాపాలలో జోక్యం చేసుకుంటున్నారు.అమాయక పౌరుల ప్రాణాలను,ఆస్తులను రక్షించడానికి క్లిష్ట పరిస్థితుల్లో భద్రతా దళాలు సమయానుకూలంగా స్పందించాల్సివస్తోంది. ఇటువంటి అనవసరమైన జోక్యం హానికరం. మాకు మద్దతు ఇవ్వాలని జనాభాలోని అన్నివర్గాలకు విజ్ఞప్తి చేస్తున్నామని ఆర్మీ ప్రతినిధులు పేర్కొన్నారు. ఇతం గ్రామంలో భారత సైన్యం మానవీయముఖాన్ని చూపించే "పరిపక్వ నిర్ణయం"తీసుకున్నందుకు ఇతం గ్రామంలో 12 మంది మిలిటెంట్‌లను విడిచిపెట్టిన ఘటనలో భారత్ సైన్యం మానవతా దృక్పథంలో వ్యవహరించిందని ఉన్నతాధికారులు ప్రశంసించారు. మహిళల నేతృత్వంలోని పెద్ద ఆగ్రహానికి గురైన గుంపుపై శక్తిని ఉపయోగించడం సముచితం కాదనే విషయాన్ని దృష్టిలో ఉంచుకుని, అటువంటి చర్య కారణంగా అపార ప్రాణనష్టం జరిగే అవకాశం ఉందనే ఉద్దేశంతోనే 12మంది మిలిటెంట్‌లను విడిచిపెట్టారని ఉన్నతాధికారులు స్పష్టం చేశారు.

చైతన్యరథం

# రష్యాకు కిరాయి సైనికుల అవసరం లేదు

మాస్కో: ఉక్రెయిన్‌తో యుద్ధంలో రష్యాకు ఎలాంటి కిరాయి సైనికుల అవసరం లేదని రష్యన్ చట్టసభ సానియర్ సభ్యుడొకరు అభిప్రాయపడ్డారు. ప్రచారానికి సంబంధించి అనేక చర్చల్లో పాల్గొన్న ఒక సీనియర్ రష్యన్ చట్టసభ సభ్యుడు, దేశ భద్రతకు ఎటువంటి కిరాయి సమూహాలు అవసరం లేదని నిర్ధారించడానికి 10 లక్షల మంది సొంత సైన్యం, 60 లక్షల మంది సుశిక్షుతులైన కాంట్రాక్ట్ సైన్యం ఉన్న రష్యాకు ఎటువంటి కిరాయి సమూహాలు అవసరం లేదని అనేక చర్చల్లో పాల్గొన్న చట్టసభ సభ్యుడు లియోనిడ్ స్లట్స్కీ స్పష్టం చేశారు. ఉక్రెయిన్‌లో రష్యా తరపున యుద్ధం చేసిన ప్రైవేటు సైన్యం వాగ్నర్ దళాలను యంత్రించిన యెవ్జెనీ ప్రిగోజిన్ నాలుగు రోజుల క్రితం చేసిన విఫల తిరుగుబాటుతో రష్యాను కదిలించింది. 16 నెలల కిందట యుద్ధం ప్రారంభంలో ఉక్రెయిన్‌తో శాంతి చర్చలలో పాల్గొన్న చట్టసభ సభ్యుడు లియోనిడ్ స్లట్స్కీ దీనిపై మాట్లాడుతూ ప్రస్తుత నిర్బంధ సైన్యంతో పోలిస్తే



రష్యాకు70 లక్షల సైనిక, పౌర సిబ్బందితో కూడిన కాంట్రాక్ట్ సైన్యం ఉందన్నారు. "దేశానికి ఎటువంటి ప్రైవేట్ మిలిటరీ కంపెనీలు అవసరం లేదని లిబరల్ డెమోక్రటిక్ పార్టీ అధినేత స్లట్స్కీ టెలిగ్రామ్ మెసేజింగ్ యాప్‌లో తెలిపారు. "సాధారణ సైన్యంలో సమస్యలు ఉన్నప్పటికీ, కానీ ప్రైవేట్ మిలిటరీ కంపెనీలు వాటిని పరిష్కరించలేవన్నారు. ప్రత్యామ్నాయం కాబోవన్నారు. ఇలా ఉంటే ప్రిగోజిన్ తిరుగుబాటు తరువాత రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ కొంచెం తగ్గినట్టే కనిపించారు. వాగ్నర్ యోధులు రష్యా సైన్యంతో పోరాటం కొనసాగించవచ్చు, ఇంటికి వెళ్లవచ్చు, లేదా బెలారస్ వెళ్లవచ్చునని ప్రత్యామ్నాయ అవకాశాలు ఇచ్చారు. ఫిబ్రవరి 2022లో ఉక్రెయిన్‌కు దళాలను పంపినప్పుడు, పుతిన్ కొద్ది రోజుల్లోనే ఆ దేశ రాజధాని కీవ్‌ను స్వాధీనం చేసుకుంటామని భావించారు. అయితే యుద్ధం ఇంకా ముగియలేదు, రష్యన్ సైన్యం యొక్క అనేక బలహీనతలతో పాటు యుద్ధాన్ని ఎలా నడిపించాలనే దానిపై అంతర్గత వివాదాలు తెరపైకి వచ్చాయి. 2022 చివరిలో, 11 లక్షల పైమిలియన్ల నుండి 695,000 కాంట్రాక్ట్ సైనికులతో సహా 1.5 మిలియన్ల పోరాట సిబ్బందికి మద్దతు ఇచ్చాడు. 70 లక్షల మంది కాంట్రాక్ట్ సైన్యాన్ని సృష్టించడానికి భారీ బడ్జెట్ అవసరం. యుద్ధం, తదుపరి పాశ్చాత్య ఆంక్షల కారణంగా కుదేలైన రష్యా ఆర్థిక వ్యవస్థ గత సంవత్సరం 2.2 శాతానికి పతనమయింది. ఈ సంవత్సరం స్వల్పంగా మాత్రమే పుంజుకోవచ్చని అంచనా.



## పెనుగాలులతో ఓడపై ప్రయాణికుల విలవిల

ఫ్లోరిడా: ఫ్లోరిడా పోర్ట్ నుండి రాయల్ కరేబియన్ క్రూయిజ్ షిప్ బయలుదేరటానికి సిద్ధంగా ఉన్న సమయంలో విచిత్రమైన తుఫాను ప్రయాణికులను బెంబేలెత్తించింది. ఒక్కసారిగా పెనుగాలులు హెూరెత్తించటంతో షిప్ డెక్‌పై ప్రయాణికులు కంగారుతో పరుగులు తీశారు. డెక్‌పై ఫర్నిచర్ ఎగిరిపోయింది. ప్రయాణీకులు డెక్‌పై కిందపడి పాకుతూ వెళ్లడం కనిపించింది. కుర్చీలు పైకి ఎగురుతున్నట్లు, ప్రయాణీకులు ఆశ్రయం కోసం పరిగెత్తడం, నిలవడలేక రైలింగ్‌ను పట్టుకోవడం కనిపించింది. అతిథులు, సిబ్బందికి ఎటువంటి గాయాలు కాలేదని క్రూయిజ్ షిప్ నిర్వాహకులు తెలిపారు.

## వాగ్నర్ గ్రూపుపై కేసుల ఉపసంహరణ

మాస్కో: దేశ సైనిక నాయకత్వాన్ని కూల్చివేసేందుకు సాయుధ తిరుగుబాటుకు పాల్పడ్డారని ఆరోపించిన వాగ్నర్ కిరాయి సైన్యంపై కేసును ఉపసంహరించుకుంటున్నట్లు రష్యాకు చెందిన ఎఫ్ఎస్‌బి భద్రతా విభాగం మంగళవారం ప్రకటించింది. "ప్రైవేట్ మిలిటరీ కంపెనీ వాగ్నర్ సాయుధ తిరుగుబాటుపై ప్రారంభించిన క్రిమినల్ కేసు మూసివేశామని ఒక ప్రకటనలో తెలిపింది. తిరుగుబాటు ఉపసంహరణను, దర్యాప్తుకు సంబంధించిన ఇతర పరిస్థితులను పరిగణనలోకి తీసుకుని, క్రిమినల్ కేసును రద్దు చేయడానికి తీర్మానించారు. గత వారాంతంలో వాగ్నేర్ గ్రూపు చీఫ్ యెవ్జెనీ ప్రిగోజిన్ "పౌర సంఘర్షణ" ప్రారంభించడానికి ప్రయత్నించాడని ఆరోపించి, అతనిని అదుపులోకి తీసుకోవాలని ఎఫ్ఎస్‌బి భద్రతా విభాగం ఆదేశించింది. తరువాత ఈ చర్యలు వెనక్కి తీసుకుంది.

## తాలిబాన్‌ల హయాంలో ప్రార్థనా స్థలాలపై పెరిగిన దాడులు

ఇస్లామాబాద్: తాలిబాన్‌లు 2021లో ఆఫ్ఘనిస్తాన్‌ను తమ ఆధీనంలోకి తీసుకున్నప్పటి నుంచి ఆ దేశంలో జరిగిన పేలుళ్లలో 1,000 మందికి పైగా పౌరులు మరణించారు. దాదాపు 2,700 మంది గాయపడ్డారని మంగళవారం ఐక్యరాజ్య సమితి (యుఎన్) నివేదిక వెల్లడించింది. ఆఫ్ఘనిస్తాన్‌లోని యుఎన్ సహాయ మిషన్ తాజా నివేదిక ప్రకారం, గత రెండేళ్లలో జరిగిన హింసలో 3,774 పౌర మరణాలు నమోదయ్యాయి. వీరిలో 1,095 మంది పేలుళ్లలోనే ప్రాణాలు కోల్పోయారు. ఈ పౌరుల మరణాలలో మూడింట మూడు వంతులు ప్రార్థనా స్థలాలు, పాఠశాలలు, మార్కెట్‌లతో సహా జనావాస ప్రాంతాలలో విచక్షణారహిత దాడుల వల్ల సంభవించాయి. తాలిబాన్లు స్వాధీనం చేసుకున్నప్పటి నుండి మొత్తం పౌరుల మరణాలు తగ్గాయి, అయితే దేశంలో



ప్రార్థనా స్థలాలపై, మైనారిటీ హజారా కమ్యూనిటీకి వ్యతిరేకంగా దాడులు పెరిగాయని నివేదిక పేర్కొంది. తాలిబాన్‌లు స్వాధీనం చేసుకోవడానికి ముందు మూడు సంవత్సరాల కాలంతో పోలిస్తే ప్రార్థనా స్థలాలపై దాడులలో సాధారణ పౌరుల మరణాలు మాత్రం గణనీయంగా పెరిగాయి.

## అమెరికాలో 20 ఏళ్ల తరువాత మలేరియా కేసులు



వాషింగ్‌టన్: గత రెండు నెలల్లో అమెరికాలో దోమల ద్వారా సంక్రమించే మలేరియా కేసులు ఐదు బయటపడ్డాయి. దీంతో అమెరికా ఆరోగ్య అధికారులు ఆందోళనకు గురవుతున్నారు. సెంటర్స్ ఫర్ డిసీజ్ కంట్రోల్ అండ్ ప్రివెన్షన్ ప్రకారం, నాలుగు కేసులు ఫ్లోరిడాలో బయటపడగా ఐదవది టెక్సాస్‌లో నమోదయింది. రోగులు ఇటీవల కాలంలో విదేశీ ప్రయణాలు చేయకపోవటంతో ఈ వ్యాధి స్థానికంగా సంక్రమించినట్లు భావిస్తున్నారు. చికిత్స పొందిన తర్వాత రోగులు మెరుగవుతున్నట్లు చెప్పినప్పటికీ, గత 20 సంవత్సరాలలో అమెరికాలో స్థానికంగా మలేరియా కేసులు బయటపడటం ఇదే తొలిసారి కావటంటతో అమెరికా ఆరోగ్య అధికారులు అందోళనకు గురవుతున్నారు. అమెరికాలో చివరిసారిగా మలేరియా కేసులు 2003లో నమోదయ్యాయి. దేశంలోని కొన్ని ప్రాంతాలలో అనాఫిలిస్ దోమలు కనిపించినప్పటికీ, మలేరియా కేసులు చాలా అరుదు. యుఎస్‌లో మలేరియా కేసులు అన్నీ దేశం వెలుపల ప్రయాణించిన వారితోనే సంక్రమించిన చరిత్ర ఉంది. అయితే, ఈసారి ఫ్లోరిడా, టెక్సాస్ కేసుల్లో రోగులు దేశం దాటి ప్రయాణించలేదు. అంటే అమెరికా భూభాగంలోనే ఈ వ్యాధి సంక్రమించిందనే విషయం అధికారలను కలవరపరుస్తోంది. ఒక ప్రాంతంలో స్థానికంగా వ్యాధి వ్యాప్తి చెందడం ఎల్లప్పుడూ ఆందోళన కలిగించే విషయమే అని దోమల వల్ల కలిగే వ్యాధులను పరిశోధించే ఫ్లోరిడా విశ్వవిద్యాలయంలో కీటక శాస్త్రవేత్త ఎస్టేల్ మార్టిన్ వోక్స్‌తో అన్నారు. టెక్సాస్, ఫ్లోరిడా రెండూ ప్రజలు అప్రమత్తంగా ఉండాలంటూ హెచ్చరికలను జారీ చేశాయి. దోమల నియంత్రణ చర్యలు ప్రారంభించారు.

# విశాఖని పధకం ప్రకారం విధ్వంసం చేస్తున్న జే-బ్యాచ్




భూకబ్జాలు,
రుషికొండ కొండకి
బోడి గుండు
తరువాత,

ఇప్పుడు
ఎర్రమట్టి దిబ్బలు
నాశనం

